

పెండింగ్ డీఏలతో కలిపి ఐఆర్ ప్రకటించాలి

నవతెలంగాణ-చేర్యాల

గతవారం అసెంబ్లీ సమావేశం, స్వతంత్ర దినోత్సవ వేడుకల్లో ఉద్యోగులకు త్వరలో పీఆర్సీ కమిటీ నియమిస్తామని సీఎం కేసీఆర్ ప్రకటించిన నేపథ్యంలో పెండింగ్‌లో ఉన్న మూడు డీఏలతో కలిపి ముందస్తుగా ఐఆర్‌ను వెంటనే ప్రకటించాలని యూటీఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు చిర్ర యాదగిరి డిమాండ్ చేశారు. చేర్యాల మండలంలో శుక్రవారం టీఎస్‌యూటీఎఫ్ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా వివిధ పాఠశాలలను సందర్శించి మాట్లాడారు. హైకోర్టులో పెండింగ్లో ఉన్న బదిలీలు, ప్రమోషన్ల కేసులను ఉపసంహరణకై ప్రభుత్వం చొరవ చూపాలని, 317 జీవో ద్వారా నష్టపోయి వివిధ జిల్లాలలో మిగిలిపోయిన ఉపాధ్యాయుల సొంత జిల్లాలకు కేటాయించాలన్నారు. సీపీఎస్ రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని కోరారు. ఉపాధ్యాయుల భర్తీ నోటిఫికేషన్ ఇచ్చేవరకు పాఠశాలలో ఖాళీగా ఉన్న పోస్టులలో విద్యా వాలంటర్లను నియమించి, ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికై కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి కొడిపల్లి ప్రశాంత్ కుమార్, మండల అధ్యక్షులు కె.రాజిరెడ్డి, బూరుగు సత్యనారాయణ, కాటం శ్రీనివాస్, మేర్గొజు మల్లేశం, గాజుల రామచందర్, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.





ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరికలు

నవతెలంగాణ-నారాయణఖేడ్‌రూరల్

నారాయణఖేడ్ మండలం పోతన్‌పల్లికి చెందిన 200 మంది కాంగ్రెస్ కార్యకర్తలు ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్ రెడ్డి సమక్షంలో శుక్రవారం బీఆర్ఎస్‌లో చేరారు. చేరిన వారిలో వార్డు మెంబర్ హనుమయ్య, రాజయ్య, సంజీవులు, కిష్టన్న, కే సంజీవులు, ప్రవీణ్, గొల్ల అంజయ్య, పెద్ద అంజయ్య, యేసయ్య యాదగిరి, ప్రేమానంద్, పూలమ్మ తదితరులు ఉన్నారు.



యూత్ కాంగ్రెస్ ఆర్టీఐ లీగల్ సెల్ జిల్లా చైర్మెన్‌గా నథనీల్

నవతెలంగాణ-జహీరాబాద్

యువజన కాంగ్రెస్ సంగారెడ్డి జిల్లా ఆర్టీఐ చైర్మెన్‌గా అలిగి నథనీల్ నియమితులయ్యారు. ఈ మేరకు యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు శివసేనారెడ్డి హైదరాబాద్‌లోని తన నివాసంలో గురు వారం నియామక పత్రాన్ని అందించారు. ఈ సందర్భం గా నథనీల్ మాట్లాడుతూ.. పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానని.. యువజన కాంగ్రెస్ ఇంత పెద్ద పదవిని నాకు కట్టబెట్టినందుకు ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున్ ఖర్గేకి, మాజీ అధ్యక్షులు రాహుల్ గాంధీకి, రాష్ట్ర అధ్యక్షులు శివసేన రెడ్డికి, ఏఐసీసీ జాయింట్ సెక్రెటరీ కృష్ణ అలివేలుకి, ఏఐసీసీ బివి. శ్రీనివాస్‌కి, సురభి త్రివేది, యువజన కాంగ్రెస్ తెలంగాణ ఇంచార్జికి, మాజీ మంత్రి గీతారెడ్డికి, జహీరాబాద్ మండల ఎంపీపీ గిరిదర్ రెడ్డి, తదితరులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



కార్యకర్త వివాహ వేడుకకు హాజరైన ఎమ్మెల్యే

నవతెలంగాణ-జహీరాబాద్

జహీరాబాద్ పట్టణంలోని గడి ప్రార్థన మంది రంలో శుక్రవారం జరిగిన బీఆర్ఎస్ కార్యకర్త వివాహానికి ఎమ్మెల్యే మాణికరావు హాజరై వధూవరులను ఆశీర్వదించారు. ఆయనతోపాటు ఆత్మ చైర్మెన్ పెంటారెడ్డి, టౌన్ ప్రెసిడెంట్ మోహిఉద్దీన్, మండల మాజీ అధ్యక్షుడు నారాయణ, సర్పంచ్ ఫోరమ్ సురేష్, ఇజ్రాయేల్ బాబీ, శివప్ప, లవన్, విల్సన్ తదితరులు ఉన్నారు.



ప్రభుత్వ హామీలు నెరవేర్చాలని రాస్తారోకో

నవతెలంగాణ-నారాయణఖేడ్‌రూరల్

బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలకిచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ బీజేపీ రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు స్థానికంగా రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ అధికార ప్రతినిధి సంగప్ప మాట్లాడుతూ.. బీసీబంధు, గృహలక్ష్మి పేరుతో ప్రజలను మరోమారు బీఆర్ఎస్ మోసం చేస్తున్నదన్నారు నారాయణఖేడ్‌లో డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఒక్కరికి కూడా ఇవ్వలేదన్నారు. ఈ నిరసనలో బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ కోటలే రజినీకాంత్, సీనియర్ నాయకులు మారుతీ రెడ్డి, నగేష్ యాదవ్,సుధాకర్, సతీష్, సాగుణా కర్, సాయిరాం, సాయందర్, పట్నం మాణిక్, శివ, సీనియర్ నాయకులు నాగ్రేషం,వెంకట్ రెడ్డి,రాజు తదితరులు పాల్గొన్నారు.



వేసిన 15 రోజులకే పగిలిన రోడ్డు..

నవతెలంగాణ-నారాయణఖేడ్‌రూరల్

నారాయణఖేడ్ మండలంలోని పంచగామ నుంచి తుమ్నూర్ గ్రామానికి వేసిన బీటీరోడ్డు 15 రోజులకే పగుళ్లు పట్టింది. పర్యవేక్షణా అధికారులే నిర్లక్ష్యంగా వ్యవహరించడంతోనే.. రోడ్లు నాణ్యతా లేమిగా వేస్తున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి.. రోడ్లను నాణ్యంగా వేయాలని స్థానికులు కోరుతున్నారు.



రామ మందిరంలో ఆధ్యాత్మిక కార్యక్రమాలు

నవతెలంగాణ-జిన్నారం

మండలంలోని మంగంపేట గ్రామంలో గల సీతారామచంద్రస్వామి దేవస్థానంలో శ్రావణమాసం సందర్భంగా ప్రత్యేకమైన ఆధ్యాత్మిక కార్యక్రమాలను భక్తులు నిర్వహించారు. ఈ సందర్భంగా భజన మండలి వారు నిర్వహించిన పలు కీర్తనలు భజనలు పలువురిని అలరించాయి. ఈ కార్యక్రమంలో దేవస్థానం కమిటీ చైర్మన్ గణేష్ ముదిరాజ్, ఉపాధ్యక్షులు మహేందర్ ప్రధాన కార్యదర్శి రామ్మూర్తి, రాములు, ఆర్ శ్రీనివాస్, శివకుమార్, బాలరాజ్,కత్తుల సుజాత, ఆంజనేయులు, రాజు, రాములు సత్యనారాయణ, రాజు, కృష్ణ, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

సర్వాయి పాపన్న జీవితం స్ఫూర్తిదాయకం





నవతెలంగాణ-పటాన్‌చెరు

బహుజన వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న జీవితం నేటి తరాలకు స్ఫూర్తిదాయకమని, ఆయన స్ఫూర్తిని కొనసాగించాలని పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 373 వ జయంతిని పురస్కరించుకొని గీత కార్మిక సంఘం పటాన్ చెరు మండల కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం పటాన్‌చెరు పట్టణంలో ఏర్పాటు చేసిన పాపన్న గౌడ్ జయంతి వేడుకల్లోఎమ్మెల్యే పాల్గొని.. సర్వాయి పాపన్న చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళ్లర్పించారు. అనంతరం ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ.. మొగల్ పాలకుల దౌర్జన్యాలకు నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా, మరాఠయోధుడు ఛత్రపతి శివాజీ సమకాలికుడిగా తెలుగ వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ తిరుగుబాటు చేశాడన్నారు. 33 కోటలను జయించి స్వతంత్ర రాజ్యాలను ఏర్పాటు చేసి గోల్కొండ కోటను 6 నెలలపాటు పాలించిన గొప్ప బహుజన వీరుడన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడిన తర్వాత సీఎం కేసీఆర్ ఆదేశాల మేరకు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి, వర్ధంతిలను అధికారికంగా నిర్వహించడంతో పాటు చారిత్రక ట్యాంక్ బండ్ పై వారి విగ్రహాన్ని ప్రభుత్వం తరఫున ఏర్పాటు చేయడానికి అనుమతి ఇచ్చారని తెలిపారు. కార్యక్రమంలో పటాన్‌చెరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ విజయకుమార్, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు అఫ్జల్, పృథ్వీరాజ్, వెంకటేష్, రాజు, ప్రమోద్ గౌడ్, జయ శ్రీ గౌడ్, శ్యామ్, గీత కార్మిక సంఘం మండల గౌరవ అధ్యక్షులు ధనరాజ్ గౌడ్, మండల అధ్యక్షుడు సత్యనారాయణ గౌడ్, వెంకటేష్ గౌడ్, రాజు గౌడ్, ప్రతాప్ కృష్ణ గౌడ్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

అమీన్‌పూర్ : తెలంగాణ బహుజన ఆత్మగౌరవానికి, ధీరత్వానికి సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ ప్రతీకగా నిలిచారని అమీన్‌పూర్ మున్సిపల్ వైస్‌చైర్మెన్ నందారం నర్సింహాగౌడ్ అన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని బీరంగూడలో శుక్రవారం సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ జయంతిని గౌడ సంఘం నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నందారం నర్సింహాగౌడ్ మాట్లాడుతూ..సబ్బండ వర్గాలకు రాజకీయ, సామాజిక సమానత్వం కోసం పాపన్న చేసిన కృషి చరిత్రలో నిలిచిపో తుందన్నారు. కార్యక్రమంలో గౌడ సంగం నాయకులు వీరేశం గౌడ్, సత్యనారాయణ గౌడ్, లింగంగౌడ్, రాములు గౌడ్, శ్రీనివాస్ గౌడ్, కృష్ణ గౌడ్, యాదగిరి గౌడ్, మురళి గౌడ్ యువ నాయకులు భరత్ గౌడ్, సందీప్ గౌడ్,రాకేష్ గౌడ్, సాయిగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

నేడు మెదక్‌లో 5కే రన్

- హాజరుకానున్న కలెక్టర్, సినీ హీరో, ఆర్టిస్టులు

నవతెలంగాణ-మెదక్

ఎన్నికల్లో 'నేను తప్పక ఓటు వేస్తాను' అనే నినాదంతో నేడు(శనివారం) మెదక్ జిల్లా కేంద్రంలో 5కే రన్ ఏర్పాటు చేస్తున్నారు. రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ఆదేశాల మేరకు జిల్లాలో 18 ఏండ్లు నిండిన ప్రతీ ఒక్కరిని ఓటరుగా నమోదు చేయించడంతో పాటు ఓటింగ్ శాతం పెంచడానికి నిర్వహిస్తున్న ఈ 5 కే రన్‌లో జిల్లా కలెక్టర్ రాజర్షి షాతో పాటు ప్రముఖ హీరో సంపూర్ణేష్ బాబు, ప్రముఖ టీవీ ఆర్టిస్టులు శ్రీధర్ రావు, వాసుదేవరావులు పాల్గొననున్నారు. ఉదయం 5:30 గంటలకు మెదక్ పట్టణంలోని వెల్కమ్ బోర్డు వద్ద ఉన్న చాకలి ఐలమ్మ విగ్రహం వద్ద నుంచి స్టేడియం ప్రాంగణం వరకు కొనసాగనుంది. యువ ఓటర్లు, వాకింగ్ అసోసియేట్ సభ్యులు, ప్రజలు ఈ 5 కే రన్ లో పాల్గొని విజయవంతం చేయాలని కలెక్టర్ కోరారు.

ధరణి భూ సమస్యలను వెంటనే పరిష్కరించాలి

- మునిదేవునిపల్లి అసైన్డ్ రైతులకు పట్టా పాసుపుస్తకాలివ్వాలి
- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి జయరాజు

నవతెలంగాణ-సంగారెడ్డి



ధరణి భూ సమస్యలను వెంటనే పరిష్కరించాలని, మునిదేవునిపల్లి అసైన్డ్ రైతులకు పట్టా పాసుపుస్తకాలివ్వాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు డిమాండ్ చేశారు. ఈ మేరకు సంగారెడ్డి కలెక్టర్ ఆఫీసులో డిఆర్ఓ నగేష్‌కి సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో శుక్రవారం వినతి పత్రం అందజేశారు. అనంతరం జయరాజు మాట్లాడుతూ.. రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్‌లో ఉన్న ధరణి భూ సమస్యలను వెంటనే పరిష్కరించాలన్నారు. ధరణి సమస్యల పరిష్కారానికి అసైన్డ్ రైతులు పదుల సార్లు కార్యాలయం చుట్టూ, మీ సేవల చుట్టూ తిరుగుతున్నారన్నారు. దీనికోసం రెండు, మూడు సార్లు దరఖాస్తులు కూడా పెట్టుకుంటున్నారన్నారు. దరఖాస్తు చేసినప్పుడల్లా రూ.1300 నుంచి 2000 వరకు ఖర్చు అవుతున్నదన్నారు. అయినప్పటికీ సమస్యలు పరిష్కారం కావట్లేదని, పాసుబుక్కులు రావడం లేదని రైతులు ఆవేదన చెందుతున్నారన్నారు. జిల్లాలో కొండాపూర్, జహీరాబాద్, కోహీర్ మండల అసైన్డ్ రైతులకు కొత్త పట్టా పాస్ బుక్‌లు ఇవ్వాలన్నారు. వక్ఫ్ భూములకు కూడా పాస్‌బుక్‌లు అందకపోవడంతో ఇబ్బందులు పడుతున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను పరిశీలించి ధరణి భూ సమస్యలను పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కె.రాజయ్య, జిల్లా కమిటీ సభ్యులు యం.నర్సింలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ కార్మికుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలి



నవతెలంగాణ-జహీరాబాద్

మున్సిపల్ కార్మికుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్.మైపాల్ డిమాండ్ చేశారు. మున్సిపల్‌లో ఉన్న కార్మికుల సమస్యల పరిష్కారం కోసం సీఐటీయూ ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయం ఎదుట శుక్రవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిపాల్ మాట్లాడుతూ.. ఎన్నికలకు ముందు అనేక హామీలు ఇచ్చిన రాష్ట్ర ప్రభుత్వం.. ఎన్నికల అనంతరం వాటిని మరిచిపోవడం సరికాదన్నారు. తెలంగాణలో కాంట్రాక్ట్ వ్యవస్థ ఉండదన్న సీఎం కేసీఆర్.. కాంట్రాక్టు వ్యవస్థలో ఉన్న మున్సిపల్ కార్మికులను ఎందుకు పర్మినెంట్ చేయడం లేదన్నారు. మున్సిపల్ కాంట్రాక్ట్ కార్మికులకు రావాల్సిన రూ.21 వేల వేతనాన్ని అమలు చేయాలన్నారు. జహీరాబాద్ వారాంతపు సెలవులు అమలు కావడం లేదని, ఈఎస్ఐ పిఎఫ్ సమస్యలు ఉన్నాయని, సబ్బులు నూనెలు ఇవ్వటం లేదని యూనిఫామ్ లేదని తదితర అనేక సమస్యలు ఉన్నాయని వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ సమస్యలు పరిష్కరించే వరకు రేపటి నుంచి రిలే దీక్షలు ప్రారంభిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు కామయ్య యశోదమ్మ చంటి శేఖర్ తుకారం విట్టల్ తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న ఏఎన్ఎంల నిరవధిక సమ్మె

- మద్దతు తెలిపిన సీపీఐ జిల్లా కార్యదర్శి మంద పవన్

నవతెలంగాణ-సిద్దిపేటఅర్బన్



సిద్దిపేటలో మూడ్రోజులగా కొనసాగుతున్న రెండో ఏఎన్ఎంల సమ్మెకు సీపీఐ సిద్దిపేట జిల్లా కార్యదర్శి మంద పవన్ శుక్రవారం మద్దతు తెలిపారు. అనంతరం మాట్లాడుతూ.. తమను రెగ్యులర్ చేయాలని గత మూడ్రోజులగా రెండో ఏఎన్ఎంలు సమ్మె చేస్తున్నా.. తెలంగాణ ప్రభుత్వం నుంచి కనీస స్పందించకపోవడం సరికాదన్నారు. కరోనా లాంటి భయంకర పరిస్థితుల్లోనూ ఏఎన్ఎంలు ప్రాణాలకు తెగించి సేవలందించారన్నారు. కాంట్రాక్టు పద్ధతి తెలంగాణలో ఉండదని.. కాంట్రాక్టు ఉద్యోగులందరిని పర్మినెంట్ చేస్తామని సీఎం కేసీఆర్ ప్రకటించారని.. కానీ ఆ దిశగా చర్యలు మాత్రం లేవన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి వారిని రెగ్యులర్ చేయాలన్నారు. లేని యెడల ఉద్యమం ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఏఐటీయూసీ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఆది రంగారెడ్డి, కిష్టపురం లక్ష్మణ్, సహాయ కార్యదర్శులు బెక్కంటి సంపత్, తవుసూపల్లి భిక్షపతి, ఏఎన్ఎంలు ఝాన్సీ, భాగ్య, చంద్రకళ, కృష్ణ వేణి, రజిత, మంజుల, రూప తదితరులు పాల్గొన్నారు.

అప్పుల బాధతో రైతు ఆత్మహత్య

నవతెలంగాణ-గజ్వేల్



(ఫైల్)

అప్పుల బాధ తాళలేక రైతు ఆత్మహత్య చేసుకున్న ఘటన సిద్దిపేట జిల్లా గజ్వేల్ మండలం జాలిగామ గ్రామంలో శుక్రవారం జరిగింది. మృతుని కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. జాలిగామ గ్రామానికి చెందిన చాకలి యాదగిరి (50)కి సుమారు రెండు ఎకరాల వ్యవసాయ భూమి ఉన్నది. ఆ భూమిలో మొక్కజొన్న, పత్తి పంటలు సాగు చేస్తూ వస్తున్నాడు. వాతావరణ ప్రతికూల పరిస్థితుల వల్ల పంట దిగుబడి ఆశించిన స్థాయిలో రాకపోవడంతో తెచ్చిన అప్పులు ఎక్కువయ్యాయి. ఇటీవల కొంత భూమిని తాకట్టు పెట్టి కొంత వరకు చెల్లించినా.. ఇంకా మూడు లక్షల వరకు అప్పులు అలాగే ఉండడం.. వడ్డీతో అది భారంగా మారింది. భార్యాభర్తలిద్దరూ కలిసి పనులు చేసినా.. అప్పు తీరట్లేదు. దీనికి తోడు ఇటీవల కూతురు పెళ్లి కూడా చేశారు. ఎంత కష్టం చేసినా.. అప్పు తీరకపోవడం.. వడ్డీతో రోజురోజుకు ఆ అప్పు పెరుగుతుండడంతో యాదగిరి తీవ్ర మనస్తాపానికి గురయ్యాడు. ఈ క్రమంలో శుక్రవారం తెల్లవారుజామున ఇంట్లోనే ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. మృతునికి భార్య అమృత, కూతురు, కొడుకు ఉన్నారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

ర్యాగింగ్ జోలికెళ్లొద్దు

- అతిక్రమిస్తే తీవ్ర పర్యవసానాలు
- గీతమ్‌లో అవగాహనా వారోత్సవం

నవతెలంగాణ-పటాన్‌చెరు



ర్యాగింగ్‌కు విద్యార్థులు దూరంగా ఉండాలని, ఒకవేళ ఎవరైనా దీనిని అతిక్రమిస్తే తీవ్ర పర్యవసానాలను ఎదుర్కోవలసి వస్తుందని గీతం ఉన్నతాధికారులు స్పష్టీకరించారు. యూజీసీ మార్గదర్శకాల మేరకు గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం,హైదరాబాద్‌లో ఈనెల 12 నుంచి 18వ తేదీ వరకు యాంటీ-ర్యాగింగ్ పై అవగాహనా కార్యక్రమాలను నిర్వహించారు. అందులో భాగంగా, యాంటీ ర్యాగింగ్ స్క్వాడ్ విద్యార్థులు, ఎన్‌ఎసీసీ క్యాడెట్లు, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, వివిధ విద్యార్థి క్లబ్బుల సభ్యులు ఓపెన్ మైక్, వీధి నాటకం, ఫ్లాషాబ్, నినాదాలు, ఇతర సృజనాత్మక కార్యక్రమాలను నిర్వహించారు. ర్యాగింగ్‌కు పాల్పడం వల్ల జరిగే పరిణామాలు, పర్యవసానాలపై తోటి విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఆయా కార్యక్రమాలకు ముఖ్య అతిథిగా హాజరైన గీతం హైదరాబాద్ రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ మాట్లాడుతూ, ర్యాగింగ్ నిరోధానికి ఏర్పాటు చేసిన చట్టాలు, యూజీసీ నిబంధనలు, ర్యాగింగ్ ను నేరంగా పరిగణించే వివిధ ఐపీసీ సెక్షన్లను వివరించారు. సరదాగా చేసే ఇటువంటి చట్ట వ్యతిరేక పనులు ఒక్కోసారి తీవ్ర పరిణామాలకు దారితీస్తాయని, ఒకసారి విద్యార్థి పేరు పోలీసు రికార్డులలో నమోదయితే వారి భవిష్యత్తు అంధకారం అవుతుందని హెచ్చరించారు. అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులంతా ఎవరి పరిధి మేరకు వారు ర్యాగింగ్‌ను నిరోధించాలని, ఏవైన సంఘటనలు వారి దృష్టికి వస్తే ర్యాగింగ్ నిరోధక బృందానికి తెలియజేయాలని వర్మ సూచించారు.

గ్రామాల మధ్య లింక్ రోడ్ల నిర్మాణానికి చర్యలు



నవతెలంగాణ-పటాన్‌చెరు

వివిధ గ్రామాల మధ్య ఇంటర్ లింక్ రోడ్ల(అంతర్గత రోడ్లు) అభివృద్ధికి కోట్ల రూపాయల నిధులు కేటాయిస్తున్నామని పటాన్ చెరు ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి తెలిపారు. పటాన్‌చెరు మండలం ఇంద్రేశం చౌరస్తా నుంచి బచ్చుగూడెం, చిట్కుల్ మీదుగా ఇస్నాపూర్ జాతీయ రహదారి వరకు ప్రధానమంత్రి గ్రామీణ సడక్ యోజన పథకం ద్వారా నాలుగు కోట్ల అరవై ఒక్క లక్షలతో నిర్మిస్తున్న బిటి రోడ్డు రెన్యువల్ పనులను స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి శుక్రవారం ప్రారంభించారు. అనంతరం ఇస్నాపూర్ చౌరస్తా నుండి వయా నందిగామ, క్యాసారం గ్రామం వరకు ఎస్ఆర్ఆర్ డిఏ ద్వారా రూ.6 కోట్ల 58 లక్షల వ్యయంతో నిర్మించిన రోడ్డు నిర్వహణ పనితీరును పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పటాన్ చెరు నియోజకవర్గ పరిధిలో గత తొమ్మిదేండ్ల కాలంలో 20కి పైగా బ్రిడ్జిలు నిర్మించడంతోపాటు.. గ్రామాల మధ్య అంతర్గత రహదా రులను నిర్మించడం జరిగిందన్నారు. దీని మూలంగా మారు మూల గ్రామాలు సైతం అభివృద్ధి పథంలో ముందుకు వెళ్లడంతో పాటు ప్రజలకు మెరుగైన రహదారి సౌకర్యం అందుబాటులోకి వచ్చిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సుష్మా శ్రీ వేణుగోపాల్‌రెడ్డి, జెడ్పిటిసి సుప్రజా వెంకట్ రెడ్డి, పంచాయతీరాజ్ శాఖ ఈఈ జగదీశ్వర్, ఎంపీడీవో బన్సీలాల్, మాజీ ఎంపీపీ శ్రీశైలం యాదవ్, నందిగామ సర్పంచ్ ఉమావతి గోపాల్, ఎంపీటీసీలు నాగజ్యోతి లక్ష్మణ్, మాధవి యాదిరెడ్డి, చిట్కుల్ ఉపసర్పంచ్ విష్ణువర్ధన్ రెడ్డి, సీనియర్ నాయకులు వెంకట్‌రెడ్డి,దశరథ్‌రెడ్డి,డిఈసురేష్ తదితరులు పాల్గొన్నారు.

చేర్యాలను రెవెన్యూ డివిజన్‌గా చేయాలి

- జేఏసీ, అఖిలపక్షం ఆధ్వర్యంలో రాస్తారోకో
- రెవెన్యూ డివిజన్ అంశాన్ని అసెంబ్లీలో లేవనెత్తని ఎమ్మెల్యే
- ఇప్పటికైనా రెవెన్యూ డివిజన్ ను ప్రకటించాలి
- జేఏసీ, అఖిలపక్ష నాయకులు

నవతెలంగాణ-చేర్యాల



చేర్యాల, కొమురవెల్లి, మద్దూరు, దూలిమిట్ట మండలాలతో కూడిన చేర్యాలను రెవెన్యూ డివిజన్‌గా ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ జేఏసీ, అఖిలపక్షం ఆధ్వర్యంలో శుక్రవారం చేర్యాల మండల కేంద్రంలోని గాంధీ సెంటర్ సిద్దిపేట-జనగామ జాతీయ రహదారిపై బైటాయించి గంటపాటు రాస్తారోకో నిర్వహించారు. దీంతో భారీగా వాహనాలు ఎక్కడికక్కడ నిలిచిపోయాయి. ఈ సందర్భంగా జేఏసీ చైర్మెన్ రామగల్ల పరమేశ్వర్, జెడ్పి ఫ్లోర్ లీడర్ గిరి కొండల్ రెడ్డి, సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి మాట్లాడుతూ.. చేర్యాల ప్రాంత ప్రజల చిరకాల కోరికైన రెవెన్యూ డివిజన్ ఏర్పాటు కోసం గత నాలుగేండ్లుగా అనేక ఉద్యమాలు చేస్తున్నప్పటికి రాష్ట్ర ప్రభుత్వం స్పందించడం లేదన్నారు. ఒకప్పుడు తాలూకాగా, నియోజకవర్గ కేంద్రంగా వెలుగు వెలిగిన చేర్యాల రోజురోజుకు అస్తిత్వాన్ని కోల్పోవడంతో పాటు ఈ ప్రాంతాన్ని ముక్కలు చెక్కలు చేసి.. అసెంబ్లీ జనగామ, ఎంపీ భువనగిరి, వ్యవసా య డివిజన్ గజ్వేల్, ఏసీపీ, విద్యుత్ హుస్నాబాద్, జిల్లా సిద్దిపేటలకు విడదీసి చేర్యాల ప్రాంతాన్ని నాశనం చేశారని మండిపడ్డారు. ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డిని రెండు పర్యాయాలు గెలిపించి అసెంబ్లీకి పంపినా.. అసెంబ్లీలో చేర్యాల రెవెన్యూ డివిజన్ అంశాన్ని లేవనెత్తలేదన్నారు. ఇప్ప టికైనా చేర్యాల ఔన్నత్యాన్ని గుర్తించి రాష్ట్ర ప్రభుత్వం స్పంది ంచి చేర్యాల రెవెన్యూ డివిజన్ ఏర్పాటు చేయాలని డిమాం డ్ చేశారు. ఈ కార్యక్రమంలో జేఏసీ కో కన్వీనర్ పుర్మ ఆగం రెడ్డి, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు మంచాల చిరంజీవులు, ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు ఉడుముల భాస్కర్ రెడ్డి, నాలుగు మండలాల జేఏసీ కన్వీనర్లు, మాల మహానాడు రాష్ట్ర కార్యదర్శి బుట్టి సత్యనారాయణ, చందా శ్రీకాంత్, తాడెం ప్రశాంత్, ప్రసాద్‌తో పాటు వందలాదిమంది పాల్గొన్నారు.

నిర్మాణ కార్మికులకు సంక్షేమ పథకాలు అమలు చేయాలి



నవతెలంగాణ-గజ్వేల్

భవన నిర్మాణ రంగంలో పనిచేస్తున్న కార్మికులందరికీ సంక్షేమ పథకాలు అమలు చేయాలని, పెండింగ్‌లో ఉన్న ఇన్సూరెన్స్ పథకాలను వెంటనే లబ్ధిదారుల కుటుంబాలకు అందజేయాలని సీఐటీయూ సిద్దిపేట జిల్లా అధ్యక్షులు సందబోయిన ఎల్లయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నిర్మాణ రంగంలో పని చేస్తున్న భవన నిర్మాణం, ప్రాజెక్టులు, కాలువలు రోడ్లు తదితర రంగాల్లో వేలాదిగా కార్మికులు పనిచేస్తున్నారన్నారు. పని ప్రదేశాలతో పాటు పట్టణం, గ్రామీణ ప్రాంతాల్లో నివసిస్తూ అడ్డాలపై ఉంటూ తదిత రకాల పనులు చేస్తున్నారన్నారు. నిర్మాణ రంగంలో పనిచేస్తున్న కార్మికులందరికీ గుర్తింపు కార్డులు అందజేయాలని, బీమా సౌకర్యం కల్పించాలని అడ్డాలపై మంచినీటి మరుగుదొడ్ల సౌకర్యాలు ఏర్పాటు చేయాలన్నారు. నిర్మాణ రంగంలో నుంచి కోట్లాది రూపాయల డబ్బులు సెస్ రూపంలో ప్రభుత్వానికి జమ అవుతున్నా.. కార్మికుల సంక్షేమానికి ఖర్చు చేయడం లేదన్నారు.గత మూడేండ్ల కాలంలో ప్రమాదం, సహజ మరణం పొందిన కార్మికుల కుటుంబా లకు నష్టపరిహారం అందలేదన్నారు. కార్మికుల కుటుంబాలు కార్మిక శాఖ అధికారుల చుట్టూ తిరుగుతూ ఇబ్బందులు పడుతున్నారన్నారు. 55 ఏండ్లు నిండిన కార్మికుడికి రూ.5000 పెన్షన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్మికుల కుటుంబాలకు స్కాలర్షిప్ సౌకర్యం కల్పించాలని.. పనిచేసే కార్మికులకు రూ.2 లక్షలు ఇవ్వాలని పనిలో నైపుణ్యం శిక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు వెంకటాచారి, స్వామి, రాజయ్య మల్లయ్య, చంద్రయ్య ,సంతోష్ ,రాజు, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

గజ్వేల్ ఎడ్యుకేషన్ హబ్ సమస్యలు పరిష్కరించాలి

నవతెలంగాణ-గజ్వేల్




గత నెలలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో సిద్దిపేట జిల్లా వ్యాప్తంగా నిర్వహించిన సైకిల్ యాత్రలో తమ దృష్టికి వచ్చిన గజ్వేల్ ఎడ్యుకేషన్ హబ్ సమస్యలను వెంటనే పరిష్కరించాలని డీఈఓకు ఎస్ఎఫ్ఐ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా డివిజన్ అధ్యక్షులు నాచారం శేఖర్ మాట్లాడుతూ.. గజ్వేల్ పట్టణంలో పేరుకు మాత్రమే ఆకర్షితమైన బిల్డింగులు అని.. లోపల విద్యార్థులకి బోధించడానికి టీచర్లు కూడా లేరన్నారు. స్వీపర్స్ లేరని, హబ్‌లో కనీసం స్ట్రీట్ లైట్స్ లేని పరిస్థితి ఉందన్నారు. హాస్టల్లో సమయానికి నీరు రావు అనారు. డ్రైనేజ్ లీకు అవడంతో విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారన్నారు. వేల మంది వున్న విద్యార్థులకి ఆడుకోవడానికి ఆట స్థలం లేని పరిస్థితి ఉందన్నారు. హాస్టల్లో కనీస మౌలిక వసతులు, స్కావెంజర్లు లేని కారణంగా తరగతి గదులు అపరిశుభ్రంగా ఉన్నాయన్నారు. ఇలా అనేక రకాల సమస్యలతో గజ్వేల్ ఎడ్యుకేషన్ హబ్ కొట్టుమిట్టాడుతోందని.. సీఎం కేసీఆర్ ఇలాఖలో విద్యా వ్యవస్థ ఇలా ఉండడం సిగ్గుచేటన్నారు. వెంటనే హబ్‌లో వున్న సమస్యలు పరిష్కరించాలని.. లేని యెడల విద్యార్థులతో కలసి పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరించారు. ఆయనతో పాటు డివిజన్ ఉపాధ్యక్షులు తడెం నరేష్ నాయకులు ప్రవీణ్, కార్తీక్, కరుణాకర్, ప్రణయ్, భారత్, తదితరులు పాల్గొన్నారు.



రుణమాఫీ పట్ల హర్షం..

నవతెలంగాణ-వర్గల్

రైతుల రుణమాఫీ పట్ల వర్గల మండల పీఏసీఎస్ చైర్మెన్ ఇర్రి రామకృష్ణ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. మండలవ్యాప్తంగా 520 మంది రైతులకు కోటి డెబ్బై లక్షల పై చిలుకు రుణాలు మాఫీ అయ్యాన్నారు. ఈ సందర్భంగా సీఎం కేసీఆర్‌కు, మంత్రి హరీశ్‌రావుకు తెలంగాణ రైతుల తరఫున కృతజ్ఞతలు తెలిపారు.



నవతెలంగాణ
శనివారం 19 ఆగస్టు 2023

పెండింగ్ డీఏలతో కలిపి ఐఆర్ ప్రకటించాలి

నవతెలంగాణ-చేర్యాల

గతవారం అసెంబ్లీ సమావేశం, స్వతంత్ర దినోత్సవ వేడుకల్లో ఉద్యోగులకు త్వరలో పీఆర్సీ కమిటీ నియమిస్తామని సీఎం కేసీఆర్ ప్రకటించిన నేపథ్యంలో పెండింగ్‌లో ఉన్న మూడు డీఏలతో కలిపి ముందస్తుగా ఐఆర్‌ను వెంటనే ప్రకటించాలని యూటీఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు చిర్ర యాదగిరి డిమాండ్ చేశారు. చేర్యాల మండలంలో శుక్రవారం టీఎస్‌యూటీఎఫ్ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా వివిధ పాఠశాలలను సందర్శించి మాట్లాడారు. హైకోర్టులో పెండింగ్లో ఉన్న బదిలీలు, ప్రమోషన్ల కేసులను ఉపసంహరణకై ప్రభుత్వం చొరవ చూపాలని, 317 జీవో ద్వారా నష్టపోయి వివిధ జిల్లాలలో మిగిలిపోయిన ఉపాధ్యాయుల సొంత జిల్లాలకు కేటాయించాలన్నారు. సీపీఎస్ రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని కోరారు. ఉపాధ్యాయుల భర్తీ నోటిఫికేషన్ ఇచ్చేవరకు పాఠశాలలో ఖాళీగా ఉన్న పోస్టులలో విద్యా వాలంటర్లను నియమించి, ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికై కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి కొడిపల్లి ప్రశాంత్ కుమార్, మండల అధ్యక్షులు కె.రాజిరెడ్డి, బూరుగు సత్యనారాయణ, కాటం శ్రీనివాస్, మేర్గోజు మల్లేశం, గాజుల రామచందర్, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.





ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరికలు

నవతెలంగాణ-నారాయణఖేడ్‌రూరల్

నారాయణఖేడ్ మండలం పోతన్‌పల్లికి చెందిన 200 మంది కాంగ్రెస్ కార్యకర్తలు ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్ రెడ్డి సమక్షంలో శుక్రవారం బీఆర్ఎస్‌లో చేరారు. చేరిన వారిలో వార్డు మెంబర్ హనుమయ్య, రాజయ్య, సంజీవులు, కిష్టన్న, కే సంజీవులు, ప్రవీణ్, గొల్ల అంజయ్య, పెద్ద అంజయ్య, యేసయ్య యాదగిరి, ప్రేమానంద్, పూలమ్మ తదితరులు ఉన్నారు.



యూత్ కాంగ్రెస్ ఆర్టీఐ లీగల్ సెల్ జిల్లా చైర్మెన్‌గా నథనీల్

నవతెలంగాణ-జహీరాబాద్

యువజన కాంగ్రెస్ సంగారెడ్డి జిల్లా ఆర్టీఐ చైర్మెన్‌గా అలిగి నథనీల్ నియమితులయ్యారు. ఈ మేరకు యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు శివసేనారెడ్డి హైదరాబాద్‌లోని తన నివాసంలో గురు వారం నియామక పత్రాన్ని అందించారు. ఈ సందర్భం గా నథనీల్ మాట్లాడుతూ.. పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానని.. యువజన కాంగ్రెస్ ఇంత పెద్ద పదవిని నాకు కట్టబెట్టినందుకు ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున్ ఖర్గేకి, మాజీ అధ్యక్షులు రాహుల్ గాంధీకి, రాష్ట్ర అధ్యక్షులు శివసేన రెడ్డికి, ఏఐసీసీ జాయింట్ సెక్రెటరీ కృష్ణ అలివేలుకి, ఏఐసీసీ బివి. శ్రీనివాస్‌కి, సురభి త్రివేది, యువజన కాంగ్రెస్ తెలంగాణ ఇంచార్జీకి, మాజీ మంత్రి గీతారెడ్డికి, జహీరాబాద్ మండల ఎంపీపీ గిరిదర్ రెడ్డి, తదితరులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



కార్యకర్త వివాహ వేడుకకు హాజరైన ఎమ్మెల్యే

నవతెలంగాణ-జహీరాబాద్

జహీరాబాద్ పట్టణంలోని గడి ప్రార్థన మంది రంలో శుక్రవారం జరిగిన బీఆర్ఎస్ కార్యకర్త వివాహానికి ఎమ్మెల్యే మాణికరావు హాజరై వధూవరులను ఆశీర్వదించారు. ఆయనతోపాటు ఆత్మ చైర్మెన్ పెంటారెడ్డి, టౌన్ ప్రెసిడెంట్ మోహిఉద్దీన్, మండల మాజీ అధ్యక్షుడు నారాయణ, సర్పంచ్ ఫోరమ్ సురేష్, ఇజ్రాయేల్ బాబీ, శివప్ప, లవన్, విల్సన్ తదితరులు ఉన్నారు.



ప్రభుత్వ హామీలు నెరవేర్చాలని రాస్తారోకో

నవతెలంగాణ-నారాయణఖేడ్‌రూరల్

బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలకిచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ బీజేపీ రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు స్థానికంగా రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ అధికార ప్రతినిధి సంగప్ప మాట్లాడుతూ.. బీసీబంధు, గృహలక్ష్మి పేరుతో ప్రజలను మరోమారు బీఆర్ఎస్ మోసం చేస్తున్నదన్నారు నారాయణఖేడ్‌లో డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఒక్కరికి కూడా ఇవ్వలేదన్నారు. ఈ నిరసనలో బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ కోటలే రజినీకాంత్, సీనియర్ నాయకులు మారుతీ రెడ్డి, నగేష్ యాదవ్,సుధాకర్, సతీష్, సాగుణా కర్, సాయిరాం, సాయందర్, పట్నం మాణిక్, శివ, సీనియర్ నాయకులు నాగ్రేషం,వెంకట్ రెడ్డి,రాజు తదితరులు పాల్గొన్నారు.



వేసిన 15 రోజులకే పగిలిన రోడ్డు..

నవతెలంగాణ-నారాయణఖేడ్‌రూరల్

నారాయణఖేడ్ మండలంలోని పంచగామ నుంచి తుమ్నూర్ గ్రామానికి వేసిన బీటీరోడ్డు 15 రోజులకే పగుళ్లు పట్టింది. పర్యవేక్షణా అధికారులే నిర్లక్ష్యంగా వ్యహరించడంతోనే.. రోడ్లు నాణ్యతా లేమిగా వేస్తున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి.. రోడ్లను నాణ్యంగా వేయాలని స్థానికులు కోరుతున్నారు.



రామ మందిరంలో ఆధ్యాత్మిక కార్యక్రమాలు

నవతెలంగాణ-జిన్నారం

మండలంలోని మంగంపేట గ్రామంలో గల సీతారామచంద్రస్వామి దేవస్థానంలో శ్రావణమాసం సందర్భంగా ప్రత్యేకమైన ఆధ్యాత్మిక కార్యక్రమాలను భక్తులు నిర్వహించారు. ఈ సందర్భంగా భజన మండలి వారు నిర్వహించిన పలు కీర్తనలు భజనలు పలువురిని అలరించాయి. ఈ కార్యక్రమంలో దేవస్థానం కమిటీ చైర్మన్ గణేష్ ముదిరాజ్, ఉపాధ్యక్షులు మహేందర్ ప్రధాన కార్యదర్శి రామ్మూర్తి, రాములు, ఆర్ శ్రీనివాస్, శివకుమార్, బాలరాజ్,కత్తుల సుజాత, ఆంజనేయులు, రాజు, రాములు సత్యనారాయణ, రాజు, కృష్ణ, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

సర్వాయి పాపన్న జీవితం స్ఫూర్తిదాయకం





నవతెలంగాణ-పటాన్‌చెరు

బహుజన వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న జీవితం నేటి తరాలకు స్ఫూర్తిదాయకమని, ఆయన స్ఫూర్తిని కొనసాగించాలని పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 373 వ జయంతిని పురస్కరించుకొని గీత కార్మిక సంఘం పటాన్ చెరు మండల కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం పటాన్‌చెరు పట్టణంలో ఏర్పాటు చేసిన పాపన్న గౌడ్ జయంతి వేడుకల్లోఎమ్మెల్యే పాల్గొని.. సర్వాయి పాపన్న చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళ్లర్పించారు. అనంతరం ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ.. మొగల్ పాలకుల దౌర్జన్యాలకు నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా, మరాఠయోధుడు ఛత్రపతి శివాజీ సమకాలికుడిగా తెలుగ వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ తిరుగుబాటు చేశాడన్నారు. 33 కోటలను జయించి స్వతంత్ర రాజ్యాలను ఏర్పాటు చేసి గోల్కొండ కోటను 6 నెలలపాటు పాలించిన గొప్ప బహుజన వీరుడన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడిన తర్వాత సీఎం కేసీఆర్ ఆదేశాల మేరకు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి, వర్ధంతిలను అధికారికంగా నిర్వహించడంతో పాటు చారిత్రక ట్యాంక్ బండ్ పై వారి విగ్రహాన్ని ప్రభుత్వం తరఫున ఏర్పాటు చేయడానికి అనుమతి ఇచ్చారని తెలిపారు. కార్యక్రమంలో పటాన్‌చెరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ విజయకుమార్, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు అఫ్జల్, పృథ్వీరాజ్, వెంకటేష్, రాజు, ప్రమోద్ గౌడ్, జయ శ్రీ గౌడ్, శ్యామ్, గీత కార్మిక సంఘం మండల గౌరవ అధ్యక్షులు ధనరాజ్ గౌడ్, మండల అధ్యక్షుడు సత్యనారాయణ గౌడ్, వెంకటేష్ గౌడ్, రాజు గౌడ్, ప్రతాప్ కృష్ణ గౌడ్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

అమీన్‌పూర్ : తెలంగాణ బహుజన ఆత్మగౌరవానికి, ధీరత్వానికి సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ ప్రతీకగా నిలిచారని అమీన్‌పూర్ మున్సిపల్ వైస్‌చైర్మెన్ నందారం నర్సింహాగౌడ్ అన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని బీరంగూడలో శుక్రవారం సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ జయంతిని గౌడ సంఘం నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నందారం నర్సింహాగౌడ్ మాట్లాడుతూ..సబ్బండ వర్గాలకు రాజకీయ, సామాజిక సమానత్వం కోసం పాపన్న చేసిన కృషి చరిత్రలో నిలిచిపో తుందన్నారు. కార్యక్రమంలో గౌడ సంగం నాయకులు వీరేశం గౌడ్, సత్యనారాయణ గౌడ్, లింగంగౌడ్, రాములు గౌడ్, శ్రీనివాస్ గౌడ్, కృష్ణ గౌడ్, యాదగిరి గౌడ్, మురళి గౌడ్ యువ నాయకులు భరత్ గౌడ్, సందీప్ గౌడ్,రాకేష్ గౌడ్, సాయిగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

నేడు మెదక్‌లో 5కే రన్

- హాజరుకానున్న కలెక్టర్, సినీ హీరో, ఆర్టిస్టులు

నవతెలంగాణ-మెదక్

ఎన్నికల్లో 'నేను తప్పక ఓటు వేస్తాను' అనే నినాదంతో నేడు(శనివారం) మెదక్ జిల్లా కేంద్రంలో 5కే రన్ ఏర్పాటు చేస్తున్నారు. రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ఆదేశాల మేరకు జిల్లాలో 18 ఏండ్లు నిండిన ప్రతీ ఒక్కరిని ఓటరుగా నమోదు చేయించడంతో పాటు ఓటింగ్ శాతం పెంచడానికి నిర్వహిస్తున్న ఈ 5 కే రన్‌లో జిల్లా కలెక్టర్ రాజర్షి షాతో పాటు ప్రముఖ హీరో సంపూర్ణేష్ బాబు, ప్రముఖ టీవీ ఆర్టిస్టులు శ్రీధర్ రావు, వాసుదేవరావులు పాల్గొననున్నారు. ఉదయం 5:30 గంటలకు మెదక్ పట్టణంలోని వెల్కమ్ బోర్డు వద్ద ఉన్న చాకలి ఐలమ్మ విగ్రహం వద్ద నుంచి స్టేడియం ప్రాంగణం వరకు కొనసాగనుంది. యువ ఓటర్లు, వాకింగ్ అసోసియేట్ సభ్యులు, ప్రజలు ఈ 5 కే రన్ లో పాల్గొని విజయవంతం చేయాలని కలెక్టర్ కోరారు.

ధరణి భూ సమస్యలను వెంటనే పరిష్కరించాలి

- మునిదేవునిపల్లి అసైన్డ్ రైతులకు పట్టా పాసుపుస్తకాలివ్వాలి
- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి జయరాజు

నవతెలంగాణ-సంగారెడ్డి



ధరణి భూ సమస్యలను వెంటనే పరిష్కరించాలని, మునిదేవునిపల్లి అసైన్డ్ రైతులకు పట్టా పాసుపుస్తకాలివ్వాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు డిమాండ్ చేశారు. ఈ మేరకు సంగారెడ్డి కలెక్టర్ ఆఫీసులో డిఆర్‌ఓ నగేష్‌కి సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో శుక్రవారం వినతి పత్రం అందజేశారు. అనంతరం జయరాజు మాట్లాడుతూ.. రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్‌లో ఉన్న ధరణి భూ సమస్యలను వెంటనే పరిష్కరించాలన్నారు. ధరణి సమస్యల పరిష్కారానికి అసైన్డ్ రైతులు పదుల సార్లు కార్యాలయం చుట్టూ, మీ సేవల చుట్టూ తిరుగుతున్నారన్నారు. దీనికోసం రెండు, మూడు సార్లు దరఖాస్తులు కూడా పెట్టుకుంటున్నారన్నారు. దరఖాస్తు చేసినప్పుడల్లా రూ.1300 నుంచి 2000 వరకు ఖర్చు అవుతున్నదన్నారు. అయినప్పటికీ సమస్యలు పరిష్కారం కావట్లేదని, పాసుబుక్కులు రావడం లేదని రైతులు ఆవేదన చెందుతున్నారన్నారు. జిల్లాలో కొండాపూర్, జహీరాబాద్, కోహీర్ మండల అసైన్డ్ రైతులకు కొత్త పట్టా పాస్ బుక్‌లు ఇవ్వాలన్నారు. వక్ఫ్ భూములకు కూడా పాస్‌బుక్‌లు అందకపోవడంతో ఇబ్బందులు పడుతున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను పరిశీలించి ధరణి భూ సమస్యలను పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కె.రాజయ్య, జిల్లా కమిటీ సభ్యులు యం.నర్సింలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ కార్మికుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలి



నవతెలంగాణ-జహీరాబాద్

మున్సిపల్ కార్మికుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్.మైపాల్ డిమాండ్ చేశారు. మున్సిపల్‌లో ఉన్న కార్మికుల సమస్యల పరిష్కారం కోసం సీఐటీయూ ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయం ఎదుట శుక్రవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిపాల్ మాట్లాడుతూ.. ఎన్నికలకు ముందు అనేక హామీలు ఇచ్చిన రాష్ట్ర ప్రభుత్వం.. ఎన్నికల అనంతరం వాటిని మరిచిపోవడం సరికాదన్నారు. తెలంగాణలో కాంట్రాక్ట్ వ్యవస్థ ఉండదన్న సీఎం కేసీఆర్.. కాంట్రాక్టు వ్యవస్థలో ఉన్న మున్సిపల్ కార్మికులను ఎందుకు పర్మినెంట్ చేయడం లేదన్నారు. మున్సిపల్ కాంట్రాక్ట్ కార్మికులకు రావాల్సిన రూ.21 వేల వేతనాన్ని అమలు చేయాలన్నారు. జహీరాబాద్ వారాంతపు సెలవులు అమలు కావడం లేదని, ఈఎస్ఐ పిఎఫ్ సమస్యలు ఉన్నాయని, సబ్బులు నూనెలు ఇవ్వటం లేదని యూనిఫామ్ లేదని తదితర అనేక సమస్యలు ఉన్నాయని వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ సమస్యలు పరిష్కరించే వరకు రేపటి నుంచి రిలే దీక్షలు ప్రారంభిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు కామయ్య యశోదమ్మ చంటి శేఖర్ తుకారం విట్టల్ తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న ఏఎన్ఎంల నిరవధిక సమ్మె

- మద్దతు తెలిపిన సీపీఐ జిల్లా కార్యదర్శి మంద పవన్

నవతెలంగాణ-సిద్దిపేటఅర్బన్



సిద్దిపేటలో మూడ్రోజులుగా కొనసాగుతున్న రెండో ఏఎన్ఎంల సమ్మెకు సీపీఐ సిద్దిపేట జిల్లా కార్యదర్శి మంద పవన్ శుక్రవారం మద్దతు తెలిపారు. అనంతరం మాట్లాడుతూ.. తమను రెగ్యులర్ చేయాలని గత మూడ్రోజులుగా రెండో ఏఎన్ఎంలు సమ్మె చేస్తున్నా.. తెలంగాణ ప్రభుత్వం నుంచి కనీస స్పందించకపోవడం సరికాదన్నారు. కరోనా లాంటి భయంకర పరిస్థితుల్లోనూ ఏఎన్ఎంలు ప్రాణాలకు తెగించి సేవలందించారన్నారు. కాంట్రాక్టు పద్ధతి తెలంగాణలో ఉండదని.. కాంట్రాక్టు ఉద్యోగులందరిని పర్మినెంట్ చేస్తామని సీఎం కేసీఆర్ ప్రకటించారని.. కానీ ఆ దిశగా చర్యలు మాత్రం లేవన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి వారిని రెగ్యులర్ చేయాలన్నారు. లేని యెడల ఉద్యమం ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఏఐటీయూసీ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఆది రంగారెడ్డి, కిష్టపురం లక్ష్మణ్, సహాయ కార్యదర్శులు బెక్కంటి సంపత్, తవుసూపల్లి భిక్షపతి, ఏఎన్ఎంలు ఝాన్సీ, భాగ్య, చంద్రకళ, కృష్ణ వేణి, రజిత, మంజుల, రూప తదితరులు పాల్గొన్నారు.

అప్పుల బాధతో రైతు ఆత్మహత్య

నవతెలంగాణ-గజ్వేల్


(ఫైల్)

అప్పుల బాధ తాళలేక రైతు ఆత్మహత్య చేసుకున్న ఘటన సిద్దిపేట జిల్లా గజ్వేల్ మండలం జాలిగామ గ్రామంలో శుక్రవారం జరిగింది. మృతుని కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. జాలిగామ గ్రామానికి చెందిన చాకలి యాదగిరి (50)కి సుమారు రెండు ఎకరాల వ్యవసాయ భూమి ఉన్నది. ఆ భూమిలో మొక్కజొన్న, పత్తి పంటలు సాగు చేస్తూ వస్తున్నాడు. వాతావరణ ప్రతికూల పరిస్థితుల వల్ల పంట దిగుబడి ఆశించిన స్థాయిలో రాకపోవడంతో తెచ్చిన అప్పులు ఎక్కువయ్యాయి. ఇటీవల కొంత భూమిని తాకట్టు పెట్టి కొంత వరకు చెల్లించినా.. ఇంకా మూడు లక్షల వరకు అప్పులు అలాగే ఉండడం.. వడ్డీతో అది భారంగా మారింది. భార్యాభర్తలిద్దరూ కలిసి పనులు చేసినా.. అప్పు తీరట్లేదు. దీనికి తోడు ఇటీవల కూతురు పెళ్లి కూడా చేశారు. ఎంత కష్టం చేసినా.. అప్పు తీరకపోవడం.. వడ్డీతో రోజురోజుకు ఆ అప్పు పెరుగుతుండడంతో యాదగిరి తీవ్ర మనస్తాపానికి గురయ్యాడు. ఈ క్రమంలో శుక్రవారం తెల్లవారుజామున ఇంట్లోనే ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. మృతునికి భార్య అమృత, కూతురు, కొడుకు ఉన్నారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

ర్యాగింగ్ జోలికెళ్లొద్దు

- అతిక్రమిస్తే తీవ్ర పర్యవసానాలు
- గీతమ్‌లో అవగాహనా వారోత్సవం

నవతెలంగాణ-పటాన్‌చెరు



ర్యాగింగ్‌కు విద్యార్థులు దూరంగా ఉండాలని, ఒకవేళ ఎవరైనా దీనిని అతిక్రమిస్తే తీవ్ర పర్యవసానాలను ఎదుర్కోవలసి వస్తుందని గీతం ఉన్నతాధికారులు స్పష్టీకరించారు. యూజీసీ మార్గదర్శకాల మేరకు గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం,హైదరాబాద్‌లో ఈనెల 12 నుంచి 18వ తేదీ వరకు యాంటీ-ర్యాగింగ్ పై అవగాహనా కార్యక్రమాలను నిర్వహించారు. అందులో భాగంగా, యాంటీ ర్యాగింగ్ స్క్వాడ్ విద్యార్థులు, ఎన్‌సీసీ క్యాడెట్లు, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, వివిధ విద్యార్థి క్లబ్బుల సభ్యులు ఓపెన్ మైక్, వీధి నాటకం, ఫ్లాష్‌మాబ్, నినాదాలు, ఇతర సృజనాత్మక కార్యక్రమాలను నిర్వహించారు. ర్యాగింగ్‌కు పాల్పడం వల్ల జరిగే పరిణామాలు, పర్యవసానాలపై తోటి విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఆయా కార్యక్రమాలకు ముఖ్య అతిథిగా హాజరైన గీతం హైదరాబాద్ రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ మాట్లాడుతూ, ర్యాగింగ్ నిరోధానికి ఏర్పాటు చేసిన చట్టాలు, యూజీసీ నిబంధనలు, ర్యాగింగ్ ను నేరంగా పరిగణించే వివిధ ఐపీసీ సెక్షన్లను వివరించారు. సరదాగా చేసే ఇటువంటి చట్ట వ్యతిరేక పనులు ఒక్కోసారి తీవ్ర పరిణామాలకు దారితీస్తాయని, ఒకసారి విద్యార్థి పేరు పోలీసు రికార్డులలో నమోదయితే వారి భవిష్యత్తు అంధకారం అవుతుందని హెచ్చరించారు. అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులంతా ఎవరి పరిధి మేరకు వారు ర్యాగింగ్‌ను నిరోధించాలని, ఏవైన సంఘటనలు వారి దృష్టికి వస్తే ర్యాగింగ్ నిరోధక బృందానికి తెలియజేయాలని వర్మ సూచించారు.

గ్రామాల మధ్య లింక్ రోడ్ల నిర్మాణానికి చర్యలు



నవతెలంగాణ-పటాన్‌చెరు

వివిధ గ్రామాల మధ్య ఇంటర్ లింక్ రోడ్ల(అంతర్గత రోడ్లు) అభివృద్ధికి కోట్ల రూపాయల నిధులు కేటాయిస్తున్నామని పటాన్ చెరు ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి తెలిపారు. పటాన్‌చెరు మండలం ఇంద్రేశం చౌరస్తా నుంచి బచ్చుగూడెం, చిట్కుల్ మీదుగా ఇస్నాపూర్ జాతీయ రహదారి వరకు ప్రధానమంత్రి గ్రామీణ సడక్ యోజన పథకం ద్వారా నాలుగు కోట్ల అరవై ఒక్క లక్షలతో నిర్మిస్తున్న బిటి రోడ్డు రెన్యువల్ పనులను స్థానిక ప్రజాప్ర తినిధులతో కలిసి శుక్రవారం ప్రారంభించారు. అనంతరం ఇస్నాపూర్ చౌరస్తా నుండి వయా నందిగామ, క్యాసారం గ్రామం వరకు ఎస్ఆర్ఆర్ డిఏ ద్వారా రూ.6 కోట్ల 58 లక్షల వ్యయంతో నిర్మించిన రోడ్డు నిర్వహణ పనితీరును పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పటాన్ చెరు నియోజకవర్గ పరిధిలో గత తొమ్మిదేండ్ల కాలంలో 20కి పైగా బ్రిడ్జిలు నిర్మించడంతోపాటు.. గ్రామాల మధ్య అంతర్గత రహదా రులను నిర్మించడం జరిగిందన్నారు. దీని మూలంగా మారు మూల గ్రామాలు సైతం అభివృద్ధి పథంలో ముందుకు వెళ్లడంతో పాటు ప్రజలకు మెరుగైన రహదారి సౌకర్యం అందుబాటులోకి వచ్చిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సుష్మా శ్రీ వేణుగోపాల్‌రెడ్డి, జెడ్పిటిసి సుప్రజా వెంకట్ రెడ్డి, పంచాయతీరాజ్ శాఖ ఈఈ జగదీశ్వర్, ఎంపీడీవో బన్సీలాల్, మాజీ ఎంపీపీ శ్రీశైలం యాదవ్, నందిగామ సర్పంచ్ ఉమావతి గోపాల్, ఎంపీటీసీలు నాగజ్యోతి లక్ష్మణ్, మాధవి యూరెడ్డి, చిట్కుల్ ఉపసర్పంచ్ విష్ణువర్ధన్ రెడ్డి, సీనియర్ నాయకులు వెంకట్‌రెడ్డి,దశరథ్‌రెడ్డి,డి.ఈసురేష్ తదితరులు పాల్గొన్నారు.

చేర్యాలను రెవెన్యూ డివిజన్‌గా చేయాలి

- జేఏసీ, అఖిలపక్షం ఆధ్వర్యంలో రాస్తారోకో
- రెవెన్యూ డివిజన్ అంశాన్ని అసెంబ్లీలో లేవనెత్తని ఎమ్మెల్యే
- ఇప్పటికైనా రెవెన్యూ డివిజన్ ను ప్రకటించాలి
- జేఏసీ, అఖిలపక్ష నాయకులు

నవతెలంగాణ-చేర్యాల



చేర్యాల, కొమురవెల్లి, మద్దూరు, దూలిమిట్ట మండలాలతో కూడిన చేర్యాలను రెవెన్యూ డివిజన్‌గా ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ జేఏసీ, అఖిలపక్షం ఆధ్వర్యంలో శుక్రవారం చేర్యాల మండల కేంద్రంలోని గాంధీ సెంటర్ సిద్దిపేట-జనగామ జాతీయ రహదారిపై బైటాయించి గంటపాటు రాస్తారోకో నిర్వహించారు. దీంతో భారీగా వాహనాలు ఎక్కడికక్కడ నిలిచిపోయాయి. ఈ సందర్భంగా జేఏసీ చైర్మెన్ రామగల్ల పరమేశ్వర్, జెడ్పి ఫ్లోర్ లీడర్ గిరి కొండల్ రెడ్డి, సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి మాట్లాడుతూ.. చేర్యాల ప్రాంత ప్రజల చిరకాల కోరికైన రెవెన్యూ డివిజన్ ఏర్పాటు కోసం గత నాలుగేండ్లుగా అనేక ఉద్యమాలు చేస్తున్నప్పటికి రాష్ట్ర ప్రభుత్వం స్పందించడం లేదన్నారు. ఒకప్పుడు తాలూకాగా, నియోజకవర్గ కేంద్రంగా వెలుగు వెలిగిన చేర్యాల రోజురోజుకు అస్తిత్వాన్ని కోల్పోవడంతో పాటు ఈ ప్రాంతాన్ని ముక్కలు చెక్కలు చేసి.. అసెంబ్లీ జనగామ, ఎంపీ భువనగిరి, వ్యవసా య డివిజన్ గజ్వేల్, ఏసీపీ, విద్యుత్ హుస్నాబాద్, జిల్లా సిద్దిపేటలకు విడదీసి చేర్యాల ప్రాంతాన్ని నాశనం చేశారని మండిపడ్డారు. ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డిని రెండు పర్యాయాలు గెలిపించి అసెంబ్లీకి పంపినా.. అసెంబ్లీలో చేర్యాల రెవెన్యూ డివిజన్ అంశన్ని లేవనెత్తలేదన్నారు. ఇప్ప టికైనా చేర్యాల ఔన్నత్యాన్ని గుర్తించి రాష్ట్ర ప్రభుత్వం స్పంది ంచి చేర్యాల రెవెన్యూ డివిజన్ ఏర్పాటు చేయాలని డిమాం డ్ చేశారు. ఈ కార్యక్రమంలో జేఏసీ కో కన్వీనర్ పుర్మ ఆగం రెడ్డి, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు మంచాల చిరంజీవులు, ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు ఉడుముల భాస్కర్ రెడ్డి, నాలుగు మండలాల జేఏసీ కన్వీనర్లు, మాల మహానాడు రాష్ట్ర కార్యదర్శి బుట్టి సత్యనారాయణ, చందా శ్రీకాంత్, తాడెం ప్రశాంత్, ప్రసాద్‌తో పాటు వందలాదిమంది పాల్గొన్నారు.

నిర్మాణ కార్మికులకు సంక్షేమ పథకాలు అమలు చేయాలి



నవతెలంగాణ-గజ్వేల్

భవన నిర్మాణ రంగంలో పనిచేస్తున్న కార్మికులందరికీ సంక్షేమ పథకాలు అమలు చేయాలని, పెండింగ్‌లో ఉన్న ఇన్సూరెన్స్ పథకాలను వెంటనే లబ్ధిదారుల కుటుంబాలకు అందజేయాలని సీఐటీయూ సిద్దిపేట జిల్లా అధ్యక్షులు సందబోయిన ఎల్లయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నిర్మాణ రంగంలో పనిచేస్తున్న భవన నిర్మాణం, ప్రాజెక్టులు, కాలువలు రోడ్లు తదితర రంగాల్లో వేలాదిగా కార్మికులు పనిచేస్తున్నామన్నారు. పని ప్రదేశాలతో పాటు పట్టణం, గ్రామీణ ప్రాంతాల్లో నివసిస్తూ అడ్డాలపై ఉంటూ తదిత రకాల పనులు చేస్తున్నారన్నారు. నిర్మాణ రంగంలో పనిచేస్తున్న కార్మికులందరికీ గుర్తింపు కార్డులు అందజేయాలని, బీమా సౌకర్యం కల్పించాలని అడ్డాలపై మంచినీటి మరుగుదొడ్లు సౌకర్యాలు ఏర్పాటు చేయాలన్నారు. నిర్మాణ రంగంలో నుంచి కోట్లాది రూపాయల డబ్బులు సెస్ రూపంలో ప్రభుత్వానికి జమ అవుతున్నా.. కార్మికుల సంక్షేమానికి ఖర్చు చేయడం లేదన్నారు.గత మూడేండ్ల కాలంలో ప్రమాదం, సహజ మరణం పొందిన కార్మికుల కుటుంబా లకు నష్టపరిహారం అందలేదన్నారు. కార్మికుల కుటుంబాలు కార్మిక శాఖ అధికారుల చుట్టూ తిరుగుతూ ఇబ్బందులు పడుతున్నారన్నారు. 55 ఏండ్లు నిండిన కార్మికుడికి రూ.5000 పెన్షన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్మికుల కుటుంబాలకు స్కాలర్‌షిప్ సౌకర్యం కల్పించాలని.. పనిచేసే కార్మికులకు రూ.2 లక్షలు ఇవ్వాలని పనిలో నైపుణ్యం శిక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు వెంకటాచారి, స్వామి, రాజయ్య మల్లయ్య, చంద్రయ్య ,సంతోష్ ,రాజు, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

గజ్వేల్ ఎడ్యుకేషన్ హబ్ సమస్యలు పరిష్కరించాలి

నవతెలంగాణ-గజ్వేల్



గత నెలలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో సిద్దిపేట జిల్లా వ్యాప్తంగా నిర్వహించిన సైకిల్ యాత్రలో తమ దృష్టికి వచ్చిన గజ్వేల్ ఎడ్యుకేషన్ హబ్ సమస్యలను వెంటనే పరిష్కరించాలని డీఈఓకు ఎస్ఎఫ్ఐ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా డివిజన్ అధ్యక్షులు నాచారం శేఖర్ మాట్లాడుతూ.. గజ్వేల్ పట్టణంలో పేరుకు మాత్రమే ఆకర్షితమైన బిల్డింగులు అని.. లోపల విద్యార్థులకి బోధించడానికి టీచర్లు కూడా లేరన్నారు. స్వీపర్స్ లేరని, హబ్‌లో కనీసం స్ట్రీట్ లైట్స్ లేని పరిస్థితి ఉందన్నారు. హాస్టల్లో సమయానికి నీరు రావు అన్నారు. డ్రైనేజ్ లీకు అవడంతో విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారన్నారు. వేల మంది వున్న విద్యార్థులకి ఆడుకోవడానికి ఆట స్థలం లేని పరిస్థితి ఉందన్నారు. హాస్టల్లో కనీస మౌలిక వసతులు, స్కావెంజర్లు లేని కారణంగా తరగతి గదులు అపరిశుభ్రంగా ఉన్నాయన్నారు. ఇలా అనేక రకాల సమస్యలతో గజ్వేల్ ఎడ్యుకేషన్ హబ్ కొట్టుమిట్టాడుతోందని.. సీఎం కేసీఆర్ ఇలాఖలో విద్యా వ్యవస్థ ఇలా ఉండడం సిగ్గుచేటన్నారు. వెంటనే హబ్‌లో వున్న సమస్యలు పరిష్కరించాలని.. లేని యెడల విద్యార్థులతో కలసి పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరించారు. ఆయనతో పాటు డివిజన్ ఉపాధ్యక్షులు తడెం నరేష్ నాయకులు ప్రవీణ్, కార్తిక్, కరుణాకర్, ప్రణయ్, భారత్, తదితరులు పాల్గొన్నారు.

రుణమాఫీ పట్ల హర్షం..



నవతెలంగాణ-వర్గల్

రైతుల రుణమాఫీ పట్ల వర్గల మండల పీఏసీఎస్ చైర్మెన్ ఇర్రి రామకృష్ణ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. మండలవ్యాప్తంగా 520 మంది రైతులకు కోటి డెబ్బై లక్షల పై చిలుకు రుణాలు మాఫీ అయ్యాన్నారు. ఈ సందర్భంగా సీఎం కేసీఆర్‌కు, మంత్రి హరీశ్‌రావుకు తెలంగాణ రైతుల తరపున కృతజ్ఞతలు తెలిపారు.

సంగారెడ్డి 2
నవతెలంగాణ
శనివారం 19 ఆగస్టు 2023

మంత్రి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిన 300 మంది ముస్లిం సోదరులు



నవతెలంగాణ-జహీరాబాద్

జహీరాబాద్ పట్టణం, మొగుడంపల్లి మండలంలోని అసద్ గంజ్ గ్రామాల నుంచి సుమారు 300 మంది ముస్లిం సోదరులు హైదరాబాద్‌లో మంత్రి హరీశ్‌రావును శుక్రవారం కలిసి బీఆర్ఎస్‌లో చేరారు. అంతకుముందు జహీరాబాద్ పట్టణంలోని అంబేద్కర్ విగ్రహానికి వారు పూలమాలలు వేసి టీఎస్ఐడీసీ చైర్మెన్ తన్వీర్, బీఆర్ఎస్ నాయకులు వై.నరోత్తం ఆధ్వర్యంలో భారీ కాన్వాయితో హైదరాబాద్‌కు బయల్దేరి వెళ్లారు. కాగా సీఎం కేసీఆర్, మంత్ర హరీశ్‌రావులు చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను చూసి బీఆర్ఎస్‌లో చేరినట్టు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మహ్మద్ యూసుఫ్, మహ్మద్ అక్బర్, మహ్మద్ మౌలానా, మహ్మద్ ఖదీర్, మహ్మద్ అక్రమ్ తదితరులు పాల్గొన్నారు.

స్వర్ణకారుల కమ్యూనిటీ హాల్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే



నవతెలంగాణ-జోగిపేట

జోగిపేట పట్టణంలోనీ విశ్వబ్రాహ్మణ స్వర్ణకార సంఘం నూతన కమ్యూనిటీ హాల్‌ను అందోల్ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ ముఖ్య అతిథిగా హాజరై శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ.. స్వర్ణకారుల అభివృద్ధికి సీఎం కేసీఆర్ ఎంతో కృషి చేస్తున్నార న్నారు. అనంతరం విశ్వబ్రాహ్మణ సంగం సభ్యులు ఆయనను శాలువా పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్ర మంలో జోగిపేట మున్సిపల్ చైర్మన్ గూడెం మల్లయ్య ,పట్టణ సంఘం అధ్యక్షులు రెడ్డిపల్లి బ్రహ్మయ్య, ఉపాధ్యక్షులు ప్రభాకర్, కార్యదర్శి విట్టల్, సహాయ కార్యదర్శి బాణాల ప్రవీణ్, కోశాధికారి సత్యనారాయణ, 16,14,20 వార్డుల కౌన్సిలర్లు పడిగే సుమిత్ర సత్యం, దుర్గేష్, చందర్, బీఆర్ఎస్ నాయకులు చాపల వెంకటేశం, గోపాల్ రావు, లక్ష్మణ్, ఉలువల వెంకటేశం, గాజుల అనిల్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.



మంత్రికి ధన్యవాదాలు తెలిపిన బీఆర్ఎస్ నాయకులు

నవతెలంగాణ-జహీరాబాద్

జహీరాబాద్ పట్టణంలోని ట్రైడెంట్ పరిశ్రమ చెరకు రైతుల బకాయిలు చెల్లించేందుకు కృషి చేసిన మంత్రి హరీశ్‌రావుకు జహీరాబాద్ బీఆర్ఎస్ నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. ఆర్థిక, వైద్యారోగ్య శాఖ మంత్రి హరీశ్‌రావ్‌ను ఎంపీ బీబీ పాటిల్, ఎమ్మెల్యే మాణిక్‌రావు, టీఎస్ఐడీసీ చైర్మెన్ మహమ్మద్ తన్వీర్, సీడీసీ చైర్మెన్ ఉమాకంత్ పాటిల్, ఆత్మ చైర్మెన్ పెంటారెడ్డి, ఢిల్లీ వసంత్, నామ రవి కిరణ్, నియోజకవర్గ ప్రజాప్రతినిధులతో కలిసి ధన్యవాదాలు తెలిపారు.



కాంగ్రెస్ నుంచి బీఆర్ఎస్‌లోకి..

నవతెలంగాణ-మునిపల్లి

మండలంలోని గొర్రెగట్టు గ్రామానికి చెందిన 25 మంది కాంగ్రెస్ కార్యకర్తలు స్థానిక సర్పంచ్ వీరమణి, బీఆర్ఎస్ మండలాధ్యక్షులు వడ్ల విజయ కుమార్, పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు చంద్రన్న ఆధ్వర్యంలో ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ సమక్షంలో శుక్రవారం బీఆర్ఎస్‌లో చేరారు. వార్డు మెంబర్ విజయ్‌తో పాటు 25 మంది కాంగ్రెస్ కార్యకర్తలు బీఆర్ఎస్ తీర్థం పుచ్చుకున్నారు. వారికి గులాబీ కండువా వేసి పార్టీలోకి ఎమ్మెల్యే ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.



జోగిపేట రెడీమేడ్ వస్త్ర వ్యాపారుల అసోసియేషన్ అధ్యక్షులుగా సత్య ప్రకాష్

నవతెలంగాణ-జోగిపేట

జోగిపేట పట్టణ రెడీమేడ్ వస్త్ర వ్యాపారుల అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. పట్టణంలోని ఎస్ఎస్‌కె సమాజంలో రెడీమేడ్ అసోసియేషన్ సర్వ సభ్య సమావేశంలో నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకు న్నారు. అసోసియేషన్ అధ్యక్షుడిగా బస్వ సత్య ప్రకాష్, గౌరవ అధ్యక్షుడిగా రత్నపురి జగన్నాథం, ఉపాధ్యక్షుడిగా మొరంగుపల్లి అయ్యప్ప, ప్రధాన కార్యదర్శిగా శ్రావణ్ నందు కుమార్, సహాయ కార్యదర్శిగా పల్లె రమేష్, కోశాధికారిగా గుమ్మడిశెట్టి వెంకటేశం, సహా కోశాధికారిగా రెబ్బ రవి, కార్యవర్గ సభ్యులుగా రత్నపురి గోపి, నందయ్యగారి రవి, రత్నపురి భాస్కర్, రత్నపురి నాగంరాజు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గ సభ్యులను అసోసియేషన్ సభ్యులు శాలువాలతో సత్కరించి అభినందనలు తెలిపారు. రెడీమేడ్ వస్త్ర వ్యాపారుల సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేయడంతో పాటు జోగిపేట పట్టణ అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తామని అసోసియేషన్ నూతన అధ్యక్షులు సత్య ప్రకాష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ పూర్వ అధ్యక్షులు నందయ్య గారి అనిల్ కుమార్‌తోపాటు రెడీమేడ్ వస్త్ర వ్యాపారులు తదితరులు పాల్గొన్నారు.


నేడు జిన్నారానికి ఎమ్మెల్యే రాక..



నవతెలంగాణ-జిన్నారం

మండలం పరిధిలోని వివిధ గ్రామాల వారీగా శనివారం అభివృద్ధి పనుల ప్రారంభోత్సవానికి పటాన్చెరువు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ముఖ్య అతిధి :గా హాజరవుతున్నట్లు బీఆర్ఎస్ మండలాధ్యక్షులు నాయికోటి రాజేష్ తెలిపారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ..జిల్లా పరిషత్ వైస్ చైర్మెన్ కుంచాల ప్రభాకర్, బీఆర్ఎస్ రాష్ట్ర నేత జిన్నారం వెంకటేశం గౌడ్, స్థానిక సర్పం చులు ఎంపీటీసీలు, ప్రజాప్రతి నిధులతో కలిసి జిన్నారం మండల ంలో ఎమ్మెల్యే పర్యటన ఉన్నట్టు చెప్పారు. ఉదయం 9:00 గంటలకు శివనగర్ గ్రామంలో హెల్త్ సబ్ సెంటర్, బీసీ కమ్యూనిటీ హాల్, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులను, 9:30 గంటలకు ఉట్ల గ్రామంలో సిసి రోడ్ పనులు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులను ఎమ్మెల్యే ప్రారంభిస్తారన్నారు. అనంతరం 10:00 గంటలకు జిన్నారం గ్రామంలో హెల్త్ సబ్ సెంటర్ పనులను, 10:30 గంటలకు నల్తూర్ గ్రామంలో హెల్త్ సబ్ సెంటర్ పనులను, 11:00 గంటలకు కాజిపల్లిలో హెల్త్ సబ్ సెంటర్ ను ప్రారంభిస్తారన్నారు. కాబట్టి బీఆర్ఎస్ శ్రేణులు పెద్దఎత్తున పాల్గొని కార్యక్రమాలను విజయవంతం చేయాలన్నారు.

న్యాల్కల్ ఇన్‌ఛార్జి తహసీల్దార్‌గా రాజిరెడ్డి బాధ్యతల స్వీకరణ



నవతెలంగాణ-న్యాల్‌కల్

మండల నూతన ఇన్‌ఛార్జి తహసీల్దార్‌గా రాజిరెడ్డి శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఇక్కడ పనిచేసిన మునిరోద్దీన్ వికారాబాద్‌కు బదిలీ అయ్యారు. ఆయన స్థానంలో ఝరాసంగం తహసీల్దార్‌గా విధులు నిర్వహిస్తున్న రాజిరెడ్డి.. న్యాల్కల్ మండలానికి ఇన్‌ఛార్జి తహసీల్దార్‌గా బాధ్యతలు చేపట్టిరు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మండల ప్రజల, రైతుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు.

సీసీ కెమెరాల నిర్వాహణలో గ్రామ పాలకవర్గాలు విఫలం

నవతెలంగాణ-గుమ్మడిదల

సీసీ కెమెరాల పనితీరును పరీక్షించడం.. వాటి నిర్వాహణలో పాలకవర్గం వైఫల్యం చెందిందని గుమ్మడిదల గ్రామానికి చెందిన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పుట్ట నర్సింగరావు విమర్శించారు. మండలంలోని వివిధ గ్రామాల్లో సీసీ కెమెరాల ఏర్పాటు ఎంతో హంగు ఆర్భాటాలతో నియోజక వర్గ ఎమ్మెల్యేతో పాటు పోలీస్ శాఖ ఉన్నత అధికారులు ప్రారంభించినప్పటికీ.. వాటి పనితీరును పరీక్షించుకునే వెసులుబాటు గ్రామ పాలకవర్గాలు కల్పించుకోకపోవడం సిగ్గుచేటన్నారు. మండల కేంద్రమైన గుమ్మడిదలలో ఇటీవలే ఎల్లమ్మ దేవాలయంలో చోరీ జరిగిందని.. ఇన్నిరోజులు గడిచినా ఎలాంటి పురోగతిని సాధించలేదన్నారు. అలాగే గురువారం ఉదయం ప్యాసింజర్ ఆటోలో కూరగాయలు తీసుకువచ్చి.. ఆటోను పక్కకు పార్క్ చేసి మార్కెట్‌లో రైతు కూరగాయలు విక్రయిస్తుండగా.. పార్క్ చేసిన ఆటోను దుండగులు ఎత్తుకెళ్లారన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సీసీ కెమెరాలు పనిచేస్తే.. దుండగులను వెంటనే పట్టుకునే అవకాశం ఉండేదని.. కానీ ఏ ఒక్క సీసీ కెమెరా పనిచేయట్లేదన్నారు. హంగు ఆర్భాటాలతో ప్రారంభోత్సవాలు చేసుకున్నారని కానీ.. నిర్వహణ వదిలేశారని బీజేపీ నాయకులు చేన్నంశెట్టి ఉదయ్ కుమార్, తెలుగు యువత అధ్యక్షుడు పోచుగారి శ్రవణ్ రెడ్డితో పాటు పలువురు యువకులు విమర్శించారు. కనీసంపంచాయతీ పాలకవర్గానికి సీసీ కెమెరాలు పనితీరుపై ఎప్పటికప్పుడు పనిచేస్తున్నయా లేవా అని పరీక్షించుకోవాలని పోలీస్ అధికారులు సూచనలు సలహాలు ఇవ్వాలని కోరారు.

బలహీన వర్గాల అభ్యున్నతికి సర్వాయి పాపన్న కృషి

- ఆయన ఆశయ సాధనకు అందరూ కృషి చేయాలి
- సర్వాయి పాపన్న 373వ జయంతోత్సవంలో ప్రముఖులు













నవతెలంగాణ-సంగారెడ్డి

బహుజనులు, బలహీనవర్గాల కోసం పోరాటం చేసిన ధీరుడు సర్దార్ సర్వాయి పాపన్న అని రాష్ట్ర చేనేత అభివృద్ధి సంస్థ చైర్మెన్ చింతా ప్రభాకర్ అన్నారు. మహారాష్ట్రలో ఛత్రపతి శివాజీ ఎంతటి వారో, తెలంగాణలో సర్దార్ సర్వాయి పాపన్న అంతటివాడన్నారు. బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 373వ జయంతోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చింతా ప్రభాకర్ పాల్గొని.. జ్యోతి ప్రజ్వలన చేసి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళ్ల ర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. బహుజనులు, బలహీన వర్గాలందరూ బాగుండాలని సర్దార్ సర్వాయి పాపన్న పోరాటం చేశారన్నారు. గోల్కొండ రాజులపై పోరాటం చేసి, సుమారు 30 ఏండ్లు పాలించి ప్రజలం దరితో సర్దార్ అనిపించుకున్నాడన్నారు. పాపన్న అందరికీ మార్గదర్శకుడయ్యాడని, తెలంగాణ ప్రజలందరికి చిరస్మర ణీయుడన్నారు. తెలంగాణ ప్రభుత్వం కళాకారులు, మహనీ యుల చరిత్రను వెలికి తీసుకొచ్చి ఈ తరం వారందరికీ తెలియజేసేలా అధికారికంగా జయంతి, వర్ధంతి కార్యక్ర మాలను నిర్వహిస్తున్నదన్నారు. సంగారెడ్డిలో సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహ ప్రతిష్టకు స్థలం కూడా కేటాయిం చినట్టు తెలిపారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత అన్ని కులాలను గౌరవిస్తూ ఆత్మ గౌరవభవనాలను నిర్మిస్తున్న దన్నారు. ఈ సందర్భంగా కోకాపేటలో గౌడ కుల భవనానికి ఐదు ఎకరాలు ఇచ్చి, ఐదు కోట్ల రూపాయలు ఇచ్చిన సంగ తిని గుర్తు చేశారు. గౌడ కులస్తులకు ఉపాధి కోసం నీరా సెంటర్లను ఏర్పాటు చేశామన్నారు. మహనీయుల చరిత్రను భావితరాలకు తెలియజేయాలనే ఉద్దేశంతో ప్రభుత్వం జయంతి, వర్ధంతి వేడుకలను అధికారికంగా నిర్వహిస్తున్న దని అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ అన్నారు. సర్దార్ సర్వాయి పాపన్న తల్లితో అన్న మాటలను ఆచరణలో పెట్టి పోరాటం సాగించే దిశగా వెళ్లారన్నారు. సర్దార్ సర్వాయి పాపన్న ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. మున్సిపల్ చైర్ పర్సన్ బొంగుల విజయలక్ష్మి మాట్లాడుతూ.. తెలంగాణ ఏర్పడిన తరువాత సమాజ శ్రేయస్సు, వివిధ వర్గాల అభ్యున్నతికి పోరాడిన మహనీయులను గుర్తించి వారి జయంతి, వర్ధంతులను అధికారికంగా జరుపుకుంటున్నామన్నారు. జిల్లా కేంద్రంలో సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహ ఏర్పాటుకు స్థలం కేటాయించిన మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. మహనీయుల స్ఫూర్తితో ముందుకు వెళ్లాలని కోరారు. డిఆర్ఓ నగేష్ మాట్లాడుతూ.. నిరంకుశ రాచరికపు పాలనను అణచివేసిన ధీరుడని, నాడు వివిధ ప్రాంతాల్లో జరిగిన అన్యాయాలు, అరాచకాలకు వ్యతిరేకంగా పోరాడిన పాపన్న గౌడ్ సేవలు మరువలేనివని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సీడీసీ చైర్మెన్ కాసాల బుచ్చిరెడ్డి, జిల్లా బిసి సంక్షేమ అధికారి జగదీష్, జెడ్పీటీసీ మనోహర్ గౌడ్, ఇతర ప్రజా ప్రతినిధులు, కౌన్సిలర్లు, వివిధ కుల సంఘాల నాయకులు నాగరాజ్ గౌడ్,బీరయ్య యాదవ్, ఆశన్న, రమేష్ గౌడ్, కూన వేణుగోపాల్, మాణిక్యం, మల్లయ్య, ముప్పారం ప్రకాష్, నామాల నగేష్, అధికారులు, సిబ్బంది, బీసీ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం సంగారెడ్డి జిల్లా కమిటీ తెలంగాణ గౌడ సంఘం ఆధ్వర్యంలో సంగారెడ్డిలోనీ ఐబిలో సర్దార్ సర్వాయి పాపన్న చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళ్లర్పించారు. అక్కడి నుంచి జిల్లా కలెక్టర్ కార్యాలయం వరకు భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సంగారెడ్డి మార్కెట్ కమిటీ చైర్మెన్ ప్రభు గౌడ్, గౌడ సంఘం జిల్లా అధ్యక్షులు నాగరాజుగౌడ్, కల్లుగీత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ఆశన్న గౌడ్, జెడ్పీటీసీ సునీత మనోహర్ గౌడ్, ఆత్మ కమిటీ చైర్మెన్ కృష్ణా గౌడ్, కల్లుగీత కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రమేష్ గౌడ్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ జంగన్న గౌడ్, గౌడ సంఘం పెద్దలు రాములు గౌడ్, హనుమంతు గౌడ్, డాక్టర్ రాజు గౌడ్, సన్ రైజ్ హాస్పిటల్ అధినేత డాక్టర్ స్వామి గౌడ్, రాములు గౌడ్, గౌడ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రభు గౌడ్ మాట్లాడుతూ.. సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ సామాన్య నిరుపేద కల్లు గీత కార్మిక కుటుంబంలో పుట్టి ఒక రాజుగా ఎదిగి.. భారతదేశంలో బహుజనుల రాజ్యాధికారం చేయచ్చని నిరూపించిన బహుజన చక్రవర్తి సర్దార్ సర్వాయి పాపన్న అని వారు కొనియాడారు. ఆయన కేవలం గౌడ్ లకు మాత్రమే కాదని సబ్బండ వర్గాల కోసం అట్టడుగు వర్గాల పేద ప్రజల కోసం పోరాడారని గుర్తు చేశారు. సర్వాయి పాపన్న జయంతిని వర్ధంతిని అధికారికంగా నిర్వహిస్తూ గౌడ సంక్షేమం కోసం ప్రభుత్వం కృషి చేస్తున్నందుకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రమేష్ గౌడ్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ జంగన్న గౌడ్, మాజీ సర్పంచ్ వందరి గౌడ్, గౌడ సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రభు గౌడ్, సన్ రైజ్ హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ సంతోష్ గౌడ్, సంగారెడ్డి మండలాధ్యక్షులు కే. శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

సంగారెడ్డి జిల్లా కేంద్రంలోని ముదిరాజ్ మహాసభ జిల్లా కార్యాలయంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు పీఎంఆర్ ఫౌండేషన్ చైర్మెన్ పులిమామిడి రాజు ముదిరాజ్ ఆధ్వర్యంలో బహుజన వీరుడు సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పాపన్న గౌడ్ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు కొత్లాపూర్ శ్రీనివాస్, అనంతసాగర్ ఎంపీటీసీ ప్రభాకర్, ముదిరాజ్ సంగం నాయకులు పిట్టల రమేష్, బోయిని సుధాకర్, పీఎంఆర్ యువసేన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

జహీరాబాద్ : అట్టడుగు వర్గాల సంక్షేమం కోసం సర్దార్ పాపన్న చేసిన కృషి ఎంతో అభినందనీయమని డీసీఎంఎస్ చైర్మెన్ శివకుమార్ అన్నారు. సర్వాయి పాపన్న 373వ జయంతిని జహీరాబాద్ పట్టణంలో ఘనంగా నిర్వహించారు. ఈ జయంతి ఉత్సవాల్లో శివకుమార్ పాల్గొని మాట్లాడు తూ .. జహీరా బాద్ పట్టణంలో గౌడ బంధువుల కోసం 'గౌడ సంఘం' భవన నిర్మాణానికి మంత్రి హరీశ్‌రావు చేతు ల మీదుగా భూమిపూజ నిర్వహించనున్నట్టు తెలిపారు. మంత్రి తన సొంత నిధులతో జహీరాబాద్ పట్టణంలో భారీ ఎత్తున విగ్రహాన్ని పెట్టడానికి ఏర్పాట్లు చేస్తున్నారన్నారు. కార్యక్రమంలో కేతకి సంగమేశ్వర ఆలయం మాజీ చైర్మెన్ నరసింహ గౌడ్, బీజేపీ శ్రీనివాస్ గౌడ్, కల్లుగీత కార్మిక సంఘం జహీరాబాద్ డివిజన్ అధ్యక్షులు విఠల్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్, మానేయ గౌడ్, శ్రీనివాస్ గౌడ్, రంగన్న తులసి దాస్‌గౌడ్, మాణిక్యంగౌడ్, లక్ష్మణ్‌గౌడ్, రాజుగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

వట్‌పల్లి : సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ స్ఫూర్తిని, ఆశయాలను నేటి యువత నిత్యజీవితంలో మార్గదర్శకంగా అలవర్చుకోవాలని ఆందోల్ ఎమ్మెల్యే క్రాంతి కిరణ్ తెలిపారు. సర్వాయి పాపన్న గౌడ్ జయంతి పురస్కరించుకొని మండల కేంద్రంలోని పాపన్న గౌడ్ విగ్రహానికి పూలమాలలు వేశారు. అనంతరం ఆయా గ్రామాలకు చెందిన యువతకు ఉచితంగా సంగారెడ్డి ఆర్టీవో కార్యాలయం ద్వారా విడుదలైన లెర్నింగ్ డ్రైవింగ్ లైసెన్సులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సబ్బండ వర్గాల అభివృద్ధే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తున్నదన్నారు. కానీ కొందరు కావాలనే ప్రభుత్వంపై బురదజల్లే ప్రయత్నం చేస్తున్నా రన్నారు. కాంగ్రెస్ నాయకులకు అమ్ముడుపోయిన కొందరు బీఆర్ఎస్ నాయకులు తెరచాటు రాజకీయాలు నడుపుతున్నారని.. వారి పట్ల అసలైన బీఆర్ఎస్ కార్యకర్తలు, అభిమానులు కఠినంగా వ్యవహరించాలన్నారు. దళితబంధుపై దళితులను రెచ్చగొడుతూ వారి మధ్య చిచ్చులు పెట్టి.. రోడ్లపైకి లాగుతుండడం విచారకరమన్నారు. దశలవారీగా దళితులబంధు అందరికీ వచ్చే అవకాశం ఉన్నదన్నారు. కార్యక్రమంలో వరం చైర్మెన్ వీరారెడ్డి, మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షులు అశోక్‌గౌడ్, బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి శివాజీరావు, తాజా మాజీ ఏఎంసి డైరెక్టర్ మధు, బీఆర్ఎస్ గ్రామాధ్యక్షు లు ప్రకాశం, గౌడసంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సదాశివపేట : పట్టణంలోని దుర్గా భవాని మందిరం వద్ద కౌండిన్య సంఘం ఆధ్వర్యంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 373వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలోజాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి న్యాయవాది కోవూరి సత్యనారాయణ గౌడ్ పాల్గొని మాట్లాడారు. మోగులాయలను అంతం చేసి దాదాపు 27 కోటలను నిర్మించిన ఘనత సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్‌దే అని కొనియాడారు. ఆయన జయంతి సంబురాలను అధికారికంగా జరపడాన్ని ప్రకటించిన ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు. అనంతరం పండ్లు, బ్రెడ్ ప్యాకెట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో కౌండిన్య సంఘం అధ్యక్షులు కోవూరి రామన్న గౌడ్, మాజీ కౌన్సిలర్ నల్లజయరాములు గౌడ్, మాజీ కౌన్సిలర్ నల్ల సత్యం గౌడ్, న్యాయవాది వై.భవంతంరావు, ఎర్ర వీరేందర్ గౌడ్, పెద్ద నరసింహులు గౌడ్, ఎర్ర నరసింహ గౌడ్, రాఘవేందర్ గౌడ్, ధనంజయ గౌడ్, మద్దికుంట యాదగిరి గౌడ్, తంగడపల్లి ప్రవీణ్ గౌడ్ , నల్ల కాశీగౌడ్, కరాటే మాస్టర్ అశోక్ తదితరులు పాల్గొన్నారు.

కల్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ







నవతెలంగాణ-సంగారెడ్డి

సంగారెడ్డి మండల తహసీల్దార్ కార్యాలయంలో కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. సంగారెడ్డి మండలంలో (10), సంగారెడ్డి పట్టణంలో(28) మొత్తంగా 38 మంది లబ్దిదారులకు టీఎస్‌హెచ్‌డీసీ చైర్మెన్ చింతా ప్రభాకర్ చేతుల మీదగా చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సంక్షేమం, అభివృద్ధిలో భారతదేశానికే తెలంగాణ ఆదర్శమన్నారు. వికలాంగులకు రూ.4 వేలు పెన్షన్ ఇస్తున్న ఎకైక రాష్ట్రం తెలంగాణ అన్నారు. జిల్లా మంత్రి హరీశ్‌రావు పూర్తి సహకారంతో సంగారెడ్డి అభివృద్ధి చెందుతు న్నదన్నారు. ప్రజల సంక్షేమం కోసం కృషి చేస్తున్న సీఎం కేసిఆర్‌కి అండగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ బొంగులా విజయ లక్ష్మి రవి, ఉప తహసీల్దార్ విజయల్క్ష్మీ, సీడీసీ చైర్మెన్ కసాల బుచ్చిరెడ్డి, గ్రంథాలయ సంస్థ చైర్మన్ నరహరి రెడ్డి, సీడీసీ మాజీ చైర్మెన్ విజేందర్‌రెడ్డి, జెడ్పీటీసీ కొండల్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మెన్ ప్రభూ గౌడ్, పార్టీ మండలాధ్యక్షులు చక్రపాణి, కౌన్సిలర్లు, లబ్దిదారులు పాల్గొన్నారు.

సదాశివపేట : సదాశివపేట మండలం, పట్టణానికి చెందిన 44 మంది లబ్దిదారులకు టీఎస్‌హెచ్‌డీసీ చైర్మెన్ చింతా ప్రభాకర్ కల్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లడుతూ.. రాష్ట్రంలోని పథకాలు, అభివృద్ధి, సంక్షేమం దేశానికి అవసరమని.. అది కేసిఆర్ తోనే సాధ్యమవుతుందన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్, మున్సిపల్ వైస్ చైర్మెన్ చింత గోపాల్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ శ్రీధర్ రెడ్డి, పార్టీ మాజీ మార్కెట్ కమిటీ చైర్మెన్ గడిల సుధీంర్‌రెడ్డి, పార్టీ మండలాధ్యక్షులు ఆంజనేయులు, కార్యదర్శి అరిఫోద్దీన్, ఆర్ఐ గణేష్, ఎంపీటీసీ సత్యనారాయ ణ, సునీ త సుధాకర్, సర్పంచులు, కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

కంది : మండల కేంద్రంలోని రైతు వేదికలో 16 మంది లబ్దిదారులకు కల్యాణ లక్ష్మి చెక్కులను మాజీ ఎమ్మెల్యే, టీఎస్‌హెచ్‌డీసీ చైర్మెన్ చింతా ప్రభాకర్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలు పేదింటి ఆడబిడ్డలకు కొండంత భరోసా ఇస్తున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో నాయబ్ తహసీల్దార్ మల్లయ్య, ఎంపీపీ సరాల పుల్లారెడ్డి, సీడీసీ చైర్మెన్ కసాల బుచ్చిరెడ్డి, అత్మకమిటీ చైర్మెన్ కృష్ణ గౌడ్, గ్రామ సర్పంచ్ విమల వీరేశం, ఎంపీటీసీ నందా కిషోర్, గౌస్ తదితరులు పాల్గొన్నారు.



ఓటరు నమోదుపై యువత అవగాహన కల్పించాలి

నేటి 5కే రన్ జయప్రదం చేయాలి

జోగిపేట ఆర్డీవో పాండు

నవతెలంగాణ-జోగిపేట

గ్రామాల్లో ఓటరు నమోదుపై ప్రజలకు యువత అవగాహన కల్పించాలని జోగిపేట ఆర్డీవో పాండు సూచించారు. జోగిపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శుక్రవారం నిర్వహించిన ఓటరు అవగాహనా సదస్సుకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. నేడు(శనివారం) జోగిపేట పట్టణంలో జరగనున్న 5కే రన్‌లో విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఉదయం 6 గంటల వరకు ఆర్డిఓ కార్యాలయం నుంచి 5కే రన్ ప్రారంభిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి. అడవి రాజు, అకాడమిక్ కోఆర్డినేటర్ గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

ఏఎన్ఎంల శ్రమను ప్రభుత్వం దోచుకుంటోంది



నవతెలంగాణ-సంగారెడ్డి

ఏఎన్ఎంలను రెగ్యులరైజ్ చేయకుండా.. వారి శ్రమను ప్రభుత్వం దోచుకుంటున్నదని మెడికల్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి ఎం.యాదగిరి ప్రభుత్వాన్ని ఆరోపించారు. సమస్యల పరిష్కారానికి ఏఎన్ఎంలు చేపట్టిన సమ్మె శుక్రవారం మూడో రోజుకు చేరింది. ఈ సందర్భంగా యాదగిరి మాట్లాడుతూ.. గత మూడ్రోజులుగా ఏఎన్ఎంలు సమ్మె చేస్తున్న పట్టించు కోకుండా నిర్లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం వ్యవహరిస్తున్నదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి వారి సమస్యలు పరిష్కరించాలన్నారు. కాంట్రాక్టు పద్ధతిలో పనిచేస్తున్న రెండో ఏఎన్ఎంలు, అర్బన్ హెల్త్ సెంటర్స్ ఏఎన్ఎంలు, యూరోపి యన్ ఏఎన్ఎంలు, హెచ్ఆర్డి ఏఎన్ఎంలు, ఆర్‌సిహెచ్ ఏఎన్ఎంలు, ఇతర అన్ని స్కీంలలో పని చేస్తున్న ఏఎన్ఎంలు గత రెండు దశాబ్దాలుగా రెగ్యులర్ కాకుండా, సమాన పనికి సమాన వేతనం అమలు కాకుండా, ఇతర అన్ని సమస్యలు పరిష్కారం కాకుండ నిర్లక్ష్యానికి గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కాంట్రాక్ట్ ఏఎన్ఎం లందరిని యథావిధిగా పర్మినెంట్ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. న్యాయమైన సమస్యలు పరిష్కారం అయ్యే వరకు సమ్మెను కొనసాగిస్తామని ప్రభుత్వానికి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకురాలు సంగీత, మాధవి, సంపూర్ణ, శ్యామల, కళ్యాణి, జయ, రాధా, సరళ, మానెమ్మ, జానకి, స్వరూపం తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ హాస్టళ్లలోని సమస్యలు పరిష్కరించాలి



నవతెలంగాణ-జహీరాబాద్

నియోజకవర్గంలోని వివిధ హాస్టళ్లలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో 'సైకిల్ యాత్ర' నిర్వహించి.. ఆ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసకువచ్చినా నేటికీ ఉలుకుపలుకు లేకపోవడం బాధా కరమని ఎస్ఎఫ్ఐ డివిజన్ కార్యదర్శి రాజేష్ అన్నారు. ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో చేపట్టిన 'మోటార్ సైకిల్ యాత్రలో' భాగంగా తమ దృష్టికి వచ్చిన సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఆర్డీవో కార్యాలయం ఎదుట శుక్రవారం ధర్నా చేపట్టి.. అనంతరం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా రాజేష్ మాట్లాడుతూ.. ప్రభుత్వ విద్యారంగంలో కనీస మౌలిక సదుపాయాలు లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. కొన్ని పాఠశాలలు శిథిలావస్థకు చేరి.. ఎప్పుడు కూలిపోతాయో తెలియని దుస్థితి నెలకొన్నదన్నారు. వాటి స్థానంలో నూతన భవనాలు కట్టించే ప్రయత్నం కూడా ప్రభుత్వం చేయకపోవడం సరికాదన్నారు. కస్తూర్బా, ప్రభుత్వ పాఠశాల, సంక్షేమ హాస్టల్ విద్యార్థులకు సరిపడా బుక్స్, యూనిఫామ్స్ ఇప్పటికీ రాలేదన్నారు. అలాగే హాస్టల్ విద్యార్థులకు కాస్మోటిక్ చార్జీలు నేటికీ ఇవ్వకపోవడం సిగ్గుచేటన్నారు. కాగా హాస్టళ్లలో పౌష్టిక ఆహారం పెటకపోవడంతో.. ఉడికి ఉడకని అన్నం, నీళ్లచారుతో తింటున్నామని తమ యాత్రలో విద్యార్థులు చెప్పారన్నారు. విద్యారంగంలో నెలకొన్న సమస్యలన్నింటినీ వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. అలాగే పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్స్, ఫీజు రీయింబర్స్మెంట్ తక్షణమే విడుదల చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో హరీష్, రాఘవేంద్ర, ప్రశాంత్, మల్లేష్, దుర్గా, అతీక్, నవీన్, దుర్గా ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

'రాజుడాన్స్ అకాడమీ' మూడోశాఖ ఘనంగా ప్రారంభం



నవతెలంగాణ-జహీరాబాద్

జహీరాబాద్ పట్టణంలోని హౌసింగ్ బోర్డు కాలనీలో రాజ్ డాన్స్ అకాడమీ మూడోశాఖను మిలిటరీ ఇంజనీరింగ్ సర్వీసెస్‌లో మాజీ డీజీఎంగా రిటైర్ అయిన దశరథ్ నాయక్ శుక్రవారం ప్రారంభించారు. సీనియర్ జర్నలిస్ట్ శ్రీనివాస్ శాస్త్రి, రాజ్ డాన్స్ అకాడమీ నిర్వాహకులు రాజు మాస్టర్, ప్రశాంతి విద్యా నికేతన్ ప్రిన్సిపాల్ సుమ అన్నపూర్ణతో పాటు పాఠశాల ఉపాధ్యాయులు, డాన్స్ విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. మొదటగా రిబ్బన్ కట్ చేసి, అనంతరం పూజా కార్యక్రమం నిర్వహిం చారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి ముఖ్య అతిధి గా హాజరైన దశరథ్ నాయక్ మాట్లాడుతూ.. ప్రస్తుతం పిల్లల్లో డాన్స్ పట్ల ఆసక్తి పెరుగు తోందని, డాన్స్ నేర్చుకోవడం వల్ల చదువుకునే విద్యార్థులలో ఉల్లాసం కలిగి, చదువు వల్ల ఏర్పడే టెన్షన్ నుండి కొంత ఉపశమనం లభిస్తుందని అభిప్రాయపడ్డారు. జహీరాబాద్ పట్టణంలో పిల్లలకు డాన్స్ నేర్పేందుకుగాను ఇప్పటికే రెండు శాఖలు ప్రారంభించిన రాజు మాస్టర్ మూడోశాఖను ప్రారంభించడం పట్ల అభినందించారు. అనంతరం డాన్స్ విద్యార్థులు వివిధ రకాల పాటలకు చేసిన నృత్యాలు అందరిని ఆకట్టుకున్నాయి.

దళిత, గిరిజన బంధు పేరుతో మోసం..



నవతెలంగాణ-సంగారెడ్డి

బీఆర్ఎస్ ప్రభుత్వం దళిత, గిరిజనబంధు పేరుతో ప్రజలను మోసం చేస్తున్నదని బీజేపీ సంగారెడ్డి నియోజకవర్గ ఇన్చార్జ్ రాజేశ్వర్ రావ్ దేశ్‌పాండే అన్నారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు, కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి పిలుపు మేరకు పార్టీ సంగారెడ్డి అసెంబ్లీ కన్వీనర్ పోచారం రాములు ఆధ్వర్యంలో నటరాజ్ థియేటర్ దగ్గర శుక్రవారం నిరసన దీక్ష చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాజేశ్వర్ రావు దేశ్ పాండే హాజరై మాట్లాడారు. బడుగు బలహీన వర్గాలను డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు, దళిత, గిరిజన, బీసీ బంధు పేర్లతో బీఆర్ఎస్ కేసీఆర్ ప్రభుత్వం మోసం చేస్తున్నదన్నారు. ఈ కార్యక్రమంలో నాగరాజ్, కసినివాసు, నల్ల నరసింహారెడ్డి, పాపయ్య, ఎల్లన్న, ఏబీవీపీ శ్రీకాంత్, శ్రీనివాస్ రెడ్డి, శ్రీనివాస్, మాణిక్ రావు, బిక్షపతి, రవిశంకర్, మీనాగౌడ్, అనిత, లక్ష్మి, పవన్, అంబదాస్, మోహన్ రెడ్డి, మల్లన్న, జిల్లా అసెంబ్లీ మండల బూత్ పట్టణ నాయకులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ నుండి బీఆర్ఎస్‌లోకి చేరికలు.

నవతెలంగాణ-పెద్దశంకరంపేట్



మండలంలోని చీలపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎమ్మెల్యే మహా రెడ్డి భూపాల్ రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో శుక్రవారం చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి మాట్లాడారు రాష్ట్రం బీఆర్ఎస్ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి పనులకు ఆకర్షితులై పార్టీలో చేరుతన్నారు. చేరిన వారిలో రాయిని చిన్న విఠల్,రాయిని గోపాల్,చాకలి సంగయ్య, సతెల్లి విఠల్,రాయిని దుర్గయ్య,ఈడ్గి రాజు, కుమ్మరి సాయిలు, అయ్యగారి వేణు, మత్తమల్ల కుమార్, యేసురెడ్డి సాయి రెడ్డి, యేసురెడ్డి భూంరెడ్డి, కరుణాకర్, గంగారాం, కుమార్, యేసురెడ్డి లక్ష్మ రెడ్డి, పెద్దగొల్ల మహిపాల్, గొట్టిముక్కుల రోషి రెడ్డి,పార్టీ అధ్యక్షులు యేసురెడ్డి రాం రెడ్డి,భూం రెడ్డి,జగ్గన్న గారి రవీందర్ రెడ్డి,చాకలి లక్ష్మణ్,పెద్దగొల్ల మోషయ్య పార్టీలో చేరినారు. ఈ కార్యక్రమంలో మండల ఎంపీపీ జంగం శ్రీనివాస్, మండల పార్టీ అధ్యక్షుడు మురళీ పంతులు, ఎంపీటీసీ దామోదర్,సర్పంచ్ ప్రకాష్ తదితరులు ఉన్నారు.

గ్రామపంచాయతీ భవనాలకు నిధులు మంజూరు

- మెదక్ ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి

నవతెలంగాణ-మెదక్: మెదక్ నియోజకవర్గంలోని ఆయా గ్రామాల ప్రజల పాలన సౌలభ్యం కోసం గ్రామపంచాయతీ భవనాల కోసం రాష్ట్ర ప్రభుత్వం నిధులు మంజూరు చేసినట్లు మెదక్ ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి శుక్రవారం తెలిపారు. మెదక్ నియోజకవర్గంలోని 13 గ్రామ పంచాయతీలకు నూతన గ్రామపంచాయతీ భవనాలను మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసినట్లు తెలిపారు. రామాయంపేట మండలం దామర చెరువు, వెల్దుర్తి మండలం ఆరేగూడెం, చిన్నశంకరం పేట మండలంలోని టి. మందాపూర్, వెంకట్రావ్ పల్లి, సంకాపూర్ తండా, సంకాపూర్, హవేలిఘనపూర్ మండలంలోని సుల్తాన్ పూర్ తండా, కొత్తపల్లి, పోచమ్మరాల్ తండా, మెదక్ మండలంలోని చిట్యాల, రాజ్ పల్లి, రాయిన్ పల్లి, మక్తాభూపతిపూర్, చేగుంట మండలం చిన్న శివనూర్, కోల్చారం మండలం వాసురామ్ తండా లకు నిధులు మంజూరు చేసినట్లు పేర్కొన్నారు. ఒక్కో పంచాయతీ భవనానికి రూ. 20 లక్షలు కేటాయించినట్లు తెలిపారు. నూతన గ్రామపంచాయతీ భవనాల ఏర్పాటుకు నిదులు మంజూరు చేసిన ముఖ్యమంత్రి కెసిఆర్ కు, జిల్లా మంత్రి హరీశ్ రావు కు ధన్యవాదాలు తెలిపారు.

బహుజన వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్

- కలెక్టర్ రాజర్షి షా



నవతెలంగాణ-మెదక్ : తెలంగాణ ఛత్రపతి శివాజీగా పేరొందిన బహుజన వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని జిల్లా కలెక్టర్ రాజర్షి షా పేర్కొన్నారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో శ్రీ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 373వ జయంతి కార్యక్రమాన్ని జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 13వ శతాబ్దంలో బడుగుబలహీన వర్గాల సమాన హక్కుల కోసం పోరాడిన తెలంగాణ ఉద్యమకారుడు శ్రీ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని తెలిపారు. మహనీయుల చరిత్ర గురించి అందరికి తెలియజేయాల్సిన అవసరం ఉందన్నారు. భూమి హక్కుల కోసం పెత్తందారులు, జాగీర్దారుల నిరంకుశపాలనపై ఎదిరించి పోరాడిన యోధుడు, పోరాటపటిమతో సైన్యాన్ని తయారుచేసి బ్రిటీష్ ప్రభుత్వాలతో పోరాడి, స్వాతంత్ర సంగ్రామంలోనూ పాల్గొన్నారని తెలిపారు. అన్ని కులాలతో సైన్యం ఏర్పాటుచేసి రాజులను ఎదిరించి కాకతీయ కోటను ఆక్రమించుకొని, గోల్కొండ కోట వరకు జయించారని, గొలుసుకట్టు చెరువులను నిర్మించారన్నారు. మహనీయులు ఏ ఒక్క కులాని కోసం కాకుండా అందరి కోసం పాటుపడ్డారని అన్నారు. పాపన్న గౌడ్ సేవలు స్మరించుకుంటూ వారి ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ జి.వెంకటేశ్వర్లు, డిఆర్ఓ పద్మశ్రీ , మున్సిపల్ వైస్ చైర్మన్ మల్లికార్జున్ గౌడ్, ఎక్సైజ్ సూపరింటెండెంట్ రజాక్, సీఐ నరేందర్ గౌడ్, జిల్లా బిసి సంక్షేమ అధికారులు శంకర్ నాయక్, నాగరాజ్ గౌడ్, పట్టణ గౌడ సంఘం అధ్యక్షులు గడ్డమీది కృష్ణ గౌడ్, కౌన్సలర్ దొంతి లక్ష్మిముత్యం గౌడ్, జిల్లా బీసీ సంఘం అధ్యక్షులు మెట్టు గంగారాం, వివిధ కుల సంఘాల నాయకులు, గీతకార్మికులు, అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

యువకుడి ఆత్మహత్య



నవతెలంగాణ -పాపన్నపేట

పాపన్నపేట మండల పరిధిలోని పొడ్చన్ పల్లి గ్రామానికి చెందిన డాకూరి భూపాల్ (30) ఆర్థిక ఇబ్బందులు తాళలేక ఆత్మహత్యకు పాల్పడినట్లు పాపన్నపేట ఎస్సై మహిపాల్ రెడ్డి వెల్లడించారు. ఆయన సమాచారం మేరకు గోపాల్ ఈ నెల 11 న రాత్రి 11 గంటల ప్రాంతంలో ఇంట్లో నుంచి బయటకు వెళ్లి గడ్డి మందు తాగి అపస్మారక స్థితిలోకి వెళ్ళాడు. అతడిని కుటుంబ సభ్యులు గమనించి చికిత్స నిమిత్తం అతనిని మెదక్ ఆస్పత్రికి తరలించారు. అక్కడ పరిస్థితి విషమంగా ఉండడంతో మెరుగైన చికిత్స నిమిత్తం గాంధీ ఆస్పత్రికి తరలించారు. చికిత్స పొందుతూ ఈనెల 17వ తేదీ సాయంత్రం మృతి చెందాడు. ఈ విషయమై మృతుడు భూపాల్ భార్య సంతోష తమకు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై మహిపాల్ రెడ్డి వివరించారు.

వరి పంటలో మోగి పురుగుపై రైతులు అప్రమత్తంగా ఉండాలి



- జిల్లా వ్యవసాయ అధికారి గోవిందు

నవతెలంగాణ-చేగుంట

ఈ వర్షాకాలం వరి పంటలో కాండం తొలిచే పురుగు ఉధృతి ఎక్కువగా ఉంటుందని, రైతులు మెలకువలు పాటించాలని జిల్లా వ్యవసాయ అధికారి గోవిందు పేర్కొన్నారు. చేగుంట మండలంలోని రుక్మాపూర్ గ్రామంలో వ్యవసాయ రైతు అంజిరెడ్డి వరి పంటను జిల్లా వ్యవసాయ అధికారి గోవిందు శుక్రవారం మండల వ్యవసాయ అధికారి హరిప్రసాద్‌తో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ వానాకాలం సీజన్‌లో వరి పంటలో కాండం తొలుచు పురుగు (మొగి పురుగు) ఉధృతి అక్కడక్కడ గమనించడం జరిగిందన్నారు. వరి పైర్లు పిలకదశలో ఉన్నాయని, గత సంవత్సరం తో పోలిస్తే ఈ సంవత్సరం పిలకదశలో కాండం తొలిచే పురుగు ఉధృతి ఎక్కువగా ఉందన్నారు. ఈ కాండం తొలిచే పురుగు యొక్క ఉధృతి తగ్గించుకోవాలంటే రైతులు ప్రతి సంవత్సరం ఒకే పంటను (వరి) కాకుండా పంటల మార్పిడి చేయాలని సూచించారు. ఈ పురుగు నివారణకు 15 రోజుల వయసున్న పిలకదశలో ఉన్న వరిపైరులో ఈ సీజన్ లో తప్పకుండా ఎకరాకు కార్బోఫ్యూరాన్ 3జి గుళికలు 10 కిలోలు లేదా కార్టాప్ హైడ్రోక్లోరైడ్ 4జి గుళికలు 8 కిలోలు లేదా క్లోరాంట్రానిలిప్రోల్ 4జి 4 కిలోలు వేయాలన్నారు. లార్వా దశలో వరిపైరును నష్ట పరిస్తే కార్టాప్ హైడ్రోక్లోరైడ్ 50 ఎస్పి 400 గ్రా.లు లేదా క్లోరంత్రానిలిప్రోల్ 60 మి.లీ. ఎకరానికి పిచికారి చేయాలని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి హరి ప్రసాద్, ఏటీఎం నరేందర్, రైతులు అంజి రెడ్డి, స్వామి, తదితరులు పాల్గొన్నారు.

మృతురాలి కుటుంబ సభ్యులకు న్యాయం చేయాలి

ఆస్పత్రి యజమాన్యపై చర్యలు తీసుకోవాలి
ఆస్పత్రి ముందు అఖిలపక్ష పార్టీల నాయకుల ధర్నా



నవ తెలంగాణ-నర్సాపూర్

డాక్టర్ల నిర్లక్ష్యంతో మృతి చెందిన మృతురాలు కుటుంబ సభ్యులకు న్యాయం చేయాలని. ఆస్పత్రి యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ. శుక్రవారం నర్సాపూర్ పట్టణంలోని పద్మజ ఆసుపత్రి ముందు బాధితులతో కలిసి అఖిలపక్ష పార్టీల నాయకులు ధర్నా చేపట్టారు . ఈ సందర్భంగా అఖిలపక్ష పార్టీల నాయకులు మాట్లాడుతూ నర్సాపూర్ పట్టణంలోని చైతన్యపురి కాలనీకి చెందిన ఇటుకల ఇందిరా (40) సంవత్సరాలు అనే మహిళ గర్భసంచి సమస్య రావడంతో చికిత్స నిమిత్తం ఆస్పత్రికి వచ్చిందన్నారు .అయితే ఇందిరను పరీక్షించిన వైద్యులు ఈ నెల 15న శస్త్ర చికిత్స చేయించారని గుర్తు చేశారు. వైద్యుల నిర్లక్ష్యం మూలంగా ఇందిరా గురువారం మృతి చెందిందన్నారు. ఈ విషయం తెలుసుకున్న మృతురాలు బంధువులు ఆందోళన చేయగా ఆసుపత్రి సిబ్బంది వచ్చి వారి పొరపాటును ఒప్పుకుంటూ రూ.17 లక్షలు ఇస్తామని లిఖితపూర్వకంగా రాసి ఇచ్చారన్నారు. మృతురాలు కుటుంబ సభ్యులకు ఆసుపత్రి యజమాన్యం ఒప్పందం ప్రకారం రూ.17 లక్షలు ఇవ్వాల్సింది పోయి మాట మార్చారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే ఆస్పత్రి యాజమాన్యం మృతురాలి కుటుంబ సభ్యులకు రూ.17 లక్షలు చెల్లించాలని. లేకుంటే మృతదేహాన్ని ఆసుపత్రిలో నుంచి తీసేది లేదని ఆస్పత్రి ముందు ధర్నా చేశారు. లేకుంటే మృతురాలి కుటుంబ సభ్యులకు న్యాయం చేయాలని మృతదేహంతో ఎస్పీ కార్యాలయాని ముట్టడిస్తామన్నారు. ఈ విషయం తెలుసుకున్న డిప్యూటీ డిఎం హెచ్ ఓ విజయనిర్మల ఆసుపత్రికి చేరుకొని జరిగిన విషయాన్ని తెలుసుకొని పద్మజ ఆసుపత్రిని సీజ్ చేశారు. ఈ కార్యక్రమంలో అఖిలపక్ష పార్టీల నాయకులు కాంగ్రెస్ టిపిసిసి రాష్ట్ర నాయకులు ఆంజనేయులు గౌడ్,, టిడిపి నియోజకవర్గ ఇన్చార్జి రమణరావు, బిజెపి నాయకులు వాల్దాస్ మల్లేష్ గౌడ్, సురేష్ ,బాల్రెడ్డి బిఆర్ఎస్ నాయకులు చంద్రశేఖర్ తదితరులు ఉన్నారు.



చిన్ననిజాంపేటకు బీటీ రోడ్డు వేసేదెప్పుడు?

- రోడ్డు మంజూరు చేయాలని ఇరు గ్రామాల ప్రజల వేడుకోలు
- ఎన్నిసార్లు మొరపెట్టుకున్న స్పందించని అధికారులు
- వెంటనే రోడ్డు మంజూరు చేయాలని గ్రామస్తులు వేడుకలు

నవతెలంగాణ-నిజాంపేట

కేంద్ర ప్రభుత్వం ప్రధాని సడక్ యోజన కింద ప్రతి మారుమూల గ్రామానికి రోడ్లు వేయాలని ప్రభుత్వాలు చట్టాలు చేసినప్పటికీ కిందిస్థాయి నాయకులు ఎక్కడ పాటించడం లేదని ఆరోపణలు వినిపిస్తున్నాయి. వేలకోట్ల రూపాయలు రోడ్ల కోసం కేటాయించినప్పటికీ వాటిని ఖర్చు చేయకుండా నిధులు దుర్వినియోగం చేస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ మేరకు మెదక్ జిల్లా నిజాంపేట మండల కేంద్రం నుంచి సిద్దిపేట జిల్లా భూంపల్లి మండల పరిధిలోని చిన్న నిజాంపేట గ్రామానికి రోడ్డు సౌకర్యం లేక ఇరు గ్రామాల ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. పెద్ద నిజాంపేట నుంచి చిన్న నిజాంపేటకు దాదాపు 7 కిలోమీటర్లు మాత్రమే దూరం ఉంటుంది. కానీ వయా పోతారెడ్డిపెట్, భూంపల్లి ఎక్స్ రోడ్డు నుంచి అగ్రహారం, రామేశ్వరం పల్లి, వెళ్ళవలసిన పరిస్థితి ఏర్పడుతుంది. రోడ్డుకు నిధులు మంజూరు చేసి బీటీ రోడ్డు వేసినట్లయితే చిన్న నిజాంపేట రామేశ్వరం పల్లి అగ్రహారం రాంపూర్ గ్రామాలకు గ్రామాలకు సులువుగా దాదాపు పది కిలోమీటర్ల మేర దూరం తక్కువవుతుందని, గ్రామ ప్రజలు పేర్కొంటున్నారు. ఎన్నో సంవత్సరాల నుంచి అధికారులకు పాలకులకు



మొరపెట్టుకున్నా పట్టించుకున్న పాపాన పోలేదని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. రోడ్డు సౌకర్యం సరిగా లేక చుట్టూ ముట్టు గ్రామాల ప్రజలు బీబీపేట, దుబ్బాక, కామారెడ్డి, సిద్దిపేటలాంటి పట్టణాలకు వ్యాపార నిమిత్తం వెళ్తున్నారు. నిజాంపేట మండల కేంద్రంలోని వ్యాపార వాణిజ్య సంస్థలు పూర్తిగా నష్టపోతున్నారని వ్యాపారస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దుబ్బాక నియోజకవర్గం ఎమ్మెల్యే రఘునందరావు, మెదక్ నియోజకవర్గం ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డిలు స్పందించి వెంటనే మారుమూల గ్రామాల ప్రజల బాధలు తీర్చాలని రోడ్డు పనులు ప్రారంభించేలా చర్యలు చేపట్టాలని ఇరు గ్రామాల ప్రజలు వేడుకుంటున్నారు.

మండలం అభివృద్ధి చెందాలంటే రోడ్డు వేయాల్సిందే

చిన్న నిజాంపేట గ్రామ శివారులో మా వ్యవసాయ పొలం ఉన్నందున రోడ్డు బాగాలేక ఇబ్బందుల గురవుతున్నాము. రాత్రి వేళలో వ్యవసాయ పొలం వద్దకు వెళ్లాలంటే ప్రమాదాలకు గురవుతున్నాము. ఈ రోడ్డుకు బీటీ రోడ్డు పనులు ప్రారంభించినట్లయితే మా యొక్క కష్టాలు తీరుతాయని వెంటనే మెదక్ ఎమ్మెల్యే పద్మా దేవేందర్ రెడ్డి, స్పందించి పెద్దనిజాంపేట నుంచి చిన్న నిజాంపేట గ్రామం వరకు రోడ్డుకు నిధుల మంజూరు చేయాలని కోరుతున్నాను.



జిట్టి రమేష్. రైతు, పెద్ద నిజాంపేట

రోడ్డు వేసినట్లయితే కష్టాలు తీరుతాయి

నిజాంపేట మండల కేంద్రానికి వెళ్లాలంటే రోడ్డు బాగాలేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని. చిన్న నిజాంపేట రైతుల యొక్క ఖాతాలు పెద్ద నిజాంపేటలోని ఏపీజీవీబీ బ్యాంకులో ఖాతాలు ఉన్నందున నిత్యం నిజాంపేటకు వెళ్లవలసిన పరిస్థితి నెలకొంది. ఏ చిన్నపాటి పనికైనా నిజాంపేటకు వెళ్లాలి. ఈ రోడ్డు వేసినట్లయితే దాదాపు పది కిలోమీటర్ల దూరం తగ్గి ప్రజల కష్టాలు తీరుతాయి. దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్ రావు వెంటనే స్పందించి చిన్న నిజాంపేట నుంచి పెద్ద నిజాంపేట శివారు వరకు బీటీ రోడ్డు మంజూరు చేయాలి.



చంద్రం. చిన్న నిజాంపేట, గ్రామవాసి

రాజకీయ పరిణామాలు రసవత్తరం

- ఎమ్మెల్యే టికెట్ల కోసం ఎవరికి వారే ముమ్మర ప్రయత్నాలు
- నియోజకవర్గంలో వేడెక్కిన రాజకీయాలు
- ఎటూ తేలని తొలి జాబితాపై తీవ్ర ఉత్కంఠ
- అధికార పార్టీలో ఎమ్మెల్యే మదన్ రెడ్డి పేరు చక్కర్లు

నవతెలంగాణ-కొల్చారం

రోజు రోజుకు నర్సాపూర్ నియోజకవర్గంలో రాజకీయ పరిణామాలు రసవత్తరంగా మారుతున్నాయి. ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో అధికార పార్టీలో ఎమ్మెల్యే టికెట్ల కోసం ఎవరికి వారే ముమ్మర ప్రయత్నాలు చేస్తున్నారు. అంతేకాకుండా క్యాడర్ నిలుపుదల కోసం అభ్యర్థులు ముఖ్య నాయకులతో ఎప్పటికప్పుడు రహస్య సమావేశాలు నిర్వహిస్తున్నారు. మరో రెండు మూడు రోజుల్లో అధికార పార్టీ బీఆర్ఎస్ 80 నుంచి 90 మంది అభ్యర్థుల తొలి జాబితా ప్రకటించనున్న నేపథ్యంలో అభ్యర్థుల్లో తీవ్ర ఉత్కంఠ నెలకొంది. ఎమ్మెల్యే మదన్ రెడ్డితోపాటు రాష్ట్ర మహిళా కమీషన్ చైర్పర్సన్‌గా ఉన్న సునీత లక్ష్మారెడ్డి ఎమ్మెల్యే టికెట్ కోసం ముమ్మరంగా ప్రయత్నం చేస్తున్నారు. నాటి టీడీపీ పాలనలో సీఎం కేసీఆర్, ఎమ్మెల్యే మదన్ రెడ్డిలు సన్నిహితంగా ఉంటూ కలిసి పనిచేసిన సత్సంబంధాలు మరోసారి మదన్ రెడ్డికే కలిసివచ్చే అవకాశాలున్నట్లు ఆయన వర్గీయులు పేర్కొంటున్నారు. రాజకీయపరంగా కాకుండా వ్యక్తి గతంగా ప్రజల్లో, నాయకుల్లో మంచి పేరును సంపాదించుకున్న సందర్భాలున్నాయి. అంతేకాకుండా ఒకప్పుడు కాంగ్రెస్ కంచుకోటగా ఉన్న కొల్చారం మండలం నేడు మదన్ రెడ్డి రాజకీయ అనుభవంతో బద్దలు కొట్టింది. ఇవన్నీ ఆయనకు కలిసిరాక తప్పదని ధీమా వ్యక్తం చేస్తున్నారు. మరికొందరు సునీత లక్ష్మారెడ్డికే ఈసారి అవకాశాలు ఉంటాయని, ఆమెకు కేటీఆర్ అండదండలు బలంగా ఉన్నాయని ప్రచారం చేసుకుంటున్నారు. ఒకవేళ సునీత లక్ష్మారెడ్డికే టికెట్ వస్తే పాత కాంగ్రెస్ క్యాడర్‌ను ప్రోత్సహిస్తుందన్న అనుమానాలు మదన్ రెడ్డి వర్గీయుల్లో చర్చలు మొదలయ్యాయి. ఇటీవల పలు టీవీ చానళ్లలో మదన్ రెడ్డి వైపే అధిష్టానం మొగ్గు చూపుతోందని ప్రచారం చేయగా ఆయనకే టికెట్ ఖాయమని ధీమా వ్యక్తం చేస్తున్నారు. ఒకవేళ ఇదే జరిగితే బీఆర్ఎస్‌లో మహిళా కమిషన్ చైర్మెన్‌గా ఉన్న సునీత లక్ష్మారెడ్డి పరిస్థితి ఏంటని పలువురు చర్చించుకుంటున్నారు. మరికొందరు ముందస్తు ప్రణాళిక ప్రకామే సీఎం కేసీఆర్.. కాంగ్రెస్ నుంచి బీఆర్ఎస్‌లోకి వచ్చిన సునీత లక్ష్మారెడ్డికి వెను వెంటనే సముచిత స్థానం కల్పిస్తూ క్యాబినెట్ హోదా ఇవ్వడం వెనుక రహస్య కోనం ఉందంటున్నారు. అధికార పార్టీలో అసంతృప్తి సెగలు తలెత్తకుండా ఉండేందుకే అధిష్టానం పక్కా స్కెచ్ వేసిందని, అవసరమైతే మరో ఐదు సంవత్సరాలు ఇదే పదవిని పొడిగించే అవకాశాలు





ఉండోచ్చన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

సీఎం సభలో పలు అభ్యర్థుల పేర్లు తెరపైకి..!

మెదక్ జిల్లాకు ఈనెల 23న సీఎం కేసీఆర్ రానున్న నేపథ్యంలో రాజకీయ పరిణామాలపై సీఎం కేసీఆర్ మాట్లాడే అవకాశం ఉందని పలువురు నేతలు చర్చించుకుంటున్నారు. ఇందులో దాదాపు పలు అభ్యర్థుల పేర్లను తెరపైకి తీసుకువచ్చే యోచన కన్పిస్తున్నట్లు తెలుస్తోంది. ఇందులో ప్రధానంగా మెదక్, నర్సాపూర్ నియోజకవర్గ అభ్యర్థులు సీఎం రాక కోసం ఎంతో ఆశగా ఎదురుచూస్తున్నారు. ఇప్పటికే నాయకులకు, కార్యకర్తలకు సీఎం సభ పై దిశానిర్దేశం చేశారు. అధిక సంఖ్యలో ప్రజలను తరలించేందుకు పూర్తి స్థాయిలో సన్నాహాలు జరుగుతున్నాయి.

ప్రపంచానికి వ్యవసాయం అవసరం

- సినీ నిర్మాత సురేష్ బాబు

నవతెలంగాణ-కౌడిపల్లి

రానున్న రోజుల్లో వ్యవసాయం చేసే వారే రాజుగా నిలుస్తారని సినీ నిర్మాత సురేష్ బాబు తెలిపారు. శుక్రవారం కౌడిపల్లి మండలం తునికి వద్ద ఉన్న విజ్ఞానజ్యోతి పాలిటెక్నిక్ కళాశాలలో కోర్సు పూర్తి చేసుకున్న 34 మంది విద్యార్థులకు సర్టిఫికెట్స్, మెడల్స్ అందజేశారు. సురేష్ బాబు మాట్లాడుతూ కష్టపడి నిజాయితీగా పనిచేస్తే ప్రపంచంలో ఎక్కడైనా గుర్తింపు ఉంటుందని విద్యార్థులకు సూచించారు. వ్యవసాయం చేయడం వల్ల గ్రామీణ ప్రాంత రైతులు నష్టం వస్తుందని వ్యవసాయమే మానేస్తున్నారని తెలిపారు. ధైర్యంతో పట్టుదలతో నూతన సాంకేతిక విధానంతో పంటలు పండిస్తే అధిక లాభాలు సాధించవచ్చు అన్నారు. పూర్తి చేసుకున్న విద్యార్థులు గ్రామాలకు వెళ్లి తోటి విద్యార్థులకు రైతులకు అవగాహన కల్పించాలన్నారు. ముఖ్యఅతిథిగా హాజరై న నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ప్లాంట్ హెల్త్ మేనేజ్మెంట్ డైరెక్టర్ సాగర్ హనుమాన్ సింగ్ మాట్లాడుతూ గవర్నమెంట్ జాబులు సెక్యూరిటీ కోసమే తప్ప మనం చేసే వ్యవసాయం కన్నా గొప్పది కాదన్నారు. ఎంతోమంది ప్రభుత్వ ఉద్యోగులు, సాఫ్ట్వేర్ ఉద్యోగం చేసేవారు వ్యవసాయంపై మక్కువతో భూములు లీజుకు తీసుకొని వ్యవసాయం చేస్తూ అవార్డులు పొందుతున్నారని గుర్తు చేశారు. రైతులు చేసే పనిలో పనికి ఎంత ఫలితం వస్తుంది ఎంత నమ్మకంగా పనిచేస్తున్నాం నిజాయితీగా ఉన్నామా అనేది గొప్ప విషయమన్నారు. ఏదో టైం పాస్ కోసం పనిచేస్తే ఎదుగుదల దక్కదన్నారు. కొత్త ఆలోచనలతో ముందుకు వెళ్లినప్పుడే అభివృద్ధి జరుగుతుందన్నారు. రైతులు పండించిన పంటలకు ఇతర దేశాల వారు తీసుకెళ్లడంతో పాటు మనదేశంలో పండించే పంటలకు గుర్తింపు లభిస్తుందన్న విషయం రైతులు గుర్తుంచుకోవాలన్నారు. ఎకరా టమాటా పంట వేసి కోట్లు



సంపాదించిన రైతులు ఉన్నారని తెలిపారు. రైతులు పండించే భూమిలోనే బంగారం ఉందని రైతులు గుర్తుంచుకోవాలన్నారు. వైజ్ఞానానికి పరిజ్ఞానంతో ఆలోచించినప్పుడే మంచి గుర్తింపు. చాలామంది కంపెనీలలో లక్షల్లో జీతాలు సంపాదిస్తారు కానీ వ్యవసాయంలో ఉన్న సంతృప్తి మరి దాంట్లో ఉండదన్నారు. అనంతరం ఆరు నెలలు కోర్సు పూర్తి చేసుకున్న విద్యార్థులకు సర్టిఫికెట్లు, మెమెంటోళ్లు అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో నూజివీడు డెవలప్మెంట్ మేనేజర్ శ్రీనివాసరావు, విజ్ఞాన జ్యోతి వైస్ ప్రెసిడెంట్ దుర్గాప్రసాద్, విజ్ఞాన జ్యోతి జనరల్ సెక్రెటరీ శేషగిరిరావు, విజ్ఞాన జ్యోతి సీఈవో సత్యసాయి కుమార్, రామానాయుడు విజ్ఞాన జ్యోతి డైరెక్టర్ అర్జున్ రావు, జగదీష్ పాల్గొన్నారు.

సంక్షేమ హాస్టళ్లలో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలి

- నూతన మండల కమిటీ ఎన్నిక
- అధ్యక్ష కార్యదర్శులుగా విజయ్, థామస్
- ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి సంతోష్

నవతెలంగాణ-టేక్మాల్

కస్తూర్బా, రెసిడెన్షియల్, గురుకుల, సంక్షేమ హాసళ్లలో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి సంతోష్ డిమాండ్ చేశారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల లో ఎస్ఎఫ్ఐ సభ్యత్వ నమోదు చేసి మండల కమిటీని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా సంతోష్ మాట్లాడుతూ తెలంగాణ ఏర్పడి 10 సంవత్సరాలు కావస్తున్నా మెదక్ జిల్లా అభివృద్ధిలో మాత్రం వెనుకబడి ఉందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజనం అమలు చేస్తామని చెప్పి ఎక్కడ కూడా అమలు చేయడం లేదని విద్యార్థుల పొట్ట కొడుతున్నారని ఆయన మండిపడ్డారు. హాస్టల్ విద్యార్థుల సమస్యలు రోజురోజుకు పెరుగుతున్నప్పటికీ జిల్లా అధికారుల పర్యవేక్షణ ఎక్కడ లేదని ఆయన అన్నారు. టేక్మాల్ మండలంలో కళాశాల విద్యార్థులకు సరైన సమయానికి బస్సులు నడపాలని డిమాండ్ చేశారు.

అధ్యక్ష, కార్యదర్శులుగా విజయ్, థామస్

ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్షుడుగా థామస్, ఉపాధ్యక్షుడుగా మహేష్, కార్యదర్శిగా విజయ్‌లు ఎన్నికయ్యారు. అదేవిధంగా సహాయ కార్యదర్శిలుగా



శశివర్ధన్, శశి కుమార్, కమిటీ సభ్యులను ఎన్నుకోవడం జరిగింది. పెండింగ్ బకాయిలు విడుదల చేయాలని లేని పక్షంలో మెదక్ జిల్లాకు 23 వస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యలనను అడ్డుకుంటామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు జగన్ మండల నాయకులు వేణు, లావణ్య, రేణుక, తదితరులు పాల్గొన్నారు.

రైల్వే ప్రయాణికులకు మెరుగైన సేవలు అందివ్వాలి

- మెదక్-తిరుపతికి ప్రత్యేక రైలు నడపాలి
- డిఆర్ యుసిసి సమావేశంలో ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి
- సానుకూలంగా స్పందించిన అధికారులు

నవతెలంగాణ-మెదక్

రైల్వే ప్రయానికులకు మెరుగైన సేవలు అందిస్తూ మెదక్ నుంచి తిరుపతికి కొత్త రైలు నడపాలని డిఆర్ యుసిసి సభ్యురాలు, మెదక్ ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి రైల్వే అధికారులకు విజ్ఞప్తి చేశారు. శుక్రవారం 68వ డివిజనల్ రైల్వే యూజర్స్ కన్సల్టేటివ్ కమిటీ సమావేశం (డిఆర్ యుసిసి) హైదరాబాద్ భవన్‌లో జరగింది. బోర్డు సభ్యురాలి హోదాలో ఈ సమావేశానికి హాజరైన ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి రైల్వే అధికారులకు 15 అంశాల పై వినతిపత్రం సమర్పించారు. ఈ విషయమై అధికారులు సానుకూలంగా స్పందించిన్నట్లు తెలిపారు. అక్కన్నపేట నుండి మెదక్ వరకు విద్యుదీకరణ లైన్, చేగుంట



వడియారం -మెదక్ ఫ్లై ఓవర్ బ్రిడ్జి, మెదక్, అక్కన్నపేట రైల్వే స్టేషన్లో పబ్లిక్ టాయిలెట్లు, అక్కన్నపేట రైల్వే స్టేషన్ వద్ద 4వ లైన్, అక్కన్నపేట, మీర్జాపల్లి వద్ద అజంతా ఎక్స్ప్రెస్ నిలపాలని కోరారు. అక్కన్నపేట, మీర్జాపల్లిలో రాయలసీమ ఎక్స్ప్రెస్ నిలపాలని, మిర్జాపల్లి ఫుట్ ఓవర్ బ్రిడ్జ్ వద్ద మరమ్మత్తులు, మెదక్ రైల్వే స్టేషన్లో స్టాల్స్ టెండర్ వేయాలని తెలిపారు. లక్ష్మాపూర్ రైల్వే స్టేషన్లో టికెట్ కౌంటర్, లక్ష్మాపూర్ రైల్వే స్టేషన్ వద్ద లైట్లు, లక్ష్మాపూర్ గ్రామాలకు కొత్త రహదారి, సంకపూర్ రైల్వే స్టేషన్ పునఃప్రారంభించాలని, సంకపూర్ రైల్వే స్టేషన్ ప్లాట్ ఫారం మరమ్మతులు చేపట్టాలని కోరారు. ఈ సమావేశంలో డీసీఎం సెక్రెటరీ, బాలాజీ కిరణ్, డిఆర్ యు సి సి సభ్యులు, ఇఫ్కో డైరెక్టర్ దేవేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సెకండ్ ఏఎన్ఎంల సర్వీసులు క్రమబద్ధీకరించాలి

- కాంగ్రెస్ రాష్ట్ర నేతలు సుప్రభాత రావు, మ్యాడమ్ బాలకృష్ణ

నవతెలంగాణ-మెదక్

తెలంగాణ వ్యాప్తంగా ప్రజలకు వైద్య సేవలందిస్తున్న రెండవ ఏఎన్ఎం ఉద్యోగుల సర్వీసులను వెంటనే క్రమబద్ధీకరించాలని తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ నేతలు చౌదరి సుప్రభాతారావు, మ్యాడం బాలకృష్ణ డిమాండ్ చేశారు. మెదక్ కలెక్టరేట్ ఎదుట ధర్నా చేస్తున్న సెకండ్ ఏఎన్ఎంల ఆందోళనకు కాంగ్రెస్ పార్టీ తరఫున సంఘీభావం ప్రకటించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రంలో కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ ఉద్యోగుల పేరిట శ్రమదోపిడి జరుగుతుందని ఆరోపించారు. స్వయంగా రాష్ట్ర ప్రభుత్వమే ఉద్యోగుల శ్రమను దోచుకుంటుందని మండిపడ్డారు. కరోనా కష్ట కాలంలోనూ సేవలు అందించిన రెండో ఏఎన్ఎం లను ఎలాంటి పరీక్షలు లేకుండా రెగ్యులరైజ్ చేయాలన్నారు.చాలీచాలని వేతనాలతో చిరు



ఉద్యోగుల బతుకులు ఇబ్బందికరంగా మారాయని ఆవేదన వ్యక్తం చేశారు. చిరు ఉద్యోగుల పట్ల రాష్ట్ర ప్రభుత్వానికి సామాజిక కోణం లోపించిందని తెలిపారు. తక్కువ వేతనాలతో పిల్లల చదువులు కుటుంబ పోషణ ఎలా సాధ్యమని ప్రశ్నించారు. సెకండ్ ఏఎన్ఎం ఉద్యోగుల సేవలను గుర్తించి ప్రభుత్వం చిత్తశుద్ధితో స్పందించాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే నిరుద్యోగుల సమస్యలపై స్పందించి వారికి తగిన న్యాయం చేస్తామని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నేతలు రమేష్ రెడ్డి, స్వామి, వెంకటేష్, సెకండ్ ఏఎన్ఎం లు పాల్గొన్నారు.

సీఎం సభకు అధిక సంఖ్యలో జన సమీకరణ

నవతెలంగాణ-కొల్చారం



మెదక్ లో ఈ నెల 23న జరిగే సీఎం కేసీఆర్ సభకు కొల్చారం మండలంలోని వివిధ గ్రామాల నుంచి ప్రజలను అధిక సంఖ్యలో తరలించి విజయవంతం చేస్తామని బీఆర్ఎస్ మండల యూత్ అధ్యక్షుడు కోనాపూర్ సంతోష్ రావు అన్నారు. శుక్రవారం మండల కేంద్రం కొల్చారంలోని జైన దేవాలయంలో మండల బీఆర్ఎస్ నాయకులు సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. నర్సాపూర్ ఎమ్మెల్యే చిలుముల మదన్ రెడ్డి ఆదేశానుసారం ప్రతి గ్రామం నుంచి ముగ్గురిని ఎంపిక చేసి మండలం నుంచి 15 వేల మందిని తరలించేందుకు ప్రణాళికలు తయారు చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ జిల్లా నాయకులు ముత్యంగారి సంతోష్ కుమార్, తిరునగరి గోదావరి, ఆత్మకమిటి డైరెక్టర్ అంజనేయులు, భూపాల్ రెడ్డి, కాశీనాథ్, సందీప్, చంద్రశేఖర్ రెడ్డి, సోమ నర్సింహులు, సురేష్, సుదీర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఇళ్లు కూలిన బాధితులకు చెక్కులను పంపిణీ

నవతెలంగాణ-నార్సింగి

మండలంలో ఇటీవల కురిసిన వర్షాలకు ఇళ్లు కూలిన వారికి నార్సింగి తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ షేక్ కరీం, జెడ్పీటీసీ బానాపురం కృష్ణా రెడ్డిల ఆధ్వర్యంలో శుక్రవారం చెక్కులు పంపిణీ చేశారు. మండల వ్యాప్తంగా 27 మంది బాధితులకు చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా జెడ్పీటీసీ మాట్లాడుతూ కెసిఆర్ అందరి వాడని, బాధితులకు ఆదుకునే ఆపద్బాంధవుడన్నారు. ముఖ్యమంత్రి కెసిఆర్ చేపట్టిన సంక్షేమ పథకాలు ఏదో ఒక విధంగా ప్రతి ఒక్కరికీ చేరుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో శేరిపల్లి



గ్రామ సర్పంచ్ చేప్యాల మల్లేశం, మండల బీ.ఆర్.ఎస్ పార్టీ అధ్యక్షుడు మైలారం బాబు, ఎంపీటీసీ సత్యనారాయణ, మాజీ వైస్ ఎంపిపి ఆకుల మల్లేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం నార్సింగి నూతన తహసీల్దార్ షేక్ కరీంకు నాయకులు శాలువాలతో సన్మానించారు.

చెత్త బంగారంతో సమానం

మున్సిపల్ చైర్‌పర్సన్ కడవేరుగు మంజుల రాజనర్సు



నవతెలంగాణ-సిద్దిపేట : చెత్త బంగారంతో సమానమని, తడి చెత్తతో ఎరువు, పొడి చెత్తను రీసైక్లింగ్‌కు ఉపయోగించుకోవచ్చుని మున్సిపల్ చైర్ పర్సన్ మంజుల రాజనర్సు అన్నారు. పట్టణంలో మంత్రి హరీశ్ రావు చేపట్టిన నడుస్తూ చెత్త ఏరివేద్దాం కార్యక్రమంలో భాగంగా శుక్రవారం 24వ వార్డులో మున్సిపల్ చైర్‌పర్సన్ కడవేరుగు మంజుల రాజనర్సు ఇంటివద్ద నుంచి ప్రారంభమైన కార్యక్రమం వార్డు మొత్తం కలియతిరిగుతూ ఆరుబయట అక్కడక్కడ ఉన్న చెత్తను ఏరివేస్తూ, ప్రజలకు చెత్త పట్ల అవగాహన కల్పించారు. వార్డులో కలియ తిరుగుతున్న క్రమంలో మురుగునీరు ప్రవహించే నాళాలలో పేరుకు పోయిన మట్టిని తొలగించాలని సంబంధిత సానిటరీ ఇన్స్‌పెక్టర్‌కు సూచించారు. ఎవరు కూడా మురుగునీరు ప్రవహించే నాళాలలో చెత్తను పడవేయరాదన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ కడవేరుగు రాజనర్సు, పట్టణ కౌన్సిలర్లు,కో-అప్షన్ సభ్యులు, మున్సిపల్ అధికారులు, సిబ్బంది, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

మున్సిపల్ అభివృద్ధికి రూ.10 కోట్లు మంజూరు

చైర్ పర్సన్ గన్నె వనిత భూమి రెడ్డి



నవ తెలంగాణ-దుబ్బాక : దుబ్బాక మున్సిపల్ అభివృద్ధికి రూ.10 కోట్లు మంజూరైనట్లు మున్సిపల్ చైర్ పర్సన్ గన్నె వనిత భూమి రెడ్డి చెప్పారు. శుక్రవారం దుబ్బాకలో ఆమె విలేకరులతో మాట్లాడారు. ఏడాది క్రితం మున్సిపల్ శాఖ మంత్రి కేటీఆర్ రూ.20 కోట్లు మంజూరు చేశారని, అదనంగా ఇప్పుడు మరో రూ.10 కోట్లు మంజూరు చేసినందుకు హర్షం వ్యక్తం చేస్తూ మంత్రులు కేటీఆర్, హరీష్ రావు, మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డిలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ నిధులతో దుబ్బాకలో సీసీ రోడ్లు, డ్రైనేజీలు, బీటీ రోడ్లు, పార్కులు నిర్మించుకున్నామని, ఎంపీ ప్రభాకర్ రెడ్డి సహకారంతో దుబ్బాకను మరింత అభివృద్ధి పథంలో తీసుకెళ్తామని స్పష్టం చేశారు. కౌన్సిలర్లు నందాల శ్రీజ శ్రీకాంత్, దేవుని లలితా చంద్రయ్య, ఆస యాదగిరి, దుబ్బాక బాలకృష్ణ గౌడ్, బత్తుల స్వామి, దివిటి కనకయ్య, కోఆప్షన్ సభ్యులు ఆస స్వామి, బీఆర్ఎస్ నాయకులు గోనెపల్లి సంజీవరెడ్డి, పల్లె రామస్వామి గౌడ్, మూర్తి శ్రీనివాస్ రెడ్డి, ఎంగారి రాజిరెడ్డి పలువురున్నారు.

ధర్మారంలో క్షుద్ర పూజల కలకలం

నవతెలంగాణ-మద్దూరు



మండలంలోని ధర్మారం గ్రామంలో గురువారం రాత్రి క్షుద్ర పూజలు కలకలం సృష్టించడంతో గ్రామస్తులు భయాందోళనకు గురయ్యారు. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామంలోని కొత్త వాడలో కొండూరు మల్లయ్య, రవి, మారేళ్ల శ్రీనివాసరెడ్డి, ఊట్ల మల్లారెడ్డిల ఇండ్ల ముందు రాత్రి సమయంలో గుర్తు తెలియని వ్యక్తులు పసుపు, కుంకుమతో కూడిన నిమ్మకాయలు, గాజులు పెట్టారు . తెల్లవారుజామున ఇండ్ల ముందు నిమ్మకాయలు ఉండడంతో కుటుంబ సభ్యులు ఆందోళనకు లోనయ్యారు. ఈ సందర్భంగా పలువురు గ్రామస్తులు మాట్లాడుతూ ఇలాంటి క్షుద్ర పూజలకు పాల్పడిన వారిని ప్రభుత్వం గుర్తించి వారిపై చర్యలు తీసుకోవాలని గ్రామంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని ప్రజలు కోరారు

కళ్యాణ లక్ష్మి పథకం ఆడపిల్లకు ఒక వరం

నవతెలంగాణ-మద్దూరు



కళ్యాణ లక్ష్మి పథకం ఆడపిల్లలకు ఒక వరమని సర్పంచ్ బద్దిపడగ లలిత కృష్ణారెడ్డి అన్నారు. ఈ సందర్భంగా మండలంలోని నర్సాయపల్లి గ్రామానికి చెందిన శనిగరం కనకవ్వకు ప్రభుత్వం నుంచి మంజూరైన కళ్యాణ్ లక్ష్మి చెక్కును సర్పంచ్ అందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కళ్యాణ్ లక్ష్మి పథకం ఆడపిల్లలకు ఒక వరం అని ఆమె అన్నారు. తెలంగాణ రాష్ట్ర సంక్షేమ పథకాలు భారతదేశంలో ఎక్కడా లేవన్నారు ఈ కార్యక్రమంలో కూటిగల్ సర్పంచ్ దోమ బాలామణి బాలకృష్ణ, బైరన్ పల్లి ఎంపీటీసీ నందన బోయిన నర్సింలు, పాల్గొన్నారు

తహశీల్దార్‌గా బాధ్యతలు చేపట్టిన శ్రావణ్ కుమార్



నవతెలంగాణ-జగదేవపూర్ : జగదేవపూర్ నూతన తహశీల్దార్‌గా శుక్రవారం శ్రావణ్ కుమార్ బాధ్యతలు చేపట్టారు. రాష్ట్ర ప్రభుత్వం చేసిన బదిలీల్లో భాగంగా తహశీల్దార్‌గా బాధ్యతలు స్వీకరించారు. ఇంతకు ముందు విధులు నిర్వహించిన రఘువీరారెడ్డి బదిలీపై వెళ్లారు.

అథ్లెటిక్స్‌లో ఎంజెపి రాష్ట్ర స్థాయికి ఎంపిక

- ప్రిన్సిపాల్ శోభారాణి

నవతెలంగాణ- దౌల్తాబాద్:



గోల్కొండ మైదానంలో ఈ నెల 20న జరిగే రాష్ట్రస్థాయి క్రీడా పోటలకు పాఠశాల విద్యార్థులు ఎంపిక కావడం సంతోషంగా ఉందని ప్రిన్సిపాల్ శోభారాణి అన్నారు. శుక్రవారం పాఠశాలలో స్థానిక విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ ఇటీవల సిద్దిపేట కేంద్రంలోని స్టేడియం మైదానంలో జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన జూనియర్ విభాగంలో14, 16, 18, 20 సంవత్సరాల బాల బాలిక నిర్వహించిన జిల్లా స్థాయి పోటీలలో ఎంపిక(సెలక్షన్)లో పాల్గొన్న మహాత్మ జ్యోతిరావు పూలే సాంఘిక సంక్షేమ వెనుకబడిన గురుకుల పాఠశాల, కళాశాల విద్యార్థులు 3000 మీటర్ల విభాగం అండర్ 16 లో పదవ తరగతి చదివే డి. నరేందర్ ప్రథమ స్థానంలో నిలిచాడన్నారు. అదే మాదిరిగా అండర్ 18 విభాగంలో ద్వితీయ సంవత్సరం ,ఇంటర్మీడియట్ చదువుతున్న బి. సంతోష్ ప్రథమ స్థానంలో నిలిచారన్నారు. ఆగస్టు 20వ తేదీన హైదరాబాద్‌లోని గోల్కొండ మైదానంలో రాష్ట్రస్థాయి పోటీల్లో ఎంపికైనందుకు ఎంతో సంతోషకరంగా ఉందని ప్రిన్సిపాల్ శోభారాణి తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ శ్రీనివాస్ లక్ష్మి పిడి వెంకట్ రెడ్డి పీటీలు డాంబు బసవరాజులు పాల్గొన్నారు

హామీలను అమలు చేయాలని రాస్తారోకో



నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్

రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ బీజేపీ ఆధ్వర్యంలో శుక్రవారం హుస్నాబాద్ పట్టణంలో రాస్తారోకో చేపట్టారు. పేద ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జన్నపురెడ్డి సురేందర్ రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోమటిరెడ్డి రాంగోపాల్ రెడ్డి, మాజీ హౌస్ ఫెడ్ చైర్మన్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బొమ్మ శ్రీరాం చక్రవర్తి, అసెంబ్లీ కన్వీనర్ గుర్రాల లక్ష్మారెడ్డి, వివిధ మండలాల అధ్యక్షులు నాయకులు పాల్గొన్నారు.

బయోలాజికల్ పద్ధతితో మోగి పురుగు నివారణ

వ్యవసాయ అధికారి రాధిక

నవ తెలంగాణ కొమురవెల్లి



బయోలాజికల్ పద్ధతుల ద్వారా వరిలో మొగి పురుగును నివారించుకోవచ్చుని డివిజన్ వ్యవసాయ అధికారి రాధిక తెలిపారు. శుక్రవారం మండలలోని మర్రి ముచ్చాల గ్రామంలో మొగి పురుగు నివారణ పై రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయ అధికారి రాధిక మాట్లాడుతూ వరిలో ఉధృతంగా వస్తున్న కాండం తొలుచు పురుగును బయోలాజికల్ పద్ధతుల ద్వారా అరికట్టవచ్చని, పంటకు ఉపయోగపడే జీవులను ఉపయోగించి పురుగులను అరికట్టడం జరుగుతుందన్నారు. రైతులు వరి పొలంలో ఎంటమో పాథోజెనిక్ నిమోటోడ్స్ ఈ. పీ. ఎన్ .(నీమా పవర్) ఎకరానికి రెండు కిలోలు వాడుకోవాలన్నారు. ఈ నిమా పవర్‌ని మట్టిలో కలుపుకొని పొలంలో అక్కడక్కడ పడేటట్లు చల్లుకోవాలి. ఇలా చేయడం వల్ల ఇందులో ఉన్న నిమాటోడ్స్ కాండం తొలుచు పురుగుపై ఆధారపడి ఆహారాన్ని తీసుకుంటాయి. ఈ నిమాటోడ్స్ కాండం తొలుచు పురుగుపైన టాక్సిన్స్ విడుదల చేస్తాయి. దీంతో కాండం తొలుచు పురుగు చనిపోతుందన్నారు. ఈ విదంగా నిమాటోడ్స్ పురుగుపై ఆధారపడి పురుగును చంపుతాయన్నారు. ఒక ఎకరానికి రెండు కిలోల నిమ పవర్ అవసరం పడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి నరేష్, ఏఇఓ, రైతులు తదితరులు పాల్గొన్నారు.

ఆలయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం

నవతెలంగాణ-సిద్ధిపేట



అలయన్స్ క్లబ్ సిద్ధిపేట జిల్లా గవర్నర్ సోమ వనజ ఆధ్వర్యంలో స్థానిక శ్రీ నిలయం ఓల్డ్ ఏజ్ హోమ్‌లో రక్తదాన శిబిరం శుక్రవారం నిర్వహించారు. 13 మంది రక్తదాతలచే సేకరించిన రక్తాన్ని ప్రభుత్వ ఆసుపత్రికి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఇంటర్నేషనల్ కమిటీ చైర్మెన్‌లు ఆత్మరాములు, వైకుంఠము, అంజయ్య , ఫాస్ట్ గవర్నర్లు అంతయ్య, రాజేశ్వర్ రెడ్డి, జిల్లా కార్యవర్గ క్లబ్ సభ్యులు, శ్రీ నిలయం యాజమాన్యం పాల్గొన్నారు.

సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి



నవతెలంగాణ-మద్దూరు : సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని చేర్యాల సిఐ సత్యనారాయణ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా మద్దూరు మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎవరు ఫోన్ చేసి ఓటిపి అడిగినా చెప్పవద్దని కొత్త వ్యక్తులకు ఏటీఎం కార్డు వివరాలు ఇవ్వకూడదని ఆయన తెలిపారు. తల్లిదండ్రులు మైనర్ పిల్లలకు ఎవరు వాహనాలు ఇవ్వకూడదని ఇస్తే వారిపై కేసులు నమోదు చేస్తామని తెలిపారు. డ్రైవింగ్ లైసెన్స్ ఉన్న వారు మాత్రమే వాహనాలు నడపాలని ఆయన కోరారు. గ్రామాలలో అపరిచిత వ్యక్తులు సంచరిస్తే వెంటనే పోలీసులకు 100 టోల్ ఫ్రీ కి ఫోన్ చేయాలని ఆయన కోరారు.

అనుబంధం నుంచి గ్రామ పంచాయతీగా

- నూతన గ్రామ పంచాయతీగా'రాంసాగర్
- హర్షం వ్యక్తం చేస్తున్న గ్రామస్తులు

నవతెలంగాణ-బెజ్జంకి

ఇన్నాళ్లు అనుబంధ గ్రామంగా కొనసాగిన 'రాంసాగర్' నూతన గ్రామ పంచాయతీగా ఏర్పాటు కానుంది. ఎన్నో ఏండ్లుగా అనుబంధ గ్రామంగా కొనసాగుతూ అభివృద్ధికి అమడ దూరంలో నిలిచిందని ప్రత్యేక గ్రామ పంచాయతీగా ఏర్పాటు చేయాలనే గ్రామస్తుల విజ్ఞప్తి మేరకు అధికారులు ప్రతిపాదనలు సిద్ధం చేసి నివేదికను ప్రభుత్వానికి అందజేశారు. త్వరలో రాంసాగర్ గ్రామస్తుల నూతన గ్రామ పంచాయతీ కల నెరవేరనుంది.



గ్రామస్తులందరూ సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

రాంసాగర్ స్వరూపం..

మండల పరిధిలోని దాచారం గ్రామ పంచాయతీలో 9,10వ వార్డులుగా రాంసాగర్ అనుబంధంగా గ్రామంగా కొనసాగుతోంది. గ్రామంలో జనాభా సుమారు 400 ఉండగా ఓటర్లు సుమారు 250 మంది ఉన్నారు. గ్రామస్తుల ప్రధాన వృత్తి వ్యవసాయం. విద్యుత్ ,ఆర్మీ, పోలీస్ శాఖల్లో సుమారు 30 మంది ఉద్యోగం సాగిస్తున్నారు. వ్యాపార రంగాల్లో మరికొంత మంది స్థిరపడ్డారు.అన్ని వనరులున్న రాంసాగర్ నూతన గ్రామ పంచాయతీగా ఏర్పాటవ్వడంపై

ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుకుంటాం

అన్ని వనరులున్నా ఇన్నాళ్లు అనుబంధ గ్రామంగా రాంసాగర్ కొనసాగి అభివృద్ధికి నోచుకోలేదు. గ్రామస్తుల విజ్ఞప్తి మేరకు ఎమ్మెల్యే రసమయి బాలకిషన్, ఎంపీపీ నిర్మల, జెడ్పీటీసీ కవిత చూపిన ప్రత్యేక చొరవ, ఎంపీడీఓ దమ్మని రాము కృషితో నూతన గ్రామ పంచాయతీగా రాంసాగర్ ఏర్పాటవుతుంది. బీఆర్ఎస్ ప్రభుత్వం గ్రామాల అభివృద్ధికి అమలు చేస్తున్న పథకాలతో రాంసాగర్ గ్రామాన్ని అభివృద్ధిలో ఆదర్శంగా గ్రామంగా తీర్చిదిద్దుకుంటాం. నూతన గ్రామ పంచాయతీ ఏర్పాటుకు అహర్నిశలు కృషిచేసిన ప్రజాప్రతినిధులు, అధికారులకు ప్రత్యేక కృతజ్ఞతలు. ఇన్నాళ్లు దాచారం గ్రామంతో ఉన్న అనుబంధం మరువలేనిది.



-గణపురం తిరుపతి, బీఆర్ఎస్ వై మండల వర్కింగ్ ప్రెసిడెంట్

గ్రామస్తుల విజ్ఞప్తి మేరకు నూతన గ్రామ పంచాయతీ.

రాంసాగర్ గ్రామస్తుల విజ్ఞప్తి, ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ సూచన మేరకు నూతన గ్రామ పంచాయతీ ఏర్పాటుకు ప్రతిపాదనలు సిద్ధం చేసి నివేదికను జిల్లా పరిపాలనాధికారికి అందజేశాం. తెలంగాణ రాష్ట్రం ప్రభుత్వం మరికొన్ని నూతన గ్రామ పంచాయతీల ఏర్పాటులో భాగంగా ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ సూచన సహకారంతో రాంసాగర్ నూతన గ్రామ పంచాయతీగా ఏర్పాటు కానుంది.



-దమ్మని రాము, ఎంపీడీఓ బెజ్జంకి.

శభాష్ గూడెం గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించాలి

- ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో నాగపురిలో ధర్నా

నవతెలంగాణ-చేర్యాల



చేర్యాల మండల పరిధిలోని శభాష్ గూడెం గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో నాగపురి గ్రామంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి నాగపురి కిరణ్ మాట్లాడుతూ కరోనా కంటే ముందు శభాష్ గూడెం గ్రామానికి బస్సు సౌకర్యం ఉండేదని, కరోనా తర్వాత శభాష్ గూడెంకు బస్సు రాకపోవడం వల్ల విద్యార్థులు, ప్రజలు తీవ్రంగా ఇబ్బందులకు గురవుతున్నారని తెలిపారు. ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో బస్సు సౌకర్యం కల్పించాలని ఆర్టీసీ డిపోలో అనేకసార్లు వినతి పత్రాలను అందజేసినప్పటికీ ఫలితం లేకుండా పోయిందన్నారు. ధర్నా చేపట్టడంతో ఎంపీపీ కర్ణాకర్ డిపో మేనేజర్‌తో ఫోన్‌లో మాట్లాడగా రెండు రోజులలో బస్సు సౌకర్యం కల్పిస్తామని హామీ ఇవ్వడంతో ధర్నా విరమించారు. రెండు రోజుల్లో బస్సు సౌకర్యం కల్పించకపోతే ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఛలో జనగామ డిపోకు పిలుపునిస్తామని హెచ్చరించారు. ధర్నాలో అనిల్, భరత్, సాయి, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

జాలపల్లి గ్రామ జేపీసీ కమిటీ ఏర్పాటు



నవతెలంగాణ-మద్దూరు

చేర్యాల రెవెన్యూ డివిజన్ సాధన కోసం దూల్మిట్ట మండలంలోని జాలపల్లి గ్రామంలో జెడ్పిటిసి కొండల్ రెడ్డి ఆధ్వర్యంలో జాలపల్లి గ్రామంలో జేపీసీ కమిటీ ఏర్పాటు చేయడం జరిగింది. కన్వీనర్‌గా ఐలేని మహిపాల్ గౌడ్, కో కన్వీనర్‌గా కుమార్, యాసరెని రాములు, అస్మద్దిన్, కార్యవర్గ సభ్యులుగా రాగుల సంపత్, వెంకటేశ్వర్లు, కనకాంబరం, కాశి రాములు, రాగుల మైసయ్య, రాజు రెడ్డి, నర్సింలు, లింగాల సాగర్, జగన్మోహన్ రెడ్డి, రమేష్, ముస్తఫా, నర్సిరెడ్డి, నర్మెట్ట మల్లయ్య, సోప్పరి ఇస్త్రారి, పోతిరెడ్డి యాదగిరిలను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ చేట్కూరి కళ్యాణి కమలాకర్ యాదవ్, ఉపసర్పంచ్ రాగుల సంపత్ యువకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

కూరగాయల పంటలకు తప్పకుండా మల్చింగ్ వేసుకోవాలి

నవతెలంగాణ-మర్కుక్

కూరగాయ పంటలను సాగు చేసే రైతులు మల్చింగ్ వేయడం వల్ల మొక్క చుట్టూ భూమిలో ఉండే తేమ ఆవిరి కాకుండా నివారించ వచ్చుని, దం వల్ల వివిధ కాల పరిమితులు గల పంటలకు 30-40 శాతం వరకు నీటి ఆదా అవుతుందని మండల వ్యవసాయ అధికారి డా.టి.నాగేందర్ రెడ్డి సూచించారు. శుక్రవారం మండలంలోని ఎర్రవల్లి గ్రామంలో జయకుమార్ అనే రైతు ఎత్తన బెడ్స్ పై మల్చింగ్ వేస్తూ మిరప సాగు చేస్తున్న పంటలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు సాగు చేసిన పంటలపై అతివృష్టి, అనావృష్టి వాతావరణ పరిస్థితులు ప్రభావం చూపిస్తున్నాయన్నారు. దీనికి తోడు దిగుబడులు రాక పెట్టుబడులు చేతికందక తీవ్రంగా నష్టపోవడం జరిగుందన్నారు. రైతులు తక్కువ ఖర్చుతో ఎక్కువ దిగుబడి పొందే వైపు అడుగులు వేస్తున్నారని, నీటి వనరులు తక్కువ ఉన్నచోట తోటలు, కూరగాయాలు సాగు చేస్తూ లాభపడుతున్నరన్నారు. ఆధునిక వ్యవసాయ పద్ధతుల్లో ఒకటైన ప్లాస్టిక్ మల్చింగ్ విధానం ద్వారా నేలలోని తేమను కాపాడుకోవడం పాటు నీటిని కూడా ఆదా చేసుకోవచ్చున్నారు. ఈ విధానం రైతులకు చాలా ఉపయోగంగా ఉంటుందని రైతులకు వివరించారు. బిందు సేద్యం పద్ధతిలో కలిపి వాడితే అదనంగా 20శాతం నీరు ఆదా అవుతుందని, సూర్యరశ్మి నేరుగా కలుపు మొక్కలకు సోకకుండా చేయడం వల్ల కిరణజన్య సంయోగక్రియ జరగక సుమారు 85 శాతం వరకు కలుపును నివారించవచ్చున్నారు. మొక్కలకు వాటి జీవితకాలమంతా అనుకూల సూక్ష్మ వాతావరణ పరిస్థితులు ఏర్పడి ఏపుగా పెరిగి మంచి నాణ్యతతో అధిక దిగుబడులు పొందవచ్చుని తెలియజేశారు.భూమిలో ఎల్లప్పుడూ తేమ నిల్వ ఉండడం వల్ల నేల గుల్లబారి వేరు వ్యవస్థ బాగా వృద్ధి చెందుతుందని, దీనివల్ల నీరు, ఎరువులు భూమి లోపల పొరల్లో నుంచి కూడా మొక్కలకు అధికంగా లభ్యమవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి విష్ణు వర్ధన్, రైతు శ్రీనివాస్ రెడ్డి, తదితరులున్నారు.



సీతారాం తండాలో తీజ్ ఉత్సవాలు

నవతెలంగాణ-నంగునూరు



మంత్రి హరీష్ రావు ఆర్థిక సహాయంతో నంగునూరు మండలం గట్లమల్యాల గ్రామపంచాయతీ పరిధిలోని సీతారాం తండా మహిళలకు గురువారం రాత్రి బంజారా దుస్తులు అందజేశారు. అనంతరం తీజ్ ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏసీపీ సురేందర్ రెడ్డి, అయిఫామ్ సొసైటీ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎడ్ల సోమిరెడ్డి,సిద్దిపేట రూరల్ సీఐ చేరలు, ఎస్ఐ మోహన్ రెడ్డి సొసైటి చైర్మన్ కోల రమేష్ గౌడ్, వైస్ ఎంపీపీ రేణుక వేణుగోపాల్, ఉప సర్పంచ్ ప్రకాష్ రెడ్డి, బుద్ధి తిరుపతి, ఇంగ నరేష్, ఎర్ర బాబు, సిద్ధూ, వెంకటరెడ్డి, తిరుపతి, రాజేశం,శివరాజు, చింటూ, బన్నీ, సీతారాం తండా మహిళలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

దళితబంధు అందరికి అందించాలి

- సర్పంచ్‌ల తొత్తులకు దళితబంధు ఇవ్వడం ఏంటి

నవతెలంగాణ-జగదేవపూర్

దళిత బంధు మంజూరీలో అవకతవకలు జరిగాయని, నిజమైన లబ్దిదారులకు ఇవ్వకుండా అనర్హులకు ఇస్తున్నారని శుక్రవారం బస్వాపూర్, జంగం రెడ్డి పల్లి గ్రామానికి చెందిన దళితులు ఆయా గ్రామ పంచాయతీల వద్ద నిరసన తెలిపారు. అనంతరం జగదేవపూర్ ఎంపీడీవో శ్రీనివాస వర్మకు వినతి పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలోని దళితులకు తెలియకుండానే దళిత బంధు పేర్లు ప్రకటించడం చాలా విడ్డూరమన్నారు. నిజమైన దళితులకు దళిత బంధు అందడం లేదన్నారు. అనర్హులైన వారికి దళిత బంధు ఇవ్వడమేంటని ప్రశ్నించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కార్యక్రమానికి స్థానిక సర్పంచులు, నాయకులు అడ్డుపడి బీఆర్ఎస్ పార్టీ పరువు తీస్తున్నారన్నారు. నిజమైన లబ్దిదారులను ఎన్నుకోవాలని ప్రస్తుతం ప్రకటించిన పేర్లను తొలగించి నిజమైన లబ్దిదారుల వివరాలు సేకరించి అందించాలని తెలిపారు. సర్పంచ్‌లకు తొత్తులుగా వ్యవహరించే వారికి అందించడం సిగ్గుచేటన్నారు. ఇప్పటికైన దళితులతో మాట్లాడి నిజమైన లబ్దిదారుల జాబితా తయారు చేయాలన్నారు. లేనియెడల ఉద్యమం తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాలకు చెందిన దళిత కుటుంబాలు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





గజ్వేల్‌లో అదనపు కలెక్టర్ సుడిగాలి పర్యటన

నవ తెలంగాణ-గజ్వేల్



గజ్వేల్ మండలంలో శుక్రవారం జిల్లా అదనపు కలెక్టర్ గరిమ అగ్రవాల్ పర్యటించారు. గజ్వేల్ మండలంలోని అక్కారం, బయ్యారం, శ్రీగిరి పల్లి తదితర గ్రామాల్లో అదనపు కలెక్టర్ పర్యటించారు. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం నియమించిన అధికారుల పనితీరులు గ్రామాల వారీగా అడిగి తెలుసుకున్నారు. అధికారులు చిత్తశుద్ధితో పనిచేయాలని ఆమె సూచించారు. నూతనంగా నియమించబడ్డ క్షేత్రస్థాయి సిబ్బంది, అధికారుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. అంతేకాకుండా అభివృద్ధిపై ఆరా తీశారు. మండలంలో ఆయా గ్రామాల్లో జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించారు. గ్రామాల్లో చెత్త సేకరణ, మొక్కల పెంపకం, డంపింగ్ యార్డ్, పల్లె ప్రకృతి వనాలు, స్మశాన వాటికాలు నిర్మాణాలు పూర్తి విషయాలపై అదనపు కలెక్టర్ ఆరా తీశారు. ప్రభుత్వ పాఠశాల పనితీరును అడిగి తెలుసుకున్నారు. ఆయా గ్రామాల పర్యటన సందర్భంగా స్థానిక ప్రజాప్రతినిధులు అధికారులకు ఘన స్వాగతం పలికారు.

గ్రామపంచాయతీ భవన నిర్మాణానికి భూమి పూజ

- సుడా చైర్మన్ మారెడ్డి రవీందర్ రెడ్డి

నవతెలంగాణ-సిద్ధిపేటరూరల్

మండల పరిధిలోని రాంపూర్ నూతన గ్రామపంచాయతీ భవన నిర్మాణానికి శుక్రవారం సుడా చైర్మన్ మారెడ్డి రవీందర్ రెడ్డి భూమి పూజ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ఎస్ జి ఎఫ్ 20 లక్షల వ్యయంతో నూతన గ్రామపంచాయతీకి నిర్మాణానికి నిధులు మంజూరు చేయడం పట్ల మంత్రి హరీష్ రావుకు ప్రత్యేక ధన్యవాదాలు చేశారు .తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ముఖ్యమంత్రి కేసీఆర్ నూతన గ్రామ పంచాయతీలో ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. గ్రామపంచాయతీ ఏర్పాటుకు స్థలం దాతలు కుమ్మం అమృతమ్మ భర్త ఎల్లారెడ్డి, కుంభం చిన్న బాల్ రెడ్డి తండ్రి రాజారాం రెడ్డి, పేర్ల మీద స్థల ఇవ్వడం చాలా సంతోషకరమని వారికి ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలియజేశారు.



ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి శ్రీహరి గౌడ్, వైస్ ఎంపీపీ శేరిపల్లి యాదయ్య సర్పంచ్ ఏర్పుల బిక్షపతి, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు ఎర్ర యాదయ్య ఏఈ చారి, ఉపసర్పంచ్ విట్టల్ రెడ్డి.గ్రామ శాఖ అధ్యక్షులు తిరుపతి నాయకులు కిషన్ , రాజిరెడ్డి , ముత్యం వార్డు సభ్యులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

పాత భవన స్థలంలోనే నూతన అంబేడ్కర్ భవనం

వివాదానికి తెరదించిన ఎంపీడీఓ దమ్మని రాము

నవతెలంగాణ-బెజ్జంకి



మండల పరిధిలోని తోటపల్లి గ్రామంలో మంత్రి తన్నీరు హరీశ్ రావు మంజారీ చేసిన నూతన అంబేడ్కర్ భవన నిర్మాణంపై నెలకొన్న వివాదానికి ఎంపీడీఓ దమ్మని రాము తెరదించారు. శుక్రవారం తోటపల్లి గ్రామంలో సర్పంచ్ బోయినిపల్లి నర్సింగ రావు, దళిత సంఘాల నాయకులతో కలిసి నూతన అంబేడ్కర్ భవన నిర్మాణంపై ఎంపీడీఓ రాము సమీక్షా సమావేశం నిర్వహించారు. పురాతన అంబేడ్కర్ భవన స్థలంలో కాకుండా ఇరిగేషన్ శాఖ అధీనంలోని భూమిని నూతన అంబేడ్కర్ భవన నిర్మాణానికి కేటాయించాలనే దళిత సంఘాల నాయకులు వివాదం సృష్టించడం సరికాదని, పాత భవనాన్ని తొలగించిన స్థలంలోనే నూతన అంబేడ్కర భవన నిర్మాణం చేపడుతామని ఎంపీడీఓ రాము తెలిపారు. దీంతో దళిత సంఘాల నాయకులు సంసిద్ధత వ్యక్తం చేయడంతో గ్రామ పంచాయతీ పాలకవర్గ సభ్యులు తీర్మానం చేసి ఆమోదించారు. నూతన అంబేడ్కర్ భవన నిర్మాణానికి మంత్రి హరీశ్ రావు రూ.25 లక్షలు మంజారీ చేయడం హర్షణీయమని దళిత సంఘాల నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. ఎంపీఓ విష్ణు వర్ధన్,పీఆర్ ఏఈ సమ్మయ్య పాల్గొన్నారు.

రైతులు నకిలీ విత్తనాలతో మోసపోవద్దు

- గజ్వేల్ వ్యవసాయ అధికారి నాగరాజు

నవతెలంగాణ-గజ్వేల్

తెలంగాణ విత్తనాభివృద్ధి సంస్థ తయారుచేసిన నాణ్యమైన విత్తనాలను విత్తి రైతులు అధిక దిగుబడులు పొందాలని గజ్వేల్ అగ్రికల్చర్ ఆఫీసర్ నాగరాజు పేర్కొన్నారు. గజ్వేల్ పట్టణానికి తెలంగాణ విత్తన రథం చేరుకున్న సందర్భంగా తెలంగాణ ఆగ్రోస్ ముందు రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గజ్వేల్ అగ్రికల్చర్ ఆఫీసర్ నాగరాజు మాట్లాడుతూ రైతులకు న్యాయమైన విత్తనాలు అందించడమే తెలంగాణ విత్తన అభివృద్ధి సంస్థ లక్ష్యంగా పనిచేస్తుందని తెలిపారు. దీనిలో భాగంగా తెలంగాణ ఆగ్రోస్ కేంద్రాల్లో శుద్ధి చేసిన నాణ్యమైన విత్తలు రైతులు వినియోగించి విత్తుకోవాలని అన్నారు. అదేవిధంగా తెలంగాణ విత్తనాభివృద్ధి సంస్థ రీజినల్ మేనేజర్ కోటిలింగం మాట్లాడుతూ రైతులు నకిలీ విత్తనాల బారిన పడకుండా తెలంగాణ అభివృద్ధి సంస్థ తెలంగాణ ఆగ్రోస్ సరఫరా చేసిన విత్తనాలనే వాడి అధిక దిగుబడును పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో జ్యోతి ఫర్టిలైజర్ అండ్ కంపెనీ ప్రొప్రైటర్ రాజిరెడ్డి, తెలంగాణ ఆగ్రోస్ ప్రొప్రైటర్ పవన్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.



తహశీల్దార్‌గా హరి కిరణ్ కుమార్

నవతెలంగాణ-వర్గల్ : వర్గల్ మండల తహశీల్దార్‌గా హరి కిరణ్ కుమార్ నియమితులయ్యారు. వీరు కరీంనగర్ నుంచి బదిలీపై వచ్చారు. శుక్రవారం విధుల్లో చేరారు. గతంలో వర్గల్ తహశీల్దార్ గా విధులు నిర్వర్తించిన సతీష్ కుమార్ రాయపోల్ మండలానికి బదిలీపై వెళ్ళారు. విధుల్లో చేరిన హరి కిరణ్ కుమార్‌కి సహ ఉద్యోగులు శుభాకాంక్షలు తెలిపారు.



ఆసుపత్రి స్థలాన్ని రైతు కల్లాలకు కేటాయించాలి

నవతెలంగాణ-వర్గల్



మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం శిథిలావస్థకు చేరడంతో దానిని తొలగించారు. నూతన పది పడకల ఆసుపత్రి మంజూరు కావడంతో ఆసుపత్రి నిర్మాణ పనులను చేపట్టారు. ఆసుపత్రి ఆవరణ స్థలాన్ని రైతులకు ఇవ్వాలని శుక్రవారం వర్గల్ మాజీ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హాస్పిటల్ ఆవరణ దాదాపు 2 ఎకరాల విస్తీర్ణంలో ఉంటుందన్నారు. ఆ రెండు ఎకరాలను రైతు కల్లాలకు కేటాయిస్తే రైతులకు మేలు చేసినవారవుతారన్నారు. ఆసుపత్రి నిర్మాణానికి తహసీల్దార్ కార్యాలయం వెనుక భాగంలో ఎకరం స్థలం అందుబాటులో ఉందని, ఆ స్థలంలో ఆసుపత్రి భవన నిర్మాణం చేపట్టాలన్నారు. రైతు వేదిక ఎదురుగా రోడ్డు పై రైతులు ధాన్యం ఆరబెడుతూ ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. ధాన్యం అరబెట్టే క్రమంలో ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. దీనితో ఆసుపత్రి స్థలాన్ని రైతు కల్లాకు కేటాయించాలని కోరారు. వారి వెంట స్థానిక రైతులు, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలు





నవతెలంగాణ-సిద్దిపేట: సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 373వ జయంతి సందర్భంగా కౌండిన్య మిత్ర బృందం ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా అధ్యక్షులు బైరగోని భాస్కర్ గౌడ్ మాట్లాడుతూ బహుజనుల కోసం పోరాటం చేసిన మహావీరుడని, వారి లక్ష్యసాధన కోసం గౌడ కులస్తులు ఐక్యతతో ముందుకెళ్లాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కౌండిన్య మిత్రులు నాచగోని సత్యం గౌడ్, మంతపురి కనకయ్య గౌడ్, కోల శ్రీనివాస్ గౌడ్, బొమ్మ కంటిబాలు గౌడ్, మంతపురి రమేష్ గౌడ్,పల్లె రమేష్ గౌడ్, మేరుగు రాజు గౌడ్, కంకటి తిరుపతి గౌడ్, బూరుగు గణేష్ గౌడ్, బోల్గం భాను చందర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-సిద్దిపేట: సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతిని పురస్కరించుకొని స్థానిక సిద్దిపేట ఎన్సానపల్లి చౌరస్తాలో ఆయన విగ్రహానికి ఓబీసీ సెల్ చైర్మన్ డాక్టర్ సూర్య వర్మ పూలమాల వేసి నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మైనారిటీ సెల్ ప్రధాన కార్యదర్శి అర్షద్, డీసీసీ ప్రధాన కార్యదర్శి మున్నా, అర్బన్ ఓబీసీ మండల అధ్యక్షుడు మిద్దె ప్రసాద్, నాయకులు రాజు పాల్గొన్నారు.

నవతెలంగాణ-నంగునూరు: రాచరికపు వ్యవస్థ నీడలో జమీందార్లు, జాగీర్దాల అరాచకాలను సహించలేక కడుపుమండి కత్తి పట్టిన బహుజన వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని సొసైటి చైర్మన్ కోల రమేష్ గౌడ్, నల్లపోచమ్మ ఆలయ కమిటీ చైర్మన్ కోల మహేందర్ గౌడ్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రమైన నంగునూరులో గ్రామ గౌడ సొసైటీ అధ్యక్షులు రాజు గౌడ్ ఆధ్వర్యంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 373వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాపన్న గౌడ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దళిత, బహుజనులు ఏకమై పోరాడితేనే రాజ్యాధికారం సాధించవచ్చని నిరూపించిన గొప్ప వీరుడని కొనియాడారు. అనంతరం నంగునూరు గ్రామ గౌడ సొసైటీ నూతన కమిటీ సభ్యులను కోల రమేష్ గౌడ్ శాలువాతో సన్మానించి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నంగునూరు గ్రామ సొసైటీ ఉపాధ్యక్షులు పురుషోత్తం గౌడ్, మల్లేశం గౌడ్, ప్రధాన కార్యదర్శి కోల యాదగిరి గౌడ్,గౌడ సంఘం నాయకులు కోల రామచంద్రం గౌడ్, జాగీరు ఎల్లా గౌడ్, కోల శ్రీధర్ గౌడ్, కోల గణేష్ గౌడ్, పురుషోత్తం గౌడ్, వేణు గౌడ్, బూరుగు నర్సింలు గౌడ్, బూరుగు శ్రీనివాస్ గౌడ్, కోల భాస్కర్ గౌడ్, ముష్మీమీర్ పరశురాములు గౌడ్, సిల్వేరి కృష్ణ గౌడ్, కోల సాయిరాం గౌడ్, రంగు శ్రీనివాస్ గౌడ్, కాచగోని రాములు గౌడ్, కోల ఎల్లా గౌడ్, తాళ్లపల్లి సాయి గౌడ్ పాల్గొన్నారు.

నవతెలంగాణ-వర్గల్: మండలంలోని తునికి ఖల్సా గ్రామాలలోని తెలంగాణ తల్లి విగ్రహ ఆవరణలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి ఘనంగా నిర్వహించారు. జయంతి వేడుకల్లో భాగంగా పాపన్న చిత్రపటానికి పూలమాలలతో అలంకరించారు. పాపన్న జయంతి సందర్భంగా పాపన్నను వీరత్వం గురించి యువత కొనియాడారు. పాపన్న జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సంధ్య జానీ, గ్రామ పెద్దలు విద్య కుమార్ గౌడ్, డాక్టర్ పురుషోత్తం, గ్రామ యువకులు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-గజ్వేల్: గోల్కొండ కోటను ఏలిన గొప్ప రాజు, విప్లవ వీరుడు శ్రీ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 373వ జయంతిని పురస్కరించుకుని శుక్రవారం సబ్బుబిళ్ల మీద ఆయన చిత్రాన్ని చిత్రించి ఘన నివాళులు అర్పించారు






గజ్వేల్ పట్టణానికి చెందిన శ్రీరామకోటి భక్త సమాజం వ్యవస్థాపకుల, అధ్యక్షులు, రాష్ట్రస్థాయి కళారత్న అవార్డ్ గ్రహీత రామకోటి రామరాజు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 16వ శతాబ్దంలో మొఘల్ సామ్రాజ్య మలిదశలో దండెత్తిన విప్లవ వీరుడు, గెరిల్లా సైన్యంతో మొఘల్ సామ్రాజ్యంపై దండెత్తి వరంగల్ కోటను, గోల్కొండ కోటను జయించారన్నారు.

నవతెలంగాణ-మర్కుక్: సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ స్ఫూర్తితో బహుజన రాజ్యాన్ని స్థాపించాల్సిన అవసరం ఉందని బీఎస్పీ గజ్వేల్ నియోజకవర్గ ఇంచార్జి కొండనోళ్ళ నరేష్ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని పాములపర్తి గ్రామంలో బహుజన్ సమాజ్ పార్టీ మర్కుక్ మండలాధ్యక్షులు ఇసకంటి బాబుగారి ఆధ్వర్యంలో బహుజన చక్రవర్తి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 374 జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నిర్వహించారు. వేయిలాది మంది బహుజన విద్యార్థుల బలిదానాల మీద ఏర్పడ్డ తెలంగాణ దొర చేతుల్లో బందీ అయ్యిందన్నారు.సర్దార్ పాపన్న గౌడ్ ఏ దొరల, ఆధిపత్య వర్గ భూస్వాముల నిరంకుశత్వ పాలనకు వ్యతిరేకంగా పోరాడారో అదే పాలనను తెలంగాణ రాష్ట్రంలో కొనసాగిస్తున్నారని మండి పడ్డారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ నియోజకవర్గ కోశాధికారి మొండి కర్ణాకర్, శరదని రాము, అరుణ్, కొండనోళ్ళ వంశి, శరదని శ్రీశైలం, కర్రోళ్ల నవీన్, రాజంగారి భాను, బాలగిరి,ఇప్పలగూడెం తెడ్డు నవీన్, అనిల్ , గ్రామ నాయకులు, తదితరులున్నారు.

నవతెలంగాణ- గజ్వేల్: సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ఆశయాలను కొనసాగిస్తామని మెదక్ ఎమ్మెల్సీ డాక్టర్ యాదవ రెడ్డి అన్నారు. శుక్రవారం 373 వ జయంతి పురస్కరించుకొని గజ్వేల్ పట్టణంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. తెలంగాణలో జమీందారులను, పెత్తందారులను ఎదిరించి నిలిచారన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రాజమౌళి, ఎంపీపీ ఉపాధ్యక్షులు కృష్ణ గౌడ్, గౌడ సంఘం నాయకులు నక్క రేగొండ గౌడ్, నక్క రాములు గౌడ్, రాజా గౌడ్, వెంకట్ గౌడ్, గణేష్ గౌడు, ఆంజనేయులు గౌడ్, నాగరాజ్ గౌడ్, రామా గౌడ్, లింగం గౌడ్, శ్రీనివాస్ గౌడ్, పాల్గొన్నారు.

నవతెలంగాణ-బెజ్జంకి: మొఘలు సామ్రాజ్య చక్రవర్తి ఔరంగజేబు నిరంకుశ పాలనపై పోరాటం చేసిన కేరటం సర్దార్ పాపన్న క్షీణజ క్షీనని గౌడ సంఘ మండలాద్యక్షుడు చెప్యాల శ్రీనివాస్ గౌడ్ కొనియాడారు.శుక్రవారం మండల కేంద్రంలోని స్థానిక అంబేద్కర్ చౌరస్తా వద్ద సర్దార్ పాపన్న జయంతి వేడుకలను మండల గౌడ సంఘం అద్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పాపన్న చిత్రపటానికి గౌడ సంఘ నాయకులు పూలమాలలు వేసి కేక్ కట్ చేసి స్వీట్స్ పంపిణీ చేశారు.మండల కేంద్రంలో సర్దార్ పాపన్న విగ్రహం ఏర్పాటుకు స్థానిక ప్రజాప్రతినిధులు ప్రత్యేక చోరవచూపాలని శ్రీనివాస్ గౌడ్ కోరారు.లక్ష్మీపూర్ గ్రామంలో పాపన్న జయంతి వేడుకలను గౌడ కులస్తులు ఘనంగా నిర్వహించారు.లక్ష్మీనరసింహ స్వామి ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ బండారి రాములు,గుగ్గిల్ల ఎంపీటీసీ కొమిరే మల్లేశం,గుండారం ఉప సర్పంచ్ రాము, ఉపాధ్యాయుడు వడ్లకొండ శ్రీనివాస్,మండల గౌడ సంఘం






నాయకులు,అయా గ్రామాల గౌడ కులస్తులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-దౌల్తాబాద్: సర్దార్ పాపన్న373 జయంతి సందర్భంగా మండల కేంద్రమైన దౌల్తాబాద్‌తో పాటు పలు గ్రామాలలో సర్దార్ పాపన్న విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా గౌండ్ల సంఘ నాయకులు మాట్లాడుతూ సర్వాయి పాపన్న జీవితం యువతకు ఆదర్శంగా నిలువాలన్నారు. ఈ కార్యక్రమంలో పులి గారి రమేష్ గౌడ్, గుడ్ల నారా గౌడ్, డాకొల్ల ఆంజనేయ గౌడ్, గుడ్ల బిక్షపతి గౌడ్, దాకొల్ల మహేష్ గౌడ్, రామ గౌరి శ్రీనివాస్ గౌడ్, మలుగారి రామచంద్రం, పులిగారి శ్రీనివాస్, లోతుమడ్ల రజినీకాంత్ గౌడ్, పులి గారు నాగరాజు గౌడ్ పెద్దలు యువకులు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-బెజ్జంకి: మండల పరిధిలోని దాచారం గ్రామ పంచాయతీ కార్యలయం వద్ద సర్పంచ్ పెంటమీది శ్రీనివాస్ అధ్వర్యంలో శుక్రవారం సర్దార్ పాపన్న జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి పాపన్న చిత్రపటానికి పూలమాలలు వేసి నివాలర్పించారు. గ్రామంలోని గౌడ కులస్థులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-సిద్దిపేట అర్బన్: తొలి తెలంగాణ వీరుడు బహుజన చక్రవర్తి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 373 జయంతి సందర్భంగా సిద్దిపేట నియోజకవర్గ గౌడ జర్నలిస్ట్ యూనియన్ ఆధ్వర్యంలో శుక్రవారం సిద్దిపేట జిల్లా కేంద్రంలోని ఏన్సాన్పల్లి రోడ్డు చౌరస్తాలో గల పాపన్న గౌడ్ విగ్రహానికి పూలమాలలువేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా గౌడ జర్నలిస్టు యూనియన్ అధ్యక్షుడు మరుపల్లి స్వామి గౌడ్ గౌరవ అధ్యక్షుడు రంగదాంపల్లి శ్రీను తో కలిసి మాట్లాడారు. తెలంగాణలో సుమారు 300 ఏళ్ల క్రితమే బహుజనులందరినీ ఏకం చేసి గోల్కొండ రాజ్యాన్ని స్థాపించిన బహుజన చక్రవర్తి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు జే. నరేష్ గౌడ్ సాయి గౌడ్ ఆర్గనైజర్ బి. శ్రీనివాస్ గౌడ్ దూలం స్వామి గౌడ్ నాయకులు రాము గౌడ్ బాలకిషన్ గౌడ్ రజనీకర్ గౌడ్ రాకేష్ గౌడ్ పాల్గొన్నారు.

నవతెలంగాణ-సిద్దిపేట కలెక్టరేట్: సబ్బండ వర్గాలకు రాజకీయ సామాజిక సమానత్వం కోసం సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ చేసిన కృషి చరిత్రలో నిలిచి పోయిందని జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి కొనియాడారు. శుక్రవారం సమీకృత జిల్లా కార్యలయ సముదాయంలో జిల్లా బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో శ్రీ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 373 వ జయంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. విశ్వ కీర్తి పొందిన ఆయన గొప్పదనాన్ని స్మరించుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం జయంతి వేడుకలను అధికారికంగా నిర్వహిస్తుం దని తెలిపారు. బిసి సంక్షేమ శాఖ అధికారి మురళి, కలెక్టరేట్ ఏవో అబ్దుల్ రెహమాన్, బీసీ సంఘం నాయకులు పాల్గొన్నారు

నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్: హుస్నాబాద్ మండలంలోని పొట్లపల్లి గ్రామంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 373 వ జయంతి ఉత్సవాలను తెలంగాణ గౌడ చైతన్య ఐక్య సాధన సమితి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఐక్య సాధన సమితి అధ్యక్షులు మార్క అనిల్ గౌడ్ మాట్లాడుతూ నైజాం క్రూరత్వ పాలనకు, నియంతృత్వ






విధానాలకు వ్యతిరేకంగా నిలబడి సబండ వర్గాలను ఏకం చేశారన్నారు. హుస్నాబాద్ ఎంపీపీ లకావత్ మానస, సర్పంచ్ దేవసాని సుశీల, మండల కో ఆప్షన్ సభ్యులు సయ్యద్ సలీం, సుశీల,మార్క చంద్రయ్య గౌడ్, పాకాల శ్యాంసుందర్ గౌడ్, రంగు తిరుపతి గౌడ్, చెప్యాలా మల్లయ్య గౌడ్, కానుగుల మోహన్, సబ్బని వెంకటేశం, బత్తిని వెంకటరాజ్యం, వన్నోజు శ్రీధర్, గద్దపాక రాజిరెడ్డి, మార్క శ్రీనివాస్, జాగిరి శ్రీనివాస్, కలపెల్లి నారాయణ పాల్గొన్నారు.

నవతెలంగాణ-తొగుట: తెలంగాణ తొలి బహుజన విప్లవ వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని గౌడ సంఘం నాయకులు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో బహుజన సంఘల ఆధ్వర్యంలో సర్వాయి పాపన్న గౌడ్ చిత్రపటానికి పూలమాల వేసి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ గడ్డ మీద మూడు వందల సంవత్సరాల క్రితమే మొఘల్ సామ్రాజ్యానికి వ్యతిరేకంగా పోరాడిన వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతి థిగా పచ్చిమడ్ల నర్సింగ్ గౌడ్ (తూంకుంట 11వ వార్డు కౌన్సిలర్)కృష్ణ గౌడ్, ఐలిగొండ చంద్ర శేఖర్ గౌడ్, బండారు రమేష్ గౌడ్, అఖిల్ గౌడ్, రమేష్, అనిల్,అరుణ్,మరుపల్లి మల్లేశం గౌడ్,మరుపల్లి సురేష్ గౌడ్,రాకేష్ గౌడ్,మరుపల్లి సాయికుమార్ గౌడ్,మరుపల్లి రమేష్ గౌడ్,బట్టికడి సురేష్ గౌడ్ రాజశేఖర్,కంచర్ల అక్షయ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-కొండపాక: బహుజనుల పోరాటయోధుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని ఎమ్మెల్సీ యాదవ రెడ్డి , ఎఫ్‌డీసీ చైర్మెన్ వంటెరు ప్రతాప్ రెడ్డిలు అన్నారు. సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలను మండల కేంద్రమైన కొండపాక దుద్దెడ కుకునూర్ పల్లి గ్రామాలలో ఘనంగా నిర్వహించారు. కుకునూరు పల్లి గ్రామంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహాన్ని ఆవిష్కరించారు. వారు మాట్లాడారు. సర్దార్ సర్వాయి పాపన్న కిలాషాపుర్ కోటను కేంద్రంగా చేసుకొని నాటి మొగల్ రాజుల అరాచకాలపై దండెత్తిన మహావీరుడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి మెదక్ జిల్లా డి సి సి బి బ్యాంకు చైర్మన్ చిట్టి దేవేందర్ రెడ్డి, ఎం పి పి ర్యాగల్ల సుగుణ దుర్గయ్య , వైస్ ఎం పి పి దేవి రవీందర్, మండల ఎంపిటిసిల ఫోరం మండల అధ్యక్షుడు చింతల సాయిబాబా గౌడ్, పాక్స్ వైస్ చైర్మెన్ పిప్మ అమరెందర్,టి స్ ఈజి ఎస్ స్టేట్ కౌన్సిల్ మెంబర్ కోల సద్గుణ రవీందర్, స్థానిక సర్పంచ్ పోల్కంపల్లి జయంతి నరెందర్, కొండపాక సర్పంచ్ చిట్టి మాధురి ఉప సర్పంచ్ బాల గౌడ్, ఎం పి పి టి,సి భూములు గౌడ్, కొండపాక ఉప సర్పంచ్ ఆరె భాస్కర్ గౌడ సంఘం సభ్యులు సింగాటం రాములు మంచాల కనక రాములు సింగారం యాదయ్య గౌడ్ కొడకండ్ల బిక్షపతి గౌడ్ నరసింహులు మారమైన రాములు అంబటి కిషన్ గౌడ్ కొడకండ్ల బాలరాజు బొద్దుల రామకృష్ణయ్య కొడకండ్ల కనకరాజు రామకృష్ణారెడ్డి వివిధ గ్రామాల సర్పంచ్ లు ప్రజా ప్రతినిధులు, కుకునూర్‌పల్లి గౌడ సంఘం సభ్యులు, గౌడ యువజన సంఘ సభ్యులు పాల్గొన్నారు.

బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి సర్వాయి పాపన్న గౌడ్



















నవ తెలంగాణ-నర్సాపూర్

బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి ఉత్సవాలు నర్సాపూర్ పట్టణంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని ఎన్జీవోస్ కాలనీ నుంచి నర్సాపూర్ గౌడ సంఘం ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ నర్సాపూర్ బస్టాండు రోడ్డు మీదిగా సాగి సంగారెడ్డి మార్గంలోని సర్వాయి సర్దార్ పాపన్న గౌడ్ విగ్రహం వరకు ర్యాలీ కొనసాగింది. ఈ ర్యాలీలో పాపన్న గౌడ్ ఆశయాలను సాధిద్దాం అంటూ నినాదాలు చేస్తూ పెద్ద ఎత్తున గౌడ కులస్తులు భారీ ర్యాలీని నిర్వహించారు. అనంతరం సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా గౌడ సంఘం అధ్యక్షులు దుర్గాప్ప గారి అశోక్ గౌడ్, వాల్ దాస్ మల్లేష్ గౌడ్‌లు మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం ఎన్నో పోరాటాలు చేసి వీర యోధుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని కొనియాడారు. గౌడ సంఘం నాయకులు ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఈ వేడుకల్లో పార్టీలకతీతంగా గౌడ సంఘం నాయకులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం నాయకులు శ్రీనివాస్ గౌడ్, రామకృష్ణ గౌడ్,, శ్రీనివాస్ గౌడ్ ,రమేష్ గౌడ్, ఆంజనేయులు గౌడ్, సత్యం గౌడ్, దేవా గౌడ్ ,సురేష్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-నార్సింగి

గౌడ సంఘం ఆధ్వర్యంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 373వ జయంతి ఉత్సవాలు మెదక్ జిల్లా గౌడ సంఘం అధ్యక్షుడు మాజీ వైస్ ఎంపిపి ఆకుల మల్లేష్ గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నార్సింగి ఎస్.ఐ అహ్మద్ మోహిఉద్దిన్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మల్లేష్ మాట్లాడుతూ గోల్కొండ కోటపై జెండా ఎగరేసిన బహుజన వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి ఉత్సవాలను సీఎం కేసీఆర్ గత సంవత్సరం నుంచి అధికారికంగా నిర్వహించడం అభినందనీయమన్నారు. సమైక్య రాష్ట్రంలో తెలంగాణ పోరాట వీరులను అప్పటి ప్రభుత్వాలు గుర్తింపు ఇవ్వలేదని గుర్తు చేశారు. బడుగు బలహీనర్గాల ఆత్మ గౌరవం కోసం పోరాడిన సర్దార్ పాపన్న గౌడ్‌ను ఆయన పోరాట పటిమను పౌరుషాన్ని అందరూ ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఆయన ఆశయాలు ముందు తరాలకు తెలియ జేయడం అందరి బాధ్యత అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మల్లేష్ గౌడ్, ఎస్ఐ అహ్మద్‌తో పాటు ఎంపీటీసీ ఆకుల సుజాత మల్లేష్ గౌడ్, ప్రిధ్వి రాజ్ గౌడ్, శంకర్ గౌడ్, స్వామి గౌడ్, సిద్ధా గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-హవేలీ ఘనాపూర్

సర్దార్ సర్వాయి పాపన్న ఆశయాలను కొనసాగిస్తామని బూరుగుపల్లి గ్రామ గౌడ సంఘం నాయకులు అన్నారు. సర్దార్ సర్వాయి పాపన్న జయంతి సందర్భంగా శుక్రవారం మండల పరిధిలోని బూరుగుపల్లి గ్రామంలో సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహ ప్రతిష్టను గౌడ సంఘం ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బూరుగుపల్లి గ్రామ గౌడ సంఘం నాయకులు సర్దార్ సర్వాయి పాపన్న 373 వ జయంతి ఉత్సవాల్లో ఆయన విగ్రహ ప్రతిష్టకు పూలమాలు జెండా ఎగురవేసి ఘనంగా జయంతి వేడుకలు నిర్వహించారు అనంతరం వారు మాట్లాడుతూ బహుజన రాజ్యాధికారం కోసం సర్వాయి పాపన్న వారసులుగా ఆయన ఆశయ సాధనకు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం అధ్యక్షులు పడమటి శ్రీనివాస్ గౌడ్, సభ్యులు సిద్ధగిరి గౌడ్, రవీందర్ గౌడ్,దుబ్బల శ్రీనివాస్ గౌడ్, నర్సా గౌడ్, సిద్ధ గౌడ్ రామస్వామి గౌడ్, సురేందర్ గౌడ్, సాయ గౌడ్, అంజ గౌడ్ తదితరులు, పాల్గొన్నారు.

నవతెలంగాణ-చిలిపిచేడ్

మండల కేంద్రంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో సర్దార్ సర్వాయి పాపన్న జయంతి ఉత్సవాలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల గౌడ సంఘం నాయకులు మాట్లాడుతూ సర్దార్ సర్వాయి పాపన్న దేశంలో బహుజనుల కోసం పోరాటం చేసిన మొట్టమొదటి నాయకుడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో అంతారం సర్పంచ్ అశోక్ గౌడ్, మండల గౌడ సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ గౌడ్, కిష్టా గౌడ్,సుధాకర్ గౌడ్, యాదా గౌడ్,రామా గౌడ్,రమేష్ గౌడ్,రాజా గౌడ్,శివ గౌడ్,శ్రీనివాస్ గౌడ్,నవాజ్ గౌడ్,యాదా గౌడ్,యాదా గౌడ్,వేణు గౌడ్,సంపత్ గౌడ్,నవీన్ గౌడ్, ఈశ్వర్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

నవ తెలంగాణ-టేక్మాల్

సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 373వ జయంతి పురస్కరించుకుని మండల కేంద్రంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మూడు వందల ఏళ్ల క్రితమే మొఘల్ సామ్రాజ్యాన్ని భూస్థాపితం చేసి బహుజన వర్గాల కోసం పోరాటం చేసిన ధీరుడని కొనియాడారు. సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ గారి జయంతి సందర్భంగా వారికి ఘన నివాళులు అర్పించారు ఆయన ఆశయాలను అడుగు జాడల్లో నడవాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల గౌడ సంఘం నాయకులు కోటగిరి భూమగౌడ్, మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు భక్తుల వీరప్ప, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నిమ్మ రమేష్,నవ్య భారతి యువజన సంఘం అధ్యక్షుడు భాస్కర్,అందోల్ నియోజకవర్గ యువజన సంఘాల కన్వీనర్ సంగమేశ్వర్ గౌడ్, మండల పరిధిలోని వివిధ గ్రామాల గౌడ సంఘం నాయకులు అనిల్ గౌడ్, మనోహర్ గౌడ్, సత్యం గౌడ్, తుకారాం గౌడ్, రాజేష్ గౌడ్, అంజగౌడ్, రాజేశ్వర్ గౌడ్, రమేష్ గౌడ్,శివగౌడ్, సంతోష్ గౌడ్, మురళి గౌడ్,విట్ఠల్ గౌడ్, శ్రీకాంత్ గౌడ్, రమేష్ గౌడ్,వెంకట్ గౌడ్, నగేష్ గౌడ్, బహుజన నాయకులు భక్తుల కిషోర్,బోట్ల సత్యం, నరేందర్,సంగయ్య,శివ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-పెద్ద శంకరంపేట్

పెద్ద శంకరంపేటలోని ఎంపీడీవో కార్యాలయంలో శుక్రవారం సర్దార్ పాపన్న గౌడ్ మహారాజ్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పేట ఎంపీపీ జంగం శ్రీనివాసతో పాటు పలువురు ప్రజా ప్రతినిధులు సర్దార్ పాపన్న గౌడ్ మహారాజ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి ఆయన చేసిన సేవలు గురించి కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ జంగం శ్రీనివాస్ మండల బి.ఆర్.ఎస్ పార్టీ అధ్యక్షులు మురళి పంతులు. ఎంపిటిసి వీణ సుభాష్ గౌడ్, నాయకులు సురేష్ గౌడ్, రామకృష్ణ గౌడ్ ప్రవీణ్ గౌడ్, సతీష్ గౌడ్ విట్టల్ గౌడ్ శంకర్ గౌడ్ భాను గౌడ్ సురేందర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-చేగుంట

చేగుంట పట్టణ కేంద్రంలోని మెదక్ రోడ్‌లో శుక్రవారం గాంధీ చౌరస్తా వద్ద సర్దార్ సర్వర్ పాపన్న 373 వ జయంతి వేడుకలను గౌడ సంఘం నాయకులు ఘనంగా నిర్వహించారు. పాపన్న చిత్రపటానికి పూలమాలవేసి, ఆ మహనీయుడి ఆశయాలు కొనసాగిస్తామని నినాదాలు చేశారు. ఈ సందర్భంగా జాతీయ ప్రధాన కార్యదర్శి కొండపురం బాలరాజ్ గౌడ్, రాష్ట్ర కార్యదర్శి బుచ్చన్న గారి కిషన్ గౌడ్, మెదక్ జిల్లా అధ్యక్షులు బట్టి అంజాగౌడ్‌లు మాట్టాడుతూ గోల్కొండ చక్రవర్తికి వ్యతిరేకంగా పోరాడి కోటాను ఏలిన ఏకైక వీరుడు తెలంగాణ యోధుడు సర్దార్ పాపన్న అని కొనియాడారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సర్దార్ సర్వాయి పాపన్న జయంతి ఉత్సవాలను అధికారికంగా నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు మ్యార బోయిన స్వామి, రాష్ట్ర ప్రచార కార్యదర్శి సంగీతం నరస గౌడ్, రాష్ట్ర కార్యదర్శి బుచ్చన్న గారు కిషన్ గౌడ్, జిల్లా ఉపాధ్యక్షులు జనగామ యాదగౌడ్, జిల్లా కార్యదర్శి గోకని జగన్ గౌడ్, మెదక్ జిల్లా అధ్యక్షులు బట్టి అంజయ్య గౌడ్, మండల ప్రధాన కార్యదర్శి కంచర్ల సిద్ధరాములు గౌడ్, సభ్యులు రాపాకుల ఎల్లా గౌడ్, తీగల యాదగౌడ్ మహారాజ్ శ్రీనివాస్ గౌడ్ నడుం వెంకట్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-వెల్దుర్తి

మండల కేంద్రంలోని రేణుక ఎల్లమ్మ దేవాలయం ప్రాంగణంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం సర్దార్ పాపన్న జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. సర్దార్ పాపన్న చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు అంతకుముందు దేవాలయ ప్రాంగణం నుంచి భాజ భజంత్రాల మధ్య ప్రధాన రహదారి గుండా అంబేద్కర్ చౌరస్తా మీదుగా భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం దేవాలయం వద్దకు చేరుకొని చిత్రపటానికి పూలమాల వేసిన నివాళు లు అర్పించారు . ఈ సందర్భంగా వైస్ ఎంపీపీ సుధాకర్ గౌడ్, మాజీ మార్కెటింగ్ వైస్ చైర్మన్ కోదండ కృష్ణ గౌడ్, పిఎసిఎస్ డైరెక్టర్ కృష్ణ గౌడ్, నరేందర్ గౌడ్‌లు మాట్లాడారు. బడుగు బలహీన వర్గాల కోసం పోరాడిన వ్యక్తి పాపన్న అని కొనియాడారు. ఆయన ఇచ్చిన ధైర్యం స్ఫూర్తిని ముందుకు తీసుకెళ్లాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ అశోక్ గౌడ్ శివ గౌడ్ ముత్త గౌడ్ శేఖర్ గౌడ్ దుర్గా గౌడ్ నరసింహ గౌడ్, సత్యనారాయణ గౌడ్, శ్రీనివాస్ గౌడ్ చిరంజీవి గౌడ్ శ్రీనివాస్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-నిజాంపేట

మండల కేంద్రంలోని నూతన బస్ స్టాప్ సమీపంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 373 వ జయంతి వేడుకలను శుక్రవారం గౌడ సంఘ సభ్యుల ఆధ్వర్యంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లు అర్పించారు. ఈ సందర్భంగా గౌడ కులస్తులు మాట్లాడుతూ గోల్కొండ కోటపై బహుజన జెండాను ఎగరవేసిన ధీరుడుమొగల్ పాలకులను ఎదిరించిన వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని కొనియాడారు. ఆయన జయంతి వేడుకలు చేసుకోవడం గొప్ప విషయమని, ఆయన ఆశయ సాధనలను కొనసాగిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘ సభ్యులు బజారుసిద్ధ గౌడ్,బజారు స్వామి గౌడ్,బజాజ్ శ్రీనివాస్ గౌడ్,తిరుమల గౌడ్, చిరంజీవి గౌడ్, వెల్దుర్తి నారా గౌడ్, భూమా గౌడ్, నారా గౌడ్,జీడి.యాద గౌడ్, ఎల్.రాములు గౌడ్, బజారు వెంకట్ గౌడ్, కన్నాపురం బాగుల్ గౌడ్,వెల్దుర్తి శ్రీకాంత్ గౌడ్,జీడీ.చంద్రకాంత్ గౌడ్, వెల్దుర్తి వెంకటేష్ గౌడ్,బజార్ ప్రణయ్ గౌడ్,రైతు సమన్వయ సమితి కోఆర్డినేటర్ చంద్రయ్య,గౌడ కులస్తులు పాల్గొన్నారు.

నవతెలంగాణ



కొడుకుల వైద్యానికైన అప్పు తీర్చలేక..

పురుగుల మందు తాగి వ్యక్తి మృతి

నవతెలంగాణ-దుబ్బాకరూరల్

ఇద్దరి కొడుకుల వైద్యానికైన అప్పు తీర్చలేక మద్యంలో గుర్తు తెలియని పురుగుల మందు కలుపుకొని గత నెలలో ఆత్మహత్యాయత్నం చేసిన ఓ వ్యక్తి.. చికిత్స పొందుతూ పరిస్థితి విషమించి గురువారం మృతి చెందాడు. ఈ ఘటన దుబ్బాక మండలంలో జరిగింది. దుబ్బాక ఎస్ఐ వి.గంగరాజు తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని తిమ్మాపూర్ గ్రామానికి చెందిన మహ్మద్ ఇలియాస్(40) ట్రాన్స్ కో విభాగంలో జూనియర్ లైన్ మెన్‌గా బొప్పపూర్ లో పని చేస్తున్నాడు. ఆయనకు కూతురు, ఇద్దరు కుమారులుండగా.. ఈ మూడేళ్లుగా ఇద్దరు కొడుకులు నరాల బలహీనత వ్యాధితో బాధపడుతున్నారు. దీంతో అప్పులు చేసి వైద్యం చేయించినా ఫలితం లేకుండా పోయింది. ఒకరి తర్వాత ఒకరు ఇద్దరు కుమారులు చనిపోయారు. దీంతో బెంగపెట్టికున్న అతడు.. అప్పులు తీర్చలేక మార్గం తెలియక మద్యానికి బానిసయ్యాడు. తీవ్ర మనస్తాపంతో గత నెల 23న మద్యంలో గుర్తు తెలియని పురుగుల మందు కలుపుకుని తాగి చనిపోతున్నానంటూ.. దుద్దెడలో ఉంటున్న తన బావ షాదుల్‌కి ఫోన్ చేసి చెప్పాడు. వెంటనే షాదుల్ తన బామ్మర్ది ఇంట్లో కిరాయి ఉంటున్న నజీర్ అహ్మద్‌కి ఫోన్ చేసి విషయం చెప్పాడు. నజీర్ వెంటనే ఇలియాస్ బాబాయి నసిరొద్దిన్‌తో కలిసి చూడగా ఆత్మహత్యకు పాల్పడినట్టు గుర్తించి ఇలియాస్‌ని తిమ్మాపూర్ ప్రభుత్వ ఆస్పత్రి కి తీసుకెళ్లారు. అక్కడి నుండి సిద్దిపేట ఏరియా ఆస్పత్రి తదుపరి మెరుగైన చికిత్స కోసం హైద్రాబాద్ లోని నిమ్స్‌ఆస్పత్రికి తరలించగా... 20 రోజులుగా చికిత్స పొందుతూ గురువారం మధ్యాహ్నం మృతి చెందాడు. మృతుడి బాబాయ్ నసిరొద్దిన్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్టు పోలీసులు తెలిపారు. సిద్దిపేట ప్రభుత్వ ఆస్పత్రిలో పోస్టుమార్టం అనంతరం మృతదేహాన్ని కుటుంబీకులకు అప్పగించామని ఎస్ఐ గంగ రాజు తెలిపారు



శరణతత్వప్రవచన మహోత్సవాలు ఆరంభం.

నవతెలంగాణ-జహీరాబాద్

శ్రావణమాసం పురస్కరించుకొని జహీరాబాద్ లింగాయత్ సమాజ్ ఆధ్వర్యంలో శరణ తత్వ ప్రవచన మహోత్సవాలను శుక్రవారం సాయంత్రం స్థానిక శ్రీ బసవేశ్వర ఫంక్షన్ హాల్‌లో ఉమ్మడి మెదక్ జిల్లా డీసీఎంఎస్ చైర్మెన్ యం.శివకుమార్ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. శ్రీ బసవ ధ్యాన మందిరం మైసూర్‌కు చెందిన ప్రముఖ ప్రవచన కారులు పూజ్య శ్రీ బసవలింగ మూర్తి తన మొదటి రోజు ప్రవచన కార్యక్రమంలో మాట్లాడుతూ.. మానవుల చుట్టూ ఆవరించిన ఆది దైవిక ,ఆది భౌతిక మరియు ఆధ్యాత్మిక అనే తాపత్రయముల నుండి ఉపశమనం పొందడానికి ఇలాంటి ప్రవచన మహోత్సవాలు ఎంతగానో దోహదపడతాయన్నారు. నెల రోజుల పాటు కొనసాగనున్న ఈ శరణ తత్వ ప్రవచన మహోత్సవాల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని సమాజ్ అధ్యక్ష, కార్యదర్శులు శ్రీ రాజశేఖర్ శెట్కార్, శ్రీ సుభాష్‌లు కోరారు.



రూ.20 లక్షల సీసీరోడ్డు పనుల ప్రారంభం

నవతెలంగాణ-హుస్నాబాద్‌రూరల్

హుస్నాబాద్ మండలంలోని పొట్లపల్లిలో శ్రీ రాజరాజేశ్వర దేవాలయం చుట్టూ రూ.20 లక్షలతో చేపట్టే నిర్మాణ పనులను హుస్నాబాద్ ఎంపీపీ లకావత్ మానస సుభాష్ శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ హుస్నాబాద్‌లోని శ్రీ రాజరాజేశ్వర ఆలయం అభివృద్ధికి ఎమ్మెల్యే సతీష్ కుమార్ ఎంతో కృషి చేస్తున్నాడన్నారు.కార్యక్రమంలో సర్పంచ్ దేవసాని సుశీల, మార్క్ అనిల్‌గౌడ్,శ్యాంసుందర్, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

గజ్వేల్ చేరిన తెలంగాణ విత్తన రథం

- రైతులు నకిలి విత్తనాలతో మోసపోవద్దు
- టీఎస్ విత్తన సంస్థ తయారు చేసిన విత్తనాలను వాడి అధిక దిగుబడును పొందాలి
- గజ్వేల్ వ్యవసాయ అధికారి నాగరాజు

నవతెలంగాణ-ప్రజ్ఞాపూర్



తెలంగాణ విత్తనాభివృద్ధి సంస్థ తయారుచేసిన నాణ్యమైన విత్తనాలను విత్తి రైతులు అధిక దిగుబడులు పొందాలని గజ్వేల్ అగ్రికల్చర్ ఆఫీసర్ నాగరాజు అన్నారు. శుక్రవారం గజ్వేల్ పట్టణానికి తెలంగాణ విత్తన రథం చేరుకున్నది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గజ్వేల్ తెలంగాణ ఆగ్రోస్ ముందు రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించమన్నారు. రైతులకు న్యాయమైన విత్తనాలు అందించడమే తెలంగాణ విత్తన అభివృద్ధి సంస్థ లక్ష్యంగా పనిచేస్తుందని తెలిపారు. దీనిలో భాగంగా తెలంగాణ ఆగ్రోస్ కేంద్రాల్లో శుద్ధి చేసిన నాణ్యమైన విత్తనాలు రైతులు వినియోగించి విత్తుకోవాలన్నారు. అదేవిధంగా తెలంగాణ విత్తనాభివృద్ధి సంస్థ రీజినల్ మేనేజర్ కోటిలింగం మాట్లాడుతూ.. రైతులు నకిలీ విత్తనాల బారిన పడకుండా తెలంగాణ అభివృద్ధి సంస్థ తెలంగాణ ఆగ్రోస్లకు సరఫరా చేసిన విత్తనాలనే వాడి అధిక దిగుబడును పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో జ్యోతి ఫర్టిలైజర్ అండ్ కంపెనీ ప్రొప్రైటర్ రాజిరెడ్డి, తెలంగాణ ఆగ్రోస్ ప్రొప్రైటర్ పవన్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

బీసీ కులగణన చేపట్టకపోవడం సిగ్గుచేటు



నవతెలంగాణ-తొగుట

బీజేపీ ఆధ్వర్యంలోని కేంద్ర ప్రభుత్వం బీసీల జన గణనన చేపట్టకపోవడం సిగ్గు చేటని బామ్‌సేఫ్ కేంద్ర కమిటి సభ్యులు డాక్టర్ నాగెళ్ళి కుమార్ అన్నారు. మండల కేంద్రంలో బామ్ సెఫ్ పదో మహసభల సందర్భంగా శుక్రవారం కరపత్రాలను విడుదల చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. దేశంలో పశవుల లెక్కలు తీసే బీజేపీ.. దేశ జనాభా మెజారిటీ ప్రజలైన బీసీల కుల గణన చేపట్టకుండా రాజ్యాంగాన్ని ఉల్లంఘిస్తున్నదని విమర్శించారు. బీసీల జన గణన చేపట్టబోమని సాక్షాత్తు దేశ ప్రధాని సుప్రీంకోర్టులో అపిడివిట్ వేయడం ఏమిటని ప్రశ్నించారు. ఈ నెల 27న హైదరాబాదు సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగే బామ్ సెఫ్ మహసభలను విజయవంతం చేయాలని కోరారు. బహుజన ముక్తి పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.శంకర్ మాట్లాడుతూ.. తోగుట మండలంలో నేటి వరకు దళిత బంధు పథకం లబ్దిదారుల ఎంపిక పక్రియ ప్రారంభించకపోవడం సరి కాదన్నారు. లబ్దిదారుల ఎంపిక పక్రియ వెంటనే ప్రారంభించా లని డిమాండ్ చేశారు. దళితుల ఆర్థిక అభివృద్ధికి దళిత బంధు పథకం ఎంతో దోహదం చేస్తుందని.. ఈ పథకాన్ని పారదర్శకంగా అమలు చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో అఖిల భారత యాదవ మహసభ జిల్లా ప్రధాన కార్యదర్శి పాతుకుల వెంకటేశం, డిబిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి బ్యాగరి వేణు,యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

అవినీతిపరుడైన ముత్తిరెడ్డిని తరిమికొట్టాలి

- బీజేవైఎం సిద్దిపేట జిల్లా అధ్యక్షులు డాక్టర్ బొంగోని సురేష్ కుమార్ గౌడ్

నవతెలంగాణ-మద్దూరు



జనగామ నియోజకవర్గ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి అవినీతిపరుడు అని.. అతన్ని వెంటనే నియోజకవర్గం నుండి తరిమికొట్టాలని బీజేవైఎం సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు డాక్టర్ బొంగోని సురేష్ కుమార్ గౌడ్ అన్నారు. మద్దూరు మండల కేంద్రంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. జనగామ నియోజకవర్గంలో టిఆర్ఎస్ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరి ఆగడాలు శృతిమించాయన్నారు. ఇక్కడ ప్రజలందరూ ఎమ్మెల్యేగా ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డిని గెలిపిస్తే జనగామ నియోజక వర్గంలోని ప్రతి మండలంలో తన అనుచరులను పెట్టుకొని రైతుల, దళితుల దగ్గర దళితబంధు కోసం, బీసీ బంధు కోసం, గృహలక్ష్మి నిర్మాణం కోసం ఒక్కొక్కరి దగ్గర రూ.50 వేల నుంచి 5 లక్షల రూపాయల వరకు వసూలు చేశారని ఆరోపించారు. పేద ప్రజల వద్ద వసూలు చేసిన పైసలు అన్నిటిని కూడా తిరిగి వారికి చెల్లించాలని లేని పక్షంలో బీజేపీ ఆధ్వర్యంలో ప్రతి గ్రామ గ్రామానికి తిరిగి బాధితుల పక్షాన నిలబడతామన్నారు. అదేవిధంగా నియోజకవర్గ వ్యాప్తంగా బీజేవైఎం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నిరుద్యోగ భృతి చెల్లించాలని ఈనెల 22న చేర్యాల కేంద్రంలో రాస్తారోకో నిర్వహిస్తామన్నారు. జనగామ నియోజకవర్గంలోని ప్రతి గ్రామం నుండి యువకులందరినీ ఏకం చేసి పెద్ద ఎత్తున భారీ బహిరంగ సభ ఏర్పాటు చేస్తామన్నారు. కార్యక్రమంలో బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి మూకు ఉదయ రెడ్డి, బీజేవైఎం మండల అధ్యక్షులు యామ శ్రీకాంత్, మాచర్ల ప్రవీణ్ గౌడ్, మండల కార్యదర్శి బాలకృష్ణ, దళిత బొత్స అధ్యక్షుడు శివ చింతల రాజు, రాజు స్వామి, పంమేష్, ప్రశాంత్, చందు, భరత్ శ్రీనివాస్ సంతోష్, సిద్ధులు, గణేష్ యాదవ్, అంజయ్య తదితరులు పాల్గొన్నారు

ఉచిత వైద్య శిబిరం అభినందనీయం

నవతెలంగాణ-రాయపోల్



పేద ప్రజల కోసం ఉచితంగా మెగా వైద్య శిబిరం ఏర్పాటు చేయడం అభినందనీయమని బీఆర్ఎస్ మండల సీనియర్ నాయకులు కొండారి గణేష్ అన్నారు. రాయపోల్ మండలం రాంసాగర్ గ్రామంలో మేడ్చల్ మెడిసిటీ ఆస్పత్రి ఆధ్వర్యంలో ఉచితంగా మెగా వైద్య శిబిరాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. వర్షాకాలం దృశ్య సీజనల్ వ్యాధుల పట్ల ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలన్నారు. వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు చుట్టుపక్కల పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు.వైద్యులు బిపి, షుగర్, జ్వరం, మోకాళ్ళ నొప్పులు, దగ్గు లాంటి తదితర వ్యాధులకు పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేశారు. ఉచిత వైద్య శిబిరం ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ రాజిరెడ్డి, కొండారి రమేష్,రాజు సత్యనారాయణ గౌడ్, రమేష్, మెడిసిటీ వైద్యులు రఘురామ్, ప్రదీప్, అఫ్రీన్, ఇమ్రాన్, సుధాకర్, నాగార్జున తదితరులు పాల్గొన్నారు.



హామీలను మరిచిన బీఆర్ఎస్ సర్కారుకు గుణపాఠం చెప్పాలి

నవతెలంగాణ-రాయపోల్

రాష్ట్రంలో గత రెండు పర్యాయాలు అధికారంలోకి వచ్చిన బీఆర్ఎస్ ఎన్నో హామీలను ఇచ్చి గద్దనెక్కిందని.. కానీ ఆ హామీలను అమలుపరచడంలో కేసీఆర్ ప్రభు త్వం విఫలమైందని కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షులు తప్పేట సుధాకర్ ఆరోపించారు. రాయపోల్ మండలం తిమ్మక్‌పల్లిలో కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీని శుక్రవారం ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి ఆదేశాల మేరకు గ్రామ కమిటీలు వేసి పార్టీకి పూర్వ వైభవం తీసుకురావడానికి కృషి చేస్తున్నామన్నారు. ఎన్నికలు రాగానే కొత్త కొత్త పథకాలను ప్రకటించడం.. ఎన్నికలు అయిపోగానే ఆ పథకాల ఊసే లేకుండా మరిచిపోవడం కేసీఆర్‌కి అలవాటే అన్నారు. గత ఎన్నికల్లో నిరుపేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు పూర్తి ఉచితంగా ఇస్తామని.. అనంతరం స్థలం ఉన్నవారికి ఐదు లక్షల రూపాయలు ఇచ్చి ఇల్లు నిర్మించుకోవడానికి ఆర్థిక సాయం చేస్తామని ప్రకటించారన్నారు. కానీ ప్రస్తుతం ఖాళీ స్థలం ఉన్న వారికి మూడు లక్షలు ఇచ్చి ఇంటి నిర్మాణం చేసుకోవాలని చెబుతూ.. కేవలం మూడు రోజులు దరఖాస్తు సమయం ఇచ్చి పేదలకు ఇల్లు నిర్మించుకునే అవకాశం లేకుండా చేశారన్నారు. ప్రభుత్వానికి ఆదాయం వచ్చే వైన్స్ టెండర్లకు దరఖాస్తు చేసుకోవడానికి మాత్రం 15 రోజులు సమయం ఇచ్చారని ఎద్దేవా చేశారు. తిమ్మక్‌పల్లి కాంగ్రెస్ పార్టీ గ్రామాధ్యక్షులు మాదాసు ప్రభాకర్ గౌడ్, ఉపాధ్యక్షులుగా కొండాపురం నాగార్జున, యూత్ అధ్యక్షులు తోడంగి ప్రశాంత్,మహిళా విభాగం అధ్యక్షురాలు సత్తుగారి జ్యోతి, కిసాన్ సెల్ అధ్యక్షులు పొట్టేల యాదగిరి, ఓబీసీ అధ్యక్షులు సత్తుగారి నరసింహారెడ్డి, మత్స్యకార సంఘం అధ్యక్షులు ఇప్ప నాంపల్లి, ఎస్సీ సెల్ అధ్యక్షులుగా రమేష్ తదితరులను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు దయాకర్ రెడ్డి, ఎస్సీ సెల్ అధ్యక్షులు పట్నం యాదగిరి, నాయకులు మల్లేశం, రాజేందర్, అశోక్ రెడ్డి, దయాకర్, మల్లేశం,కొత్తపల్లి కృష్ణ గౌడ్ తదతరులు పాల్గొన్నారు.



లయన్స్ క్లబ్ అధ్యక్షుడిగా పెద్ది తిరుపతిరెడ్డి

నవతెలంగాణ-చేర్యాల

చేర్యాల లయన్స్ క్లబ్ సభ్యుల సమావేశం శుక్రవారం మండల కేంద్రంలో నిర్వహించారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ జిల్లా గవర్నర్ వెంకటేశ్వరరావు, డిస్ట్రిక్ట్ వైస్ గవర్నర్ డాక్టర్ చంద్రశేఖర్ ఆధ్వర్యంలో నూతన కమిటీని ఎన్నుకున్నారు. చేర్యాల లయన్స్ క్లబ్ అధ్యక్షునిగా పెద్ది తిరుపతి రెడ్డి, కార్యదర్శిగా మంచాల కొండయ్య, కోశాధికారిగా పెద్ది రమేష్ ఎన్నుకున్నారు. అనంతరం చేర్యాల మున్సిపాలిటీతో పాటు ఆకునూరు గ్రామానికి రూ. లక్ష పదివేల విలువ గల రెండు శవపేటిక ఫ్రీజర్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉడుముల భాస్కర్ రెడ్డి, బాల నరసయ్య, బర్రె యాదిరెడ్డి, డాక్టర్లు శ్రీనివాస్, దీపాంజలి తోపాటు సురేందర్ పాల్గొన్నారు.

పార్టీలో కోవర్టులకు స్థానం లేదు

నవతెలంగాణ-టేక్మాల్

భారత రాష్ట్ర సమితి పార్టీలో కొనసాగుతూ వేరే పార్టీలో సమాచారం అందించే పార్టీ కార్యకలాపాలకు వ్యతిరేకంగా పాటుపడుతున్న వారికి బీఆర్ఎస్ పార్టీలో స్థానం లేదని ఆ పార్టీ మండల అధ్యక్షులు భక్తుల వీరప్ప ప్రధాన కార్యదర్శి అవినాష్ సి డి సి డైరెక్టర్ జయపాల్ నాయక్ అన్నారు. శుక్రవారం టేక్మాల్‌లో స్థానిక విలేకరులతో మాట్లాడారు. మండలానికి చెందిన కొంతమంది స్వార్థం, స్వలాభం కోసం పార్టీలో అన్ని పదవులు అనుభవించి ఎమ్మెల్యే క్రాంతి కిరణ్‌కు వ్యతిరేకంగా మాట్లాడుతూ డిపాజిట్ దక్కని పార్టీలతో కుమ్మక్కై విమర్శిస్తున్నారన్నారు. జనబలం లేని వారు ధన లాభం కోసం పార్టీ సిద్ధాంతాలను పార్టీని వ్యతిరేకిస్తున్నారన్నారు. మండలంలో ఏ పార్టీకి లేనంత ఆదరణ బీఆర్ఎస్ పార్టీకి ఉందని వారు గుర్తు చేశారు. వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్ చేపట్టిన సంక్షేమ పథకాలు కెసిఆర్ చేస్తున్న అభివృద్ధి పనులు ఎమ్మెల్యే అందుబాటులో ఉండి ప్రజల కష్టాలు తెలుసుకుంటున్న నాయకునిపై విమర్శలు చేయడం సరికాదన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కో ఆప్షన్ సభ్యులు , ఎంపీపీ చింత స్వప్న రవి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ విక్రమ్ గౌడ్, సర్పంచులు, నారాయణ, శ్రీనివాస్, బోరంచ సాయిల సత్యనారాయణ, ఆకుల సంగయ్య, సిద్ధయ్య, మండల గిరిజన నాయకులు సర్దార్, జిల్లా నాయకులు రమేష్ చౌహన్, శేఖర్ రెడ్డి, షా జహాన్ లు ఉన్నారు.

20న ప్రజాయుద్ధనౌక గదరన్న సంస్మరణ సభ

నవ తెలంగాణ- గజ్వేల్

ప్రజాయుద్ధనౌక గద్దరన్న సంస్మరణ సభ గజ్వేల్ లో దళిత,ప్రజా సంఘాల అధ్వర్యంలో ఈ నెల 20 తేదిన(రేపు) స్థానిక టిపిటిప్ ఆఫీస్ తేదిన నిర్వహిస్తున్నామని దళిత బహుజన ఫ్రంట్ జాతీయ కార్యదర్శి పి శంకర్,ఎమ్ ఎస్ పి రాష్ట్రనాయకులు మైస రాములు మాలమహానాడు జాతీయ నాయకులు తుమ్మ శ్రీనువాస్,డిబిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి దాసరి ఏగొండ స్వామి, అంబేద్కర్ సంఘం జిల్లా అధ్యక్షులు చిప్పల యాదగిరి, దళిత ఎమ్ పి టి సి బండారు దెవేందర్, దళిత సర్పంచ్ దాసరి మహేందర్, దళిత సంఘం నాయకులు కొడకండ్ల నర్సింలు, మాల యువజన సంఘం రాష్ట్ర నాయకులు నీరుడి స్వామి, మాలమహనాడు రాష్ట్ర నాయకులు మన్నె కృపానందం, కాసమొల్ల శ్రీను,డిబిఎఫ్ జిల్లా ప్రదాన కార్యదర్శి బ్యాగరి వేణు సొక్కం సురేష్ లు తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ పాటకి ప్రాణం పోసి ప్రపంచ దేశాలకు పాటను పరిచయం చేసిన పాటల ఊటచెరువు ప్రజాయుద్ధనౌక గదరన్న సంస్మరణ సభను దళిత,ప్రజా సంఘాల అధ్వర్యంలో ఈ నెల 20 తేదిన అందరం కలిసి నిర్వహించుకుందాం, గద్దరన్నను స్మరించుకుందామన్నారు.

అష్టలక్ష్మి సహిత లలితా పరమేశ్వరి దేవాలయంలో ప్రత్యేక పూజలు

నవ తెలంగాణ- సిద్దిపేట : శ్రీశ్రీశ్రీ అష్టలక్ష్మి సహిత లలితా పరమేశ్వరి దేవాలయంలో శ్రావణ మాసం సందర్భంగా శ్రీ లలితా పరమేశ్వరి అమ్మవారికి, అష్టలక్ష్మి అమ్మవార్లకు ప్రత్యేక పూజలు శుక్రవారం నిర్వహించారు. దేవాలయంలో సామూహిక కుంకుమార్చనలు, అన్నదానం నిర్వహించారు. ఆలయ నిర్వహకులు కిరణ్ కుమార్ మాట్లాడుతూ శ్రావణమాసం సందర్భంగా అష్టలక్ష్మి సహిత లలితా పరమేశ్వరి దేవాలయంలో అష్టలక్ష్మి హెూమాలు , సామూహిక శ్రీ చక్ర సహిత కుంకుమార్చనలు, శుక్రవారం అన్నదాన కార్యక్రమం నిర్వహించబడుతుందని, భక్తులు అత్యధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు.

ఈవీఎంలపై ఓటర్లకు అవగాహన

నవతెలంగాణ- గజ్వేల్ : సాధారణ శాసనసభ ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో గజ్వేల్ నియోజకవర్గంలో తహసీల్దార్, ఆర్డీవో కార్యాలయంలో ఈవీఎంలపై అవగాహన కల్పించేందుకు ప్రత్యేక శిబిరాన్ని ఏర్పాటు చేశారు. కార్యాలయంకు వచ్చే మహిళలు, పురుషులకు, యువతకు, ముఖ్యంగా నిరక్షరాశ్యులకు, వృద్ధులకు నిత్యం అవగాహన కల్పిస్తున్నారు. డమ్మీ ఈవీఎంలు ఏర్పాటు చేసి స్థానిక ప్రజలకు అవగాహన కోసం మాత్రమే పనిచేసే విధానం అమలు చేస్తున్నారని చెప్పాలి. స్థానిక ఆర్డీవో కార్యాలయంలో డమ్మీ ఈవీఎంలను ఏర్పాటు చేసి పోలింగ్‌పై పలు సూచనలు సలహాలు ఇస్తున్నారు. స్థానిక ఆర్డిఓ కార్యాలయం వెళుతున్న ముఖద్వారం వద్దనే ఈ శిబిరాన్ని ఏర్పాటు చేశారు. కార్యాలయానికి వెళ్లే వద్దని ఏర్పాటు చేయడం వల్ల స్థానికుల దృష్టి ఆ శిబిరంపైన పడుతుంది.

అదినేత్రి షర్మిల అరెస్ట్ బాధాకరం

నవతెలంగాణ-నంగునూరు : వైయస్ఆర్ తెలంగాణ పార్టీ అధినేత్రి వైయస్ షర్మిలను హౌజ్ అరెస్ట్ చేసి నిర్బంధించడం సబబు కాదని వైఎస్సార్ టీపీ మండల కన్వీనర్ ఎం.డీ.ఇమ్రాన్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గజ్వేల్ నియోజకవర్గంలో జగదేవపూర్ మండలం తీగుల్ గ్రామంలో దళిత బందు అనర్హులకు ఇస్తున్నారని దళిత కుటుంబాలు తీవ్ర ఆవేదనలో ఉన్నారని తెలుసుకోవడానికి బయలుదేరిన షర్మిలను అడ్డుకోవడం బాధాకరమన్నారు. ప్రజాస్వామ్యంలో అప్రజాస్వామికంగా వ్యవహరిస్తున్న బీఆర్ఎస్ ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్పడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. ఎన్నికల సమయంలో ఓట్లు లబ్ధిపొందేందుకే సంక్షేమ పథకాలను అందించేందుకు చేస్తున్న ప్రభుత్వ కుట్రలను ప్రజలు గ్రహిస్తున్నారన్నారు. నాయకులు నగేష్, శ్రీధర్, నవీన్, బడె అశోక్, బడుగు సదానందం తదితరులు పాల్గొన్నారు.

వయ్యారి భామతో మానవాళికి ముప్పు



ప్రధాన శాస్త్రవేత్త హెడ్, డా. ఎస్. శ్రీదేవి



నవతెలంగాణ- సిద్ధిపేటరూరల్

వయ్యారిభామతో మానవాళికి అనేక అనారోగ్య సమస్యలు తలెత్తుతాయని తోర్నాల వ్యవసాయ పరిశోధన స్థానం ప్రధాన శాస్త్రవేత్త హెడ్, డాక్టర్. ఎస్. శ్రీదేవి అన్నారు. శుక్రవారం నారాయణరావుపేట మండల పరిధిలోని వ్యవసాయ పరిశ్రమ స్థానం దత్తత గ్రామమైన ఇబ్రహీంపూర్‌లో విద్యార్థులకు వయ్యారి భామ ఆరోగ్య సమస్యలు- నిర్మూలనపై అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ వయ్యారి భామ (కాంగ్రెస్ కలుపుమొక్క) పుప్పొడి వలన మనుషులకు మరియు పశువులకు దగ్గు దమ్ము వస్తుంది ఒంటి పై దురద, దద్దుర్లు ఏర్పడతాయి విష జ్వరాలు వ్యాపింప చేస్తుంది ఈ మొక్క ఇంటి పరిసరాలలో బంజరు, బీడు, ఖాళీ భూములలో విపరీతంగా పెరిగుతుంది. ఆగస్టు నెలలో ఈ కలుపు మొక్క పూత దశలో ఉంటుందని , ప్రతి మొక్క సుమారుగా ఐదు వేల నుండి ఇరవై ఐదు వేల విత్తనాలను తయారు చేయగలదని, విత్తనం గాలి ద్వారా చాలా తేలికగా వ్యాప్తి చెందుతుందని అన్నారు. ఈ మొక్కను పంటపొలాల్లో గమనించినట్లయితే పూత దశ కు రాకముందు వేర్లతో సహా తీసివేసి ఒక గుంటలో వేసి మట్టి కప్పి నాలుగైదు మాసాల్లో సేంద్రియ ఎరువుగా చేసుకోవచ్చు. దీనిని ఖాళీ ప్రదేశాలలో నిర్మూలించుటకు పారాక్వాట్ 5 మిల్లీలీటర్లు లేదా గ్లైపోసెట్ లేదా గ్లూకోనేట్ అమ్మోనియం సల్ఫేట్ (10 గ్రాములు ఒక 1లీటర్ నీటిలో కలిపి), మెట్రిబుజిన్ లేదా 24డి సోడియం వంటి కలుపు మందులను పిచికారి చేసుకొని నిమంత్రించుకోవచ్చు అని సూచించారు. అనంతరం గ్రామంలో విద్యార్థులు తో కలిసి వయ్యారి భామ పై ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శాస్త్రవేత్తలు సాయినాథ్, విజయ్,పల్లవి, శ్వేత, ఉమరాణి ,సరిత, మండల వ్యవసాయ అధికారి రమణి, ఏఈఓ నాగార్జున, సర్పంచ్ దేవయ్య, రైతు బంధు సమితి అధికారి నగేష్ మరియు రైతులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు .

రియల్ ఎస్టేట్ బ్రోకర్‌లా మారిన బీఆర్ఎస్ ప్రభుత్వం



నవతెలంగాణ-పెద్ద శంకరంపేట్

భూ సేకరణ పేరుతో తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వమే రియల్ ఎస్టేట్ బ్రోకర్ లా వ్యవహరిస్తుందని పెద్ద శంకరంపేట మండల బీజేపీ అధ్యక్షులు కోణం విఠల్ విమర్శించారు. శుక్రవారం పెద్ద శంకరంపేట లో బీజేపీ కార్యాలయంలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం గతంలో టీడీపీ, కాంగ్రెస్ ప్రభుత్వాల హయాంలో ఇచ్చిన అసైన్డ్ భూములను ప్రస్తుతం ఆక్రమించుకుంటుందని మండిపడ్డారు. రైతుల భూములను లాక్కొని వాటిని మళ్లీ ప్రభుత్వమే అమ్మడం విడ్డూరమన్నారు. పెద్ద శంకరంపేటలో 217 సర్వే నంబర్‌లో తన భూమిని అధికారులు తీసుకుంటున్నారని భయంతో పెద్ద శంకరంపేటకు చెందిన డాక్ గారి నారాయణ గుండెపోటుతో మృతి చెందడం బాధాకరమన్నారు. ఈ రైతు మృతికి రాష్ట్ర ప్రభుత్వమే బాధ్యత వహించాలని. నారాయణఖేడ్ ఎమ్మెల్యే కూడా నైతిక బాధ్యత వహించి ఇక్కడి రైతులకు న్యాయం జరిగేలా చూడాలన్నారు. ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా ఎక్కడికక్కడ బీఆర్ఎస్ పార్టీ నాయకులు పేద ప్రజల భూములను దోచుకుంటున్నారని అన్నారు. దీంతో రైతులకు ఏమీ అర్థం కాకపోవడంతో పలు వురు రైతులు ఆత్మహత్య చేసుకున్న సంఘటనలు జరుగుతున్నాయన్నారు. ఇప్పటికైనా పెద్ద శంకరంపేటలో 217 సర్వే నంబర్‌లో సర్వే సక్రమంగా చేపట్టి రైతులందరికీ న్యాయం జరిగేలా జిల్లా ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల బీజేపీ నాయకులు శ్రావణ్ కుమార్, మంగలి కృష్ణ దమ్ము సాయిలు అనిల్ బొగడాల కృష్ణ, కుమార్ వెంకట సాయి పాల్గొన్నారు.

బామ్ సెఫ్ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలి



నవ తెలంగాణ-రాయపోల్

బామ్ సెఫ్ తెలంగాణ రాష్ట్ర 10వ మహ సభలకు బహుజన, సామాజిక ప్రజా స్వామికవాదులు అధిక సంఖ్యలో తరలిరావాలని బామ్ సెఫ్ కేంద్ర కమిటి సభ్యులు డాక్టర్ నాగెల్లి కుమార్ అన్నారు. శుక్రవారం రాయపోల్ మండల కేంద్రంలో బామ్ సెఫ్ మహసభల కరపత్రాలను అంబేద్కర్ విగ్రహం వద్ద విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బామ్ సెఫ్, రాష్ట్రీయ మూల నివాసి సంఘ్ 10 వ తెలంగాణ రాష్ట్ర మహాసభలు 27 ఆగస్టు 2023 ఆదివారం ఉదయం 10:30 గంటల నుండి సాయంత్రం 6:00 గంటల వరకు సుందరయ్య విజ్ఞాన కేంద్రం, బాగ్ లింగంపల్లి, హైదరాబాద్‌లో నిర్వహించనున్నారు. . మూల నివాసి బహుజన సమాజానికి చెందిన విద్యావంతులు, మేధావులు విద్యార్థులు, యువకులు, మహిళలు, కార్మికులు, కర్షకులు సమాజ మార్పు కోరేవారందరు మహసభలకు తరలిరావాలని కోరారు. ఈ మహసభలను కాకతీయ యూనివర్సిటీ రిటైర్డ్ ప్రొపేసర్ మురళి మనోహర్ ప్రారంభిస్తారని తెలిపారు. ఈ సభలలో ప్రొఫెసర్ సురేష్ లాల్, రాష్ట్రీయ ముస్లిం మోర్చా జాతీయ అధ్యక్షులు సయ్యద్ మాక్సుద్ అహ్మద్, దళిత నేత జె.బి రాజులు ముఖ్య అతిథులుగా హజరవుతారన్నారు. 60 సంవత్సరాల తెలంగాణ ప్రజల ఆకాంక్ష అయిన నీళ్ళు, నిధులు,నియామాకల విషయంలో పది సంవత్సరాల పురోగతి, బహుజన సమాజం రాజకీయ మనుగడలపై, రాజ్యాంగ హక్కులపై మేదో మధనం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో బామ్ సెఫ్ కేంద్ర కమిటీ సభ్యులు సురేందర్ సింగ్, బహుజన్ ముక్తి పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.శంకర్,డిబిఎఫ్ జిల్లా కార్యదర్శి బ్యాగరి వేణు,ముంగిస్ పల్లి సర్పంచ్ స్వామి,ప్రశాంత్, నర్సింలు, జోసెఫ్, రామ గౌడ్, రాములు, నర్సయ్య, పాల్గొన్నారు.

గ్రామ మహిళ సమైక్య సర్వసభ్య సమావేశం

నవతెలంగాణ-నిజాంపేట : మండల కేంద్రంలో సంధ్య గ్రామ మహిళా సమాఖ్య 2022-23 వార్షిక గ్రామ మహిళా సమాఖ్య సర్వ సభ్య సమావేశాన్ని అధ్యక్షురాలు మౌనిక అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి స్త్రీ నిధి రీజినల్ మేనేజర్ గంగారాం హాజరై తీసుకున్న రుణాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో 2022-23 ఆర్థిక సంత్సరానికి సంబంధించి గ్రామ సంఘం ఆడిట్ రిపోర్ట్, జమ చెల్లింపులు చదివి వినిపించడం జరిగింది. మొత్తము 37 మహిళాసంఘాలు ఉన్నాయని, అందులో 411 మంది సభ్యులు ఉన్నారని తెలిపారు. 2022-23 సంత్సరములో గ్రామం సంఘం సాధించిన ప్రగతిని వివరించారు. బ్యాంక్ రుణాలు 17 సంఘాలకు ఒక కోటి 52 లక్షలు అందించడం జరిగిందన్నారు. స్త్రీ నిధి 24 సంఘాలకు 21 లక్షలు అందించడంతో పాటు, 18 కొత్త వ్యాపారాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. సంధ్య మహిళా సమైక్య ఇప్పటివరకు లాభం 9 లక్షల 50 వేలు, 2023-24కు ప్రణాళికకు కూడా ఆమోదం తెలిపారు. బ్యాంకు లింకేజీ 21 సంఘాలకు రూ.1.43 కోట్లు అందించడం జరిగిందని, కొత్త వ్యాపారాలు 15 ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. స్త్రీ నిధి 15 సంఘాలకు రూ.26లక్షల అందించడం జరిగిందన్నారు. సమావేశంలో గ్రామ సర్పంచ్ అనూష ,గ్రామ ఎంపీటీసీ లహరి, ఏపిఎం వెంకటస్వామి,సీసీ స్వరూప స్త్రీ నిధి మేనేజర్ రంజిత్ గౌడ్, వివోఏ లక్ష్మి సంఘాల మహిళలు పాల్గొన్నారు.

మృతురాల కుటుంబాలకు సాయం



నవతెలంగాణ-నిజాంపేట

మండల కేంద్రంలో గురువారం రాత్రి దండు జ్యోతి అనారోగ్యంతో మృతి చెందారు. ఆమె మరణ వార్త తెలుసుకున్న ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి రూ.10 వేల ఆర్థిక సహాయాన్ని పార్టీ కార్యకర్తల ద్వారా అందించారు. వారి కుటుంబానికి ఫోను ద్వారా ప్రగాఢ సానుభూతి తెలిపారు. మృతి చెందిన విషయం ఎం ఎస్ ఎస్ ఓ సభ్యులు మైనంపల్లి సోషల్ సర్వీస్ ఆర్గనైజేషన్ చైర్మన్ రోహిత్ రావు ఫోను ద్వారా తెలపడంతో స్పందించిన రోహిత్ రావు వెంటనే రూ.5000లను ఎంఎస్ఎస్ఓ కార్యకర్తల ద్వారా మృతురాలి కుటుంబానికి అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ పున్న వెంకటస్వామి, రెడ్డి వెంకటి, పంజా బిక్షపతి, ఎం ఎస్ ఎస్ ఓ సభ్యులు వెంకట్ గౌడ్, అజయ్, నాగరాజు, రాజు, దండు ఎల్లంలు పాల్గొన్నారు.

నవ తెలంగాణ-ములుగు

ములుగు మండలం బహిలింపుర్ గ్రామానికి చెందిన దయ్యం పోచయ్య కూతురు ఇటీవలే అనారోగ్యంతో మృతి చెందింది విషయం తెలుసుకున్న ములుగు మండల యాదవ సంఘం అధ్యక్షులు ఐలేష్ యాదవ్ కుటుంబానికి 5000 రూపాయల ఆర్థిక సహాయం అందచేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు గువ్వ కుమార్ వార్డ్ నెంబర్ మల్లేష్ బబ్బురి రాజు గౌడ్ సిద్ధు గౌడ్ కిరణ్ యాదవ్ ఎంజాల కొమురయ్య యాదవ్ కర్రోళ్ల ఐలయ్య ,బాలయ్య తదితరులు పాల్గొన్నారు

సిఎంఆర్ఎఫ్ పేదలకు వరం



నవతెలంగాణ-మర్కుక్ : సిఎం సహాయ నిధి రాష్టంలోని పేద ప్రజలకు ఆర్థికంగా ఎంతో తోడ్పాటు నందిస్తుందని ఎంపిటీసిల ఫోరం మర్కుక్ మండలాధ్యక్షులు రాజబోయిన కృష్ణ యాదవ్ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని దామరకుంట గ్రామానికి చెందిన తిప్పర బోయిన మహేష్‌కు రూ.52,200 సిఎం సహా నిది నుంచి చెక్కును గ్రామ సర్పంచ్ గాయత్రి బాలనర్సయ్య, గజ్వేల్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ పత్తి బాబుతో కలిసి లబ్ధిదారునికి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పచ్ పత్తి ఆంజనేయులు, యాదవ మహాసభ మర్కుక్ మండల ఉపాధ్యక్షులు వనం సంతోష్ యాదవ్, బీఆర్ఎస్ నాయకులు సాయికుమార్ గౌడ్, రమేష్, లతీఫ్, తదితరులున్నారు.

నవ తెలంగాణ-దౌల్తాబాద్ : మండల పరిధిలోని గాజులపల్లిలో శుక్రవారం మెదక్ ఎంపీ, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కొత్త ప్రభాకర్ రెడ్డి సహకారంతో గ్రామానికి చెందిన భవానికి రూ. 15500, ఖాజా పాషాకు రూ.12500ల సీఎంఆర్ఎఫ్ చెక్కులను సర్పంచ్ అప్పవారు శ్రీనివాస్ అందజేశారు. అనంతరం స్థానిక విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సీఎం ఆర్ఎఫ్ పేదలకు వరం లాంటిదని అన్నారు.